
రూ.10/- . ఏప్రిల్ 1993

# ఆహ్వానం

తెలుగు సకుటుంబ మాసపత్రిక



అద్వితీయమైన రాశి పైపులు
అభ్యుదయానికి సోపానాలు




ఒకే బ్రాండ్
ఒకే డీలర్

IS:4985

రాశి
పి.వి.సి.పైపులు

తయారు చేయువారు:

శ్రీ రామ పోలిమర్స్ లిమిటెడ్

ఫోన్: 473306
473307

రాకేష్ మాన్షన్, భవానీ గార్డెన్స్
లబ్బీపేట, విజయవాడ-520 010



TEJA PUB • Bomma

# ఆహ్వానం

తెలుగు సకుటుంబ మాసపత్రిక

ఏప్రిల్ 1993 సంపుటి: 1 సంచిక: 1

**వ్యక్తి** — 8



సుప్రసిద్ధ వ్యక్తి పరిచయం

అమెరికాలో తెలుగువారి విజయపతాకం ఎగువవేస్తున్న డాక్టర్ నోరి ప్రపంచంలోనే అగ్రగణ్యుడైన కాన్సర్ నిపుణుడు డాక్టర్ నోరి దత్తాత్రేయుడు పరిచయం, రచయిత సమయం రామారావు

**రీతిక కథ** — 12




నాబోయ్ ఫ్రెండ్ - చంద్ర

ఆహ్లాదాన్నిచ్చే చక్కని కథ

**రీతిక**



జీవన శైలుల్ని ప్రతిబింబించే శీర్షిక యువతరాన్ని విజయపథంలో నడిపించడానికి తోడ్పడే వ్యాసాలు, కుటుంబ జీవనంలో భాగమైన ఆరోగ్య, ఆర్థిక, సెక్స్ విజ్ఞాన విషయాలను కూడా ఈ శీర్షిక ద్వారా అందిస్తున్నాము. ఆహ్లాదాన్ని కలిగించే ఓ మంచి కథను కూడా ఈ శీర్షికలో చదవవచ్చు



**సెక్స్ విజ్ఞానం** — 15

సెక్స్‌లో మూఢనమ్మకాలు


టీనేజ్ అమ్మాయిలు ఎలా ప్రవర్తించాలి ?

– కిరణ్ — 11

**ఆధునిక మనో వైజ్ఞానం**


మీ ప్రవర్తన వెనుకగల రహస్యాలను తెలుసుకోండి. — 82

**సంభాషణ** - ఇంగ్లీషులో చక్కగా సంభాషించడానికి ఉపయోగపడే శీర్షిక — 20



**ధరణి**

ఘోరప్రమాదానికి గురి అయిన ప్రపంచంలోనే అతి పెద్ద ఓడ — 18




**షేర్ భారతం** — 22

వీడియోకాన్ ఇంటర్నేషనల్ బాండ్ల లాభనష్టాలు, వగైరా ...........

మన ఆర్థిక వ్యవస్థపై అయోధ్య, బొంబాయి గొడవల ప్రభావం.

సూక్తి సాహిత్య శీర్షిక ________ 25



ఈ నెల కవిత - టేబిల్ క్లాత్ - ఇస్మాయిల్

పరిసముత్యాలు - ప్రసిద్ధ నవల పరిచయం

కురూపి - కొడవటిగంటి

అనువాదకథ - పనికిమాలినవాడు - సత్యజిత్ రాయ్

నాకు నచ్చిన కథ - ఒక సుప్రసిద్ధ కథ - కుటుంబం - శ్రీపతి -

ఈ నెల కథ అమ్మ - యస్.వెంకట్రామిరెడ్డి ________ 35

ప్రగతి - మహిళా శీర్షిక 54




ఫెమినిజం అంటే ? - కిరణ్

ద సెకండ్ సెక్స్ - పి.సత్యవతి

ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన ధీరవనిత

- సంతోష్ యాదవ్

డుంబు - పిల్లల శీర్షిక ________ 59



చుక్కల ఆకాశం - గౌరీ వల్లభ్

అల్లరిలల్లో - సుజాతదేవి

మాటల ఆట - రావెల

సినిమా - ________ 84



తెలుగు సినిమాలలో కొత్త ఒరవడి - అంకురం

ఆనందభైరవి -

పాత సినిమాల పరిచయం -

జి.ఏ.కె. రంగారావు

శ్రుతి ... - ________ 69

భారతీయ శాస్త్రీయ సంగీతం మన అపురూప సంపద -

దానిని కాపాడుకొందాం - మాధురి

ఇంకా.....

సంపాదకీయం

నాకునచ్చినకార్టూన్‌లు

శోధన

* మహామేధావి - ఐన్‌స్టైన్ -

- డా॥ ఎర్నేనివెంకటేశ్వరరావు__63

* ఆ మృత్యువు వయస్సు

5200 ఏళ్ళు - ________ 66

శివ

* మువ్వలసడి -

- జొన్నలగడ్డ హసీనా________ 68

ఆకృతి

* ఆకృతి-ప్రకృతి -

- డా॥ సంజీవ దేవ్________ 72

రాజనీతి

* మతం-మానవసమైక్యం

- ఆవుల సాంబశివరావు ________ 76

అంజలి

* మానసిక వైకల్యం శాపం కాదు ________ 79

ప్రతిస్పందన

* ప్రతిస్పందించండి -

బహుమతుల్ని అందుకోండి. ________ 89

ఆహ్వానం

# సంపాదకీయం

## ఆలోచనాపరులైన పాఠకులకు ఆహ్వానం తొలి నమస్కారాలు

### ఒక్కమాట :

మంచితనానికి మానవతకు అర్థం మనిషి. ఈనాడేకాదు ఏనాడైనా ఏ సమాజంలోనైనా మనిషి పెంచుకోదగినవి, పదిలంగా నిలుపుకోదగినవి మూడే విలువలు.

మొదటిది స్వేచ్ఛా చింతన. స్వేచ్ఛా చింతనతోనే మానవుడు ఆటవిక దశనుండి అణుయుగ దశవరకు ఎదిగి ఆధునిక మానవునిగా పరిణతి చెంది సృష్టిరహస్యాలను ఛేదించగలుగుతున్నాడు. ఈ క్రమంలో తన గమనానికి అడ్డువచ్చే అనేక బంధాల్ని అధిగమించి స్వేచ్ఛాపథంలో నిరంతర ప్రస్థానం సాగిన్తూ సృష్టికి ప్రతిసృష్టి చేయగలుగు తున్నాడు.

రెండవది ..............................
సహజమైన సౌజన్యం, మంచితనం. పదిమంది బాగుకోసం ఆలోచించటం, పదిమంది బాగులోనే తన బాగుందనుకోవటం, పదిమంది అభ్యుదయంలోనే తనఅభ్యుదయం ఉందనుకోవటం మంచి తనానికి కొండగుర్తుగా భావించవచ్చు. మంచితనం మానుషత్వం ఉన్న మహానుభావులే తమలోని స్వార్థాన్ని త్యజించి ఎన్నో కష్టనష్టాల్ని ఎదుర్కొని సమాజాన్ని ముందుకి నడపగలిగారు.

మూడవది మంచి అభిరుచి. ఒక మంచి భావానికి, సుశ్రావ్యమైన గానానికి ఒక సుమనోహర దృశ్యానికి అప్రయత్నంగా సహజంగా స్పందించడం. ఈ స్పందించే శక్తి మంచి అభిరుచికి మూలం. అంతేకాదు స్పందించే శక్తి వ్యక్తిని సమాజంలోని సమస్యలకు, సాటి మనిషి కష్టాలకు కన్నీళ్ళకు కూడా కరిగింపచేసి మనిషిగా తనవంతు కర్తవ్యాన్ని గుర్తించేటట్లు చేస్తుంది.

ఈ మూడు విలువలు మనిషిని మనిషిగా మార్చే విలువలు. మనిషిలోని మానవతను పెంచి మనిషికి పరిపూర్ణతనిచ్చే విలువలు.

ఈ పత్రిక ద్వారా మేమందించే ప్రతి రచన ఈ విలువల్ని పెంచేవిగా ఉండేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకున్నాం.

శ్రుతి, ఆకృతి, శివ, శోధన, స్ఫూర్తి, శీర్షికలు మా అవగాహనకు మించినవే అయినా ఆయా రంగాలలో నిష్ణాతులైన వారి సహకారాన్ని స్వీకరించాం. ఈ శీర్షికల ద్వారా పాఠకుల అభిరుచిని పెంపొందించాలని ప్రయత్నిస్తున్నాం.

రీతిక : ఇదొక సరికొత్త శీర్షిక. యువతరానికి వాస్తవిక జీవితపు అవగాహనను, సమకాలీన సమాజంలోని సమస్యల పట్ల ఆలోచనను రేకెత్తించటంతోపాటుగా వారికి ఆహ్లాదాన్ని అందివ్వటానికి కూడా ఈ శీర్షిక ద్వారా ప్రయత్నిస్తున్నాం.

పిల్లల్లో శాస్త్రీయదృష్టిని కలిగించటానికి, ఆసక్తిని, జిజ్ఞాసను పెంచుకోవటానికి తగిన విధంగా "డుంబు" శీర్షిక తీర్చిదిద్దటానికి ప్రయత్నిస్తున్నాం.

ప్రతినెల ఒక సమగ్ర నవలతోపాటుగా ఒక పాత నవలను, కథను పరిచయం చేస్తూ నిజమైన సాహిత్యపు విలువల్ని ఈ తరం వారి దృష్టికి తెస్తున్నాం.

మానసిక వికలాంగులపట్ల మన సంఘానికిగానీ, ప్రభుత్వానికిగానీ, తల్లిదండ్రులకు గానీ, శాస్త్రీయమైన అవగాహన లేదనే చెప్పాలి. మానసిక వికలాంగుల్ని సాటి పౌరులుగా గుర్తించి వీరివల్ల మనం బాధ్యతతో వ్యవహరించటం నేర్చుకోవాలి. ప్రతినెల వీరికి సంబంధించిన వివరాలతో వీరికి ఉపకరించే అంశాలతో ఈ శీర్షిక నడపటానికి ప్రయత్నిస్తున్నాం. అంతేకాదు భవిష్యత్తులో మా శక్తి మేరకు ఇటువంటి సంస్థలకు చేయూత నివ్వాలని సంకల్పించాం.

ఇలా మేము అనుకున్న లక్ష్యాల వైపుగా ముందుకు సాగే ప్రయత్నంలో తొలి అడుగువేయటానికి ఈ సంచిక ద్వారా ప్రయత్నించాం. తరువాత వేసే ప్రతి అడుగు మమ్మల్ని మా లక్ష్యానికి చేరువ చేసే ప్రయత్నంలో మీ సహకారాన్ని,

మీ ఆమోదాన్ని,
ఆశీర్వాదాన్ని కోరుతున్నాం.

ఎస్. ఎస్. లక్ష్మి

# ఆహ్వానం

తెలుగు సకుటుంబ మాసపత్రిక

సంపాదకులు

ఎస్.ఎస్. లక్ష్మి



**Advisory Board**

పి. రామచంద్రప్రసాద్

డాక్టర్. ఎస్వీ. భుజంగరాయ శర్మ

డాక్టర్. ఎర్నేని వెంకటేశ్వరరావు

డాక్టర్. సంజీవదేవ్

జస్టిస్ ఆవుల సాంబశివరావు

డాక్టర్. నోరి దత్తాత్రేయుడు

డాక్టర్. బాలాంత్రపు రజనీకాంతారావు

ఇస్మాయిల్

రావెల సాంబశివరావు

బాలబంధు బి.వి. నరసింహారావు

పి. సత్యవతి



సహాయ సంపాదకులు

డి. సుజాతా దేవి

Published by Mrs. S.S. Lakhmi for Raja Publications, from 26-9-6, గాంధీనగర్, విజయవాడ - 520 003.

లేఖలపై రాయాల్సిన అడ్రస్ :

ఆహ్వానం,
గాంధీనగర్,
విజయవాడ - 520 003.

Marketing & Publicity
by
MUPPA VENKATA SATISH BABU




## మంచిమాట

1. మనం మన జీవిత సమస్యలకు సమాధానాలను ఇంకా మతంలోనూ, అనాగరిక ఆచారాలలోనూ వెతుకుతున్నాం. సరికొత్త యాంటీ బయోటెక్స్‌తో రోగం కుదుర్చుకొన్నవాడు దేవుడి హుండీలో డబ్బు వేసి దేవుడికి కృతజ్ఞతలు తెలుపుకుంటాడు.

   - కొడవటిగంటి కుటుంబరావు.

2. వాంఛ ఒక్క నిమిషంలో చల్లారే చిన్న వేడి. ప్రేమ జీవితాన్నంతా వెలిగించే విద్యుచ్ఛక్తి. - చలం

3. నిస్పృహ పాత దారిని వదిలి కొత్తదారిని ఏర్పరచుకోమని చెప్పే ఆప్తుడు.

   - గోపీచంద్.

4. నరహత్యలతో పాటు ఇతర హత్యలు కూడ జరుగుతున్నాయి. అవి జీవితపు విలువల హత్యలు.

   - నార్ల

5. ఈ ప్రపంచాన్ని అర్థం చేసుకోవాలనే కోరిక, దాన్ని మార్చాలనే కోరిక ఈ రెండూ మానవ ప్రధాన ప్రేరకాలు!

   - రస్సెల్

6. ఈ శతాబ్దం యొక్క దురదృష్ట మేమంటే నేర్చుకోవటం మానివేసిన వాళ్ళు, బోధించటం ఆరంభిస్తున్నారు.

   - షా

7. రసన లేనిది సృజన కాదు
   సృజన కానిది రచన కాదు.

   - శ్రీ శ్రీ

8. కళ్ళల్లో కళ, వ్యక్తీకరణలో అందం, అక్షరాల్లో కాంతి, జీవితంలో ఔన్నత్యం నిరాడంబరత నుంచే వస్తాయి.

   - వాల్ట్ విటమిన్


9. రెండు అనంతాల మధ్య కాసేపు వెలిగే కాంతి కిరణమే జీవితం.

   - కార్లయిల్


# నాకు నచ్చిన కార్టూనులు

— Bali


● ఈనాకు నచ్చిన కార్టున్‌లు ఎన్నో ఉన్నాయి. కాప్షన్‌తో ఉన్నవీ లేక అసలు కాప్షన్ లేకుండా ఉన్నవీనూ— ఇక్కడ ఇచ్చిన కార్టున్‌లు 1969 సంవత్సరంలో ప్రపంచ ప్రఖ్యాత కార్టున్ పత్రిక పంచ్‌లో ప్రకటించ బడ్డాయి. 150 సం॥లకు పైబడి నిరాటంకంగా వస్తున్న ఈ పత్రిక ఇటీవల మూతపడి ప్రపంచ వ్యంగ్య చిత్రాల అభిమానులను నిరాశలో ముంచింది.




మీరిక్కడున్నారా! టిఫిన్ తెచ్చాను



SWITZERLAND—Hervé



# అమెరికాలో తెలుగువారి విజయపతాకం ఎగురవేస్తున్న డాక్టర్ నోరి



అమెరికా అధ్యక్షుడు బుష్‌తో నోరి

ఆధునిక వైద్యరంగం శరవేగంతో ముందడుగు వేస్తూ అనేక వ్యాధుల్ని నివారించ కలుగుతుంది. ఆనాటి మనిషి తన ఊహకు కూడా అందని అనేక వ్యాధులతో బాధలతో గత్యంతరం లేని పరిస్థితులలో మృత్యువుకి ఎరయ్యేవాడు. తనని బాధించే వ్యాధి ఇది అని నిర్ధారణ చేసుకోవటానికి గాని, దాని నివారణకి గాని ఆనాటి మనిషికి అవకాశం లేదు. వ్యాధులకు మూలం తన ఖర్మని పూర్వజన్మ పాపఫలం అనుకుంటూ తిట్టుకుంటూ కనిపించని దైవంపై భారం మోపేవాడు.

అయినా మనిషి నిస్పృహ చెంది అంతటితో ఆగిపోలేదు. నిరంతర పరిశోధనలు జరుపుతూనే ఉన్నాడు. ఆ క్రమంలో తన మేధాశక్తితో అనేక రంగాలలో విజేత కాగలిగినట్లే వైద్యరంగంలో కూడా అత్యద్భుత విజయాలు సాధించాడు. ఫలితంగా వేలాది మందిని పొట్టన పెట్టుకున్న కాన్సర్ వ్యాధిని తన కైవశం చేసుకుని అకాల మృత్యువుని అరికట్టగలిగాడు.

ఆంధ్రదేశంలోని తోట్లవల్లూరు అనే కుగ్రామంలో జన్మించిన డాక్టర్ నోరి దత్తాత్రేయ ప్రపంచ ప్రఖ్యాతి చెందిన కాన్సర్ నిపుణుల్లో ఒకరు.

ఆర్థిక పరిస్థితులు అవకాశాలు ఉంటేనే మనిషి ప్రతిభ రాణిస్తుందనేది కొంతమేరకు నిజమైనా అది పూర్తి సత్యం కాదని డాక్టర్ నోరి బాల్యం చెబుతుంది. ఆరవ ఏటనే తండ్రిని కోల్పోయి తన అన్నలపై ఆధారపడి చదువుకున్న నోరి బందరు నేషనల్ కాలేజీ పట్టభద్రుడు. కర్నూలు, హైద్రాబాద్ వైద్య కళాశాలల్లో ఉన్నత చదువులు చదివి తనకిష్టమైన కాన్సర్ విభాగంలో ప్రత్యేక పరిశోధనలకై అమెరికా ప్రయాణమై వెళ్ళారు.

న్యూయార్క్‌లోని 'బూత్ మెమోరియల్ సెంటర్'లోని కాన్సర్ విభాగానికి ఈ మధ్యనే ఛైర్మన్‌గా నియమించబడటం ఆయన ప్రతిభకు తార్కాణం.

న్యూయార్క్‌లోని ఒక ప్రముఖ పత్రిక సర్వే జరిపి అత్యుత్తమ డాక్టర్స్‌ని 25 మందిని ఎన్నిక చేసినపుడు వీరిలో డాక్టర్ నోరి ఒకరు కావటం తెలుగువారికి గర్వకారణం.

ఆధునిక కాన్సర్ చికిత్సా విధానాలన్నింటిలోనూ ముఖ్యంగా కంప్యూటరైజ్డ్ 'బ్రాకిథిరపి'లో అగ్రగణ్యుడు డాక్టర్ నోరి.

అందరివలె ఏదో ఒక పద్ధతికి పరిమితం కాక వివిధ పద్ధతుల్లోని మేలు అంశాల సంయుక్తీకరణ ద్వారా మంచి ఫలితాలు పొందవచ్చుని ఆయన నమ్మకం. పూర్తిగా సర్జరీపైన, పూర్తిగా రేడియేషన్ పైన, పూర్తిగా భారీ డ్రగ్స్ పైన ఆధారపడకుండా కొంత రేడియేషన్ ద్వారా, కొంత సర్జరీ ద్వారా అసాధారణమైన ఫలితాలు సాధించారు.

నోరి ఒక మంచి వైద్యుడే కాక సమర్థుడైన కార్యనిర్వాహకుడు కూడ. అమెరికాలోనూ, ఇండియాలోనూ ఎన్నో సంస్థలకు ఛైర్మన్, డైరక్టర్‌గా మాత్రమే కాక ఎన్నో కాన్సర్ పత్రికలకు సంపాదకత్వం నిర్వహిస్తున్నారు. ప్రతి సంవత్సరం ఎన్నో కాన్ఫరెన్స్‌లు, సెమినార్‌లు కూడ నిర్వహిస్తుంటారు.

తన విజయ రహస్యాన్ని చెప్పమని అడిగితే, డాక్టర్ నోరి తేలిగ్గా కొట్టి పారేస్తారు. తమ తమ రంగాల్లో నేర్చుకోగలిగిందంతా నేర్చుకోవటమే కాకుండా ఆయా రంగాల్లో మరింత శాస్త్రీయ అభివృద్ధికి తన శాయశక్తులా కృషి చేయాలని ఆయన భారతీయ విద్యావంతులకు సలహా

ఇచ్చారు. విదేశాల్లో భారతీయులు కష్టపడి పనిచేయటం ద్వారా, సౌజన్యం స్నేహశీలత, వినమ్రతలను అలవర్చుకోవడం ద్వారా ఎన్నో విజయాలు సాధించవచ్చునని డా. నోరి అంటారు. ఇతరుల పట్ల అసూయ, తనపై తనకి జాలి మనిషి నేమాత్రం ముందుకు తీసుకొని వెళ్ళలేవని డాక్టర్ నోరి విశ్వాసం.

డాక్టర్ నోరికి దైవం పట్ల విశ్వాసం ఉంది. అయితే ఆయన దేవుడు ఏదో ఒక విగ్రహానికో తెగకో దృక్పథానికో పరిమితమైనవాడు కాడు. ఆయన దేవుడు సర్వాంతర్యామి. ఇతర మతాల్లో, దృక్పథాల్లో కూడ తన దేవుడ్ని దర్శించగలడాయన. తన జాతి, మతం పట్ల తనకెంత గర్వం, అభిమానం ఉన్నాయో ఇతర జాతులు, మతాల పట్ల కూడ అంతే గౌరవాభిమానాలున్నాయి.

తన ఇంట్లోని మందిరంలో అన్ని మతాలకి సంబంధించిన విగ్రహాలున్నాయి.

"నా ఇద్దరి పిల్లలు హిందూ సంస్కృతి సంప్రదాయాలు నేర్చుకోవాలని, వాటి విశిష్టతను గ్రహించాలని నా అభిలాష. అంతేగాక ఇతర మతాలు సంస్కృతిని గురించి కూడ తెలుసుకొని గౌరవించటం నేర్చుకోవాలి" అని అంటారాయన.

ఒక సామాన్య మధ్యతరగతి కుటుంబం నుండి కష్టపడి పైకొచ్చిన డాక్టర్ నోరి ఏ వ్యక్తి అల్పుడు కాదంటారు. ఎంత కోటీశ్వరుడైనా సరే ఆయన ఆలోచనా సరళికి సరిపడకపోతే పట్టించుకోడు. ఆయనకు హోదా కంటే వ్యక్తిలోని మానవత ముఖ్యం. వ్యక్తులతో కూడిన సామాజిక శ్రేయస్సే ఆయన దైవం. ఆ శ్రేయస్సు కోసం తన రంగంలో శాయశక్తులా కృషి చేయడమే ఆయన చేసే దైవ ప్రార్థన.



మిత్రుడితో డాక్టర్ నోరి

తన ప్రతిభ పలుకుబడిని తన మాతృదేశంలో ముఖ్యంగా ఆంధ్రరాష్ట్రంలో కాన్సర్ నివారణ చికిత్సలలో నిర్మాణాత్మకంగా ఉపయోగించటానికి డాక్టర్ నోరి కృషి చేస్తున్నారు.

భారతీయ స్త్రీలలో కాన్సర్ పట్ల అవగాహనను పెంపొందించటానికి కృషి చేయాలని రొమ్ము కాన్సర్‌ని తొలిదశల్లోనే గుర్తించటానికి సౌకర్యాలను నెలకొల్పాలని ఆయన భారత ప్రభుత్వాన్ని నిరంతరం అభ్యర్థిస్తున్నారు.

తగిన సమయంలో కాన్సర్ నిర్ధారణ అవసరమైన వైద్య చికిత్సల వలన కొన్ని వేల ప్రాణాలను రక్షించగలగటమే కాక లక్షలాది కుటుంబాలలో దుఃఖాశ్రువులను దూరం చేయవచ్చునని నచ్చచెప్పటానికి ఆయన ప్రయత్నిస్తున్నారు.

భారత ప్రభుత్వం కనుక దేశవ్యాప్తంగా కాన్సర్ నిర్ధారణ కేంద్రాలను నెలకొల్పటానికి చొరవతీసుకొని కృషి చేస్తే అమెరికాలో స్థిరపడిన చాలమంది భారతీయ డాక్టర్లు ప్రతిసంవత్సరం కొంత కాలం ఆ కేంద్రాలు సరిగా నడపటానికి తోడ్పడగలరని నోరి అన్నారు.

కాన్సర్ వైద్యం అధిక వ్యయ ప్రయాసలతో కూడుకున్నదని ఇండియాలో ఎక్కువమంది అనుకుంటారని అయితే ఇది అభూతకల్పన మాత్రమేనని ఆయన అన్నారు.

తొలిదశల్లోనే కాన్సర్‌ని గుర్తించ గలిగినట్లయితే దాన్ని సులువుగా నయం చేయవచ్చునని ఆయన నమ్మకం. ప్రస్తుతం ఇండియాలో కాన్సర్ కేసులు 20 శాతం నయం అవుతున్నాయి. సరియైన వైద్య సదుపాయాలు నెలకొల్పి సిబ్బందికి తగిన శిక్షణనిచ్చి చిత్తశుద్ధితో కృషి చేస్తే మన దేశంలో కూడా కాన్సర్ కేసుల్ని తొంభై శాతం వరకు నయం చేయటం కష్టమేమి కాదని డాక్టర్ నోరి అభిప్రాయం.

జనాభాలో రెండవ స్థానం ఆక్రమిస్తున్న ఇండియాలో వంద మాత్రమే కాన్సర్ వైద్య కేంద్రాలున్నాయని, ఇవి కూడ చాలవరకు కొన్ని ప్రాంతాలకే పరిమితమై ఉన్నాయని నోరి అన్నారు. మన దేశంలో కనీసం నాలుగువందలు కాన్సర్ కేంద్రాలన్నా ఉండాలని మారుమూల ప్రాంతాల్లో కూడ వాటిని నెలకొల్పాలని ఆయన సూచించారు.

అందుకే తన పరిధిలో డాక్టర్ నోరి తన వద్దకు చికిత్స కోసం వచ్చే పారిశ్రామిక, రాజకీయవేత్తలను కాన్సర్

కేంద్రాలను నెలకొల్పాల్సిందిగా కోరుతున్నారు. అంతేకాక పెద్ద సంస్థలను ఒప్పించి దాదాపు రెండు కోట్ల రూపాయిలు విలువ చేసే పరికరాలను, మందులను కూడ మనదేశానికి పంపగలిగారు.

దేశవ్యాప్తంగా ఎందరో కాన్సర్ నిపుణులు చికిత్స చేస్తున్న కేసుల వివరాలు సేకరించి విశ్లేషించక పోవటం భారతీయ వైద్య విధానంలో ఒక ముఖ్యమైన లోపమని, ఈడేటా కాన్సర్ పరిశోధనలో ఉపయోగపడటమే కాక చికిత్సా పద్ధతుల్లో మెరుగుదలకి ఎంతో సహాయకారి కాగలదని, అందుకే భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో కాన్సర్ వ్యాధికి చికిత్సకు సంబంధించిన అన్ని అవసరాలను సేకరించి విశ్లేషించే జాతీయ కేంద్రాన్ని నెలకొల్పాలని డాక్టర్ నోరి సూచించారు.

ఆరు సంవత్సరాల వయసులోనే తండ్రిని కోల్పోయి, సోదరుల దగ్గర పెరిగి తన శక్తి సామర్థ్యాలు, ప్రతిభా పాటవాలతో కష్టపడి పైకొచ్చిన డాక్టరు నోరి భవిష్యత్తులో ఇంకా ఎన్నో అద్భుతాలు సాధించగలరని ఆయన సహచరుల నమ్మకం. ఆయన పనిచేసే బూత్ మెమోరియల్ మెడికల్ డైరక్టర్ హెర్బర్ట్ రేడర్ డాక్టర్ నోరి తన సంస్థ కొక తరగని ఆస్తి అనీ, తమ సంస్థని అమెరికాలోనే అగ్రశ్రేణి కాన్సర్ పరిశోధన, చికిత్సా కేంద్రంగా తీర్చిదిద్దడంలో నోరి పాత్ర అమూల్యమైనదని అన్నారు.

"నాకు అవార్డులు, సన్మానాలు ముఖ్యం కాదు. నేను చికిత్స చేసిన వారు కాన్సర్ నుంచి పూర్తిగా కోలుకొని మామూలుగా జీవించగలగటమే నాకు నిజమైన అవార్డు" అంటారు. అభిమానులు, సన్నిహితులందరూ దత్తు అని పిలిచే డాక్టర్ నోరి "కాన్సర్ సర్వైవల్ మంత్ లో భాగంగా 1992 అక్టోబర్‌లో నేను చికిత్స చేసి పూర్తిగా నయం అయిన 360 మంది పేషెంట్లు జర్మనీ, ఇజ్రాయిల్ ఇంకా వివిధ దేశాల నుంచి న్యూయార్క్ వచ్చి నన్ను వ్యక్తిగతంగా సన్మానించిన రోజు నేను మర్చిపోలేను. ఇది ఎందరో కాన్సర్ బాధితులకు చికిత్సకులకు స్ఫూర్తినివ్వాలని నా ఆకాంక్ష" అంటారు.

ఆంధ్రదేశానికి కాన్సర్ గురించి శాస్త్రీయ అవగాహన కలిగించాలనే సదుద్దేశంతో డాక్టర్ నోరి కాన్సర్ గురించి రాసిన విలువైన వ్యాసాలను ఆహ్వానం పాఠకులకు అందచేస్తాం.

— సముద్రం రామారావు.

*With Best Compliments from*

Phones : 64640
61682.

**SRI MADDALI RAMALINGA SWAMY & SONS**

**14-11-35, ATCHUTA RAMAIAH STREET, HANUMANPET : : VIJAYAWADA-520 003**

PARTNERS :

**M.C.S. PRASAD** **M. RAMESH** **M. SURESH**

Stockists & Wholesalers :

**M/s. Smithklite Beecham Consumer Brands Ltd.,**
**M/s. Britannia Industries Ltd.**
**M/s. Reckitt & Colman of India Ltd.**
**M/s. Voltas Ltd. Consumer Products Division**
**M/s. J.K. Helene Curtis Ltd. C & F Agents**
**M/s. Corn Products Co., (1) Ltd. Bombay**

**రీతిక**

# టీనేజ్ అమ్మాయిలు ఎలా ప్రవర్తించాలి?

**సమకాలీన జీవన శైలుల్ని, భాష, కట్టు, కుటుంబ జీవనం, ఆహారంలో వివిధరీతుల వైవిధ్యాన్ని ప్రతిబింబించే విశిష్టమైన శీర్షిక 'రీతిక', ముఖ్యంగా యువతరం విజయ పథంలో పయనించడానికి తోడ్పడటం రీతిక లక్ష్యం. కుటుంబం, వ్యక్తి జీవనంలో భాగమైన ఆరోగ్య, ఆర్థిక విషయాలను కూడా ఈ శీర్షిక ద్వారా అందిస్తున్నాం.**



అమ్మాయిల జీవితంలో టీనేజ్ వయసు ప్రధానమైందీ, ప్రమాదమైందీ కూడ. ఈ దశే సుస్థిరమైన, సంతోషకరమైన భవిష త్తుకు పునాది కావచ్చు. లేదా, జీవితం అధో పాతాళానికి జారిపోవటానికి కారణం కావచ్చు. శారీరకంగా పరిపక్వత వచ్చినప్ప టికీ, మానసిక పరిణతి లేకపోవటం వల్ల వీళ్ళు ఎంతో సంక్షోభాన్ని ఎదుర్కొంటారు. ఒకోసారి ఏదో చేసెయ్యాలి, సాధించాలి, గుర్తింపు పొందాలి అనే ఉత్సాహోద్వేగా లకు లోనైతే, మరోసారి నిస్పృహకు, నిరా శకు లోనై అందరికి దూరంగా తమ లోకి తామే కుదించుకు పోతుంటారు. మరి కొంత మంది దురదృష్టవంతులైన అమ్మా యిలు ఈ మానసిక సంఘర్షణతో పాటు అనుభవ రాహిత్యం, తొందరపాటు వలన ఇంకా తీవ్రమైన సమస్యల్లో చిక్కుకు పోతుంటారు. వాటిని తట్టుకునే మాన సిక స్థైర్యం, పెద్దవాళ్ళ తోడ్పాటు లేక పోవటం వలన ఆత్మహత్యా ప్రయత్నం కూడా చేస్తారు.

ఈ వయస్సులో తోటివాళ్ళతో పరి చయం పెంచుకొనేటప్పుడు ఎంతో మెలకు వగా ఉండాలి. అయితే వాస్తవ ప్రపంచం మన ఊహల్లో లాగానో, చూచే సినిమాల్లో లాగానో, చదివే నవలలలాగానో ఉండదనే విషయం వీరు గుర్తించలేరు. గుర్తించేటప్ప టికే పరిస్థితి చేయి దాటి పోవచ్చు. తమ లోని ఉత్సాహాన్ని, ఉద్వేగాన్ని బహిర్గతం చేయటానికి వీలయిన మార్గాలను ఎన్నుకో వడం ఈ వయస్సులో ఎంతో ఉపయో గకరంగా ఉంటుంది. కవితలు రాయడం, ఎంబ్రాయిడరీ చేయడం, పెయింటింగ్, గార్డెనింగ్, మంచి పుస్తక పఠనం, స్నేహితు లతో సత్కాలక్షేపం, డిబేటింగ్స్‌లో పాల్గొ నటం, మహిళా మండలి కార్యక్రమాల్లో పాల్గొనటం ద్వారా తమలోని శక్తి సామ ర్థ్యాలను గుర్తించి దానిని పెంచుకోవటానికి అవకాశం వుంది.

అయితే, ఎవరితోనూ, ముఖ్యంగా అబ్బాయిలతో భావోద్రేకంతో కూడిన సంబం ధాలను పెంచుకోవటం ఈ వయస్సులో అంత మంచిది కాదు. ఇటువంటి సంబం ధాలకు, అనుబంధాలకు తగిన వయస్సు, మానసిక పరిపక్వత ఉండాలి. సమాజం లోని సమకాలీన సమస్యలు, వివిధ రకాలైన అనేక అంశాలపై జరిగే సభలు, సమా వేశాలలో చురుగ్గా పాల్గొనటం ద్వారా సామాజిక వాస్తవాన్ని ఆకళింపు చేసుకొని తమ వ్యక్తిత్వానికి మెరుగులు దిద్దుకోవాలి. తద్వారా తమలోని సామర్థ్యాన్ని, ఉత్సా హాన్ని వ్యక్తం చేసే అవకాశం లభిస్తుంది. అందువల్ల వ్యక్తులుగా సంఘంలో తమకొక స్థానం ఏర్పడుతుంది.

సున్నితమైన టీనేజ్ వయస్సుని సృజనాత్మకంగా మలచుకో గలిగినప్పుడు వాళ్ళు తమ కుటుంబానికి, సంఘానికి కూడ ఉప యోగపడతారు. సాంఘిక కార్యకలాపాలలో పాలు పంచుకుంటూ, సృజనాత్మకమైన పనులు చేస్తూ ఉంటే వాస్తవిక అవగాహన, దక్షత పెరిగి ఆర్థికంగా తమంతట తాము తమ కాళ్ళపై నిలబడే సామర్థ్యాన్ని కూడా పెంచుకుంటారు.

వివిధ కార్యకలాపాలలో టీనేజీ అమ్మా యిలు పాల్గొనటం వాళ్ళ భవిష్యత్తుకి ఎంత ఉపయోగకరమో పెద్దలు గుర్తించకుండా, వాళ్ళు పెడత్రోవ పట్టిపోతారేమో అని కంగారు పడి బయటికి వెళ్ళనీయకుండా కట్టడి చేయడం వారికి హాని చేస్తుందే గాని మేలు చేయదు. వారి స్నేహాల్ని, వారి కార్యకలాపాల్ని గమనిస్తూ పిల్లలు దారి తప్పే సూచనలు కనిపించినప్పుడు మాత్రమే చర్య తీసుకొని వారిని మంద లించి సక్రమమైన మార్గంలో పెట్టాలే గానీ, తమ భయాందోళనలను అనవసరంగా వారిపై రుద్దకూడదు.

వివిధ రంగాలలో విజయం సాధిం చిన స్త్రీలను ఆదర్శంగా తీసుకొని తాము కూడా జీవితంలో ముందుకు సాగిపోవటా నికి టీనేజ్ అమ్మాయిలు ప్రయత్నించాలి. ●

## రీతిక కథ

# నా బాయ్‌ఫ్రెండ్

— చంద్ర


టాంక్ బండ్ మీద నుంచుని ఐస్‌క్రీం తింటున్నాం. కింద మురికినీళ్ళు, దూరంగా నిలువూ అడ్డం కాని కృష్ణా ఓబెరాయ్, వెనకనుంచి వెయికిల్స్ రొద. పక్కన బుద్ధాలా రమేష్ చంద్ర. మనసులో ఏముందో తెలీదు. రోజూ కలవగానే నా చీర గురించో రూపంమీదో ఏదో కామెంట్ చేసేవాడు. నా మనసు మబ్బు తునకల్లా తేలిపోయేది. ఇవాళ ముభావంగా ఉన్నాడు.

ఏదైనా ప్రోబ్లెమా? నాతో చెప్పొచ్చు కదా? ఖాళీ ఐస్‌క్రీమ్ కప్పు కింద పడేశాడు. నీళ్ళల్లో తమాషాగా కదులుతూ దూరంగా వెళ్ళి పోయింది. తన ఆలోచనలలోంచి నేనుకూడ దూరంగా వెళ్ళిపోతున్నానా? నాకు అసహనంగా ఉంది.

“ఏనీ ప్రోబ్లెమ్?”

నుదురు చిట్లించాడు. “పెద్ద సమస్యేమీ కాదూ..” అని ఊరుకున్నాడు. నేను గుచ్చిగుచ్చి అడిగితేకాని చెప్పడేమో. మళ్ళీ ప్రశ్నిద్దామా అనుకొని ఆగిపోయాను. నామీద నమ్మకం ఉంచి తను చెప్పనప్పుడు నేనెందుకు చొరవతీసుకోవాలి?

రమేష్ చంద్రతో నా పరిచయం ఆర్నెల్లనించే. నా జీవితంలో నాకు నచ్చిన, నాకు కొద్దోగొప్పో సన్నిహితమయిన ఒకేఒక మొగవాడు అతను. అలా అని తనకి తెలుసో లేదో నాకు తెలీదు. తను సాహిత్యం కళలంటే అభిరుచి ఉన్న వ్యక్తి. అందరిలా ఏదో ఒక వరవడిలో పడి కొట్టుకుపోకుండా సమాజంలోని సమస్యలకు స్పందిస్తాడు. చక్కగా విశ్లేషించి సమస్య మూలంలోకి వెళ్ళి ప్రాక్టికల్ సొల్యూషన్స్ ఆలోచిస్తాడు. భావుకుడు కూడా. ముఖ్యంగా అందుకేనేమో నాకు నచ్చింది. చూడగానే ఆ సున్నితత్వం సౌకుమార్యం మనసుని



తాకి, ఆహ్లాదపరుస్తాయి. కాని ఆ ఆర్ద్రత వెనుక ఎంత భావపటుత్వం, కాఠిన్యం ఉన్నాయో కూడా నాకు తెలుసు.

అప్పుడెప్పుడోసారి నా చెయ్యిమీద చేయేశాడు. అదే తన మొదటి స్పర్శ. నెమ్మదిగా చెయ్యి పైకి జరుపుతూ... పొట్ట మీదికి రానిచ్చి... ఇంకా పైకి తాకుతుంటే... ఛటుక్కున చెయ్యవతలికి తోసేశా. ఆ స్పర్శకి తాకినంతమేరా నా దేహం ద్రవించి మాధుర్యమై నా గుండె లోతుల్లో ఇంకిపోయినట్లనిపించింది.

మళ్ళీ ఎప్పుడూ నన్ను తాకలేదు. కానీ ఇంకా సన్నిహితంగా ఆత్మీయంగా ఎన్నో విషయాలు నిమిషాలైపోయిన గంటల్లో మాట్లాడుకునేవాళ్ళం.

కాని ఆనాటి స్పర్శ నేనెప్పటికీ మర్చిపోలేదు. అతని చెయ్యిని తోసేయడానికి, తన స్పర్శను నిరాకరించడానికి నాకప్పుడు కొన్ని క్షణాలే పట్టింది. అయితే అప్పట్నించీ ఎన్నో రోజులు వారాల క్షణాలన్నీ ఆ స్పర్శామాత్రపు ఊహలలోనే కొట్టుకుపోయాయి. అనికూడా అతనికి తెలుసో లేదో మరి నాకు తెలీదు.

ఆ ఊహా డోలికలలోనే ప్రతిరాత్రీ నిద్రలోకి జారిపోయేదాన్ని. తను నా మొహమంతా తడుముతున్నట్లు, నా జుట్టు నిమురుతున్నట్లు, తన చెయ్యి నా మీద వేసి... ఎక్కడెక్కడికో జరిపి... ఏమేమో తాకి... ఆ తాకిడికి నేను ప్రకంపించి... పులకించిపోతున్నట్లూ.

మా ఇంట్లో నాకప్పుడే సంబంధాలు చూస్తున్నారు. అమెరికాలో ఉండే డాక్టర్నెవర్నో—మా ఊరివాళ్ళేనట-మాట్లాడుతున్నారు. ఆరడుగుల పొడుగూ రంగూ. సంవత్సరానికి నలభై లక్షల రూపాయల పైబడే రాబడట.

నాకు మొదట్నించీ యీ అమెరికా కెనడాలు ఇంగ్లాండులు పోయిన డాక్టర్లు ఇంజనీర్లంటే అంత సదభిప్రాయం లేదు. వాళ్ళలో ఏదో లైఫ్‌లెస్‌నెస్--నిర్జీవత--గోచరిస్తుంది. పరాయిదేశంలో సెకండ్-రేట్ సిటిజెన్స్‌గా కేవలం డబ్బులు ఉత్పాదించే మరల్లాగా అయిపోవడంవల్ల అలా అనిపిస్తారేమో! పైపెచ్చు నాకు తెలిసిన ఇద్దరు ముగ్గురు NRIలు విడాకులు తీసుకోడంతో నాకు అమెరికా వరులంటే మరీ అయిష్టం.

నాకు చూస్తున్న సంబంధాల మాట అటుంచి, రమేష్ చంద్రతో పెరిగిన నా అనుబంధం నా జీవితానికో సరికొత్త మెరుగుపెట్టింది.

తనూ అందగాడే. మంచి ఉద్యోగంలో ఉన్నాడు. లక్షలు కాకపోయినా నన్ను సుఖపెట్టగలిగిన సంపాదన ఉంది.

**తను నా మొహమంతా తడుముతున్నట్లు, నా జుట్టు నిమురుతున్నట్లు, తన చెయ్యి నామీద వేసి... ఎక్కడెక్కడికో జరిపి... ఏమేమో తాకి... ఆ తాకిడికి నేను ప్రకంపించి... పులకించి పోతున్నట్లూ.**

అంతకు మించి సంపూర్ణ వ్యక్తి. అమెరికా యూరపులలో పరిస్థితులగురించి వాళ్ళ సాహిత్యం గురించి అక్కడివాళ్ళతో దీటుగా మాట్లాడగలడు. ఒప్పించగలడు. తనతో జీవితం అనుదినం లైవ్‌లీ. నాకదే జీవన సాఫల్యం.

ఇక్కడో తిరకాసుంది. రమేష్‌చంద్రకి నేనంటే యిష్టమే. అయితే ఈ యిష్టం స్నేహానికే పరిమితమేమోనని నాకనుమానం.ఇంత పరిచయంలోనూ తను స్నేహానికి మించిన ప్రేమనెప్పుడూ వ్యక్తం చేయలేదు. ప్రేమ పెళ్ళిల మాటలెప్పుడూ మామధ్య రాలేదు.

"అపర్ణా?"

చాలసేపట్నుంచి మౌనంగా ఉన్నామేమో రమేష్‌చంద్ర ఒక్కసారిగా నన్ను పిలవగానే ఉలిక్కిపడ్డాను.

"ఆ, ఏంటి?" కొంచెం చిరాగ్గా అన్నాను.

"అపర్ణా, ఒక యువకుడికి ఉద్యోగరీత్యా అమెరికా వెళ్ళే అవకాశం వచ్చిందనుకో కానీ ఆ కుర్రాడు అమెరికా వెళ్ళడానికి సందేహిస్తున్నాడనుకో... ఊ... ఇక్కడ తనకున్న బాధ్యతలూ బంధాలకు దూరం కావటం గురించి ఆలోచిస్తున్నాడనుకో.."

నాకేమవుతుందో తెలీదు. గొంతులో ఏదో అడ్డంపడినట్లూ, లోపల్నించి ఏదో తెలీని ఉద్వేగం తన్నుకొస్తున్నట్లూ అయింది.

నెమ్మదిగా తేరుకొని అడిగాను. "అమెరికా వెళ్ళే అవకాశమా? అమెరికాలో ఎంత కాలం ఉండాలి?" నా గొంతు నాకే కొత్తగా ఉంది.

"మూడేళ్ళు. న్యూయార్క్‌లో. మంచి శాలరీ. అగ్రిమెంట్ అయ్యాక ఇండియా తిరిగిరాగానే ప్రొమోషన్ కూడ రావచ్చు." ఉత్సాహంగా చెప్తున్నాడు తను.

నేనేం మాట్లాడలేదు.

"ఏం అపర్ణా? నీ ఉద్దేశంలో ఆ యువకుడు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని అమెరికా వెళ్ళాలా వెళ్ళకూడదా?"

**కింద నీళ్ళల్లో ఐస్‌క్రీమ్ కప్పు అలలతో తిరిగొచ్చి గోడకు కొట్టుకొని మళ్ళీ వెనక్కు పోతోంది.**

**"ఈ యువకుడు ... అతనికి ఇక్కడ ఉన్న బాధ్యతలూ అవీ ఏమిటి?" అని అడిగాను.**

"ఊ... ఆ యువకుడికి తనమీద ఆధారపడ్డ అమ్మానాన్న ఉన్నారు. ఆ వయసులో వాళ్ళని ఒంటరిగా వదిలేసి

అంతదూరం వెళ్ళాలా వొద్దా అని."

అంతేనా? అంతకుమించి బంధాలేమీ లేవా? నాతో అనుబంధమేమీ లేదా? నాకు గట్టిగా అరవాలనిపించింది. ఇంత కాలం నాతో పరిచయం తరవాత నా గురించి ఆలోచనే లేదా?

"ఆ యువకుడి అమ్మానాన్న వాళ్ళ అబ్బాయికి అంత మంచి ఛాన్స్ వచ్చినందుకు సంతోషించి వాళ్ళు కష్టపడ్డా అతను ఆ అవకాశం ఉపయోగించుకోవాలనే కోరుకుంటారేమో?" అన్నాన్నేను.

"కానీ ఈ కేసులో ఆ కుర్రాడి పేరెంట్స్ వాళ్ళ కొడుకు అమెరికా వెళ్ళకపోయినా ఫరవాలేదనీ తమ కళ్ళెదుటే ఉండాలనీ అనుకుంటున్నారు." అన్నాడు

"గోటు హెల్, మా అమ్మ చెప్పిందే నిజం. అయామ్ గోయింగ్ టూమై మామ్." అని ఆటోలో కూర్చొని "శ్రీనగర్ కాలనీ" అన్నా.

రమేష్‌చంద్ర.

నేనింక ఆపుకోలేకపోయాను. తను అమెరికా వెళ్ళడానికి సందేహించడానికి నేనేమీ కారణం కాదన్నమాట. ఈ స్నేహం సన్నిహితత్వం తరవాత తను అమెరికా వెళ్ళిపోతే నేనెంత ఒంటరిగా ఫీలవుతానో అనే ఆలోచనే తనకు తట్టలేదన్నమాట. నాకు విపరీతమయిన కోపం వచ్చింది.

"అయితే మానేయ్, మీ అమ్మ గోరుముద్దలు తింటూ నోట్లో వేలుపెట్టుకొని చొంగ కార్చుకుంటూ ఇక్కడే ఉండిపో. ఆ అమెరికా ఛాన్సేదో మరొకడు కొట్టేస్తాడు." అనేశా.

అని అక్కడినుంచి చరాచరా ఇవతలకు వచ్చేశా. "ఆటో! ఆటో!" అని ఆటోవాడ్ని పిలిచాను. రమేష్‌చంద్ర నా వెనకే పరుగెత్తుతూ వచ్చాడు.

ఆటో వచ్చింది.

"గోటు హెల్. మా అమ్మ చెప్పిందే నిజం. అయమ్ గోయింగ్ టూమై మామ్." అని ఆటోలో కూర్చొని "శ్రీనగర్ కాలనీ" అన్నా.

"అపర్ణా! అమెరికా అవకాశం వచ్చింది నాకు కాదు." అన్నాడు గట్టిగా రమేష్‌చంద్ర.

"మరెవరికి?" అన్నా నేను ఆశ్చర్యంగా.

"వినయ్ అని వారం క్రితమెప్పుడో నీకు పరిచయం చేశాను కదా." అన్నాడు.

నాకింకా అయోమయంగానే ఉంది. ఆటోవాడ్ని పంపేశాను.

"అమెరికా వెళ్ళాలా వద్దా అని నిర్ణయించుకోవాల్సింది అతని సమస్య అయితే మరి మనం ఇంతసేపు దానిగురించి ఎందుకు తలబద్దలు కొట్టుకున్నట్లు?" ఇంకా కొంచెం కోపం ధ్వనిస్తూనే ఉంది నా మాటల్లో.

"ఎందుకంటే వాడు అమెరికా వెళ్తే ఆ పోస్ట్ ఖాళీ అవుతుంది. నన్ను వాడిప్పుడున్న పోస్ట్‌లోకి ప్రొమోట్ చేస్తారు. ఇప్పటిలాగా యెక్కువగా టూర్లు వెళ్ళాల్సిన అవసరం వుండదు. శాలరీ కూడ పెరుగుతుంది. ఇక్కడే స్థిరపడిపోవచ్చు. అందుకే ఆ వినయ్‌గాడికి ఎలా నచ్చచెప్పాలా అని అంత సీరియస్‌గా ఆలోచిస్తున్నా." అన్నాడు కొద్దిగా నవ్వుతూ.

అని, సడన్‌గా, "అపర్ణా, అప్పూ.. అయ్ లవ్ యూ!" అన్నాడు నా కళ్ళలోకి సూటిగా చూస్తూ.

సంభ్రమమో, ఆనందమో, ఉత్తేజమో అన్నీనో నన్ను ముప్పిరిగొన్నాయి.

నాకేదో ప్రపూర్ణత ప్రాప్తించినట్లూ, అన్నీ గెలుచుకున్నట్లూ, ఈ ప్రపంచమంతా నాదేనన్నట్లూ సినిమాల్లోలాగా గెంతుతూ ఎగురుతూ తేలిపోతున్నట్లుగా ఉంది.

"అటుచూడు, నీ కళ్ళల్లో ఉన్న ఎరుపంతా సూర్యుడు ఎలా చిందించాడో" అన్నాడు తను. ఎదురుగా సూర్యుడు ఎర్రటి ముద్దలాగా తన డ్యూటీ అయిపోయినట్లు దిగిపోతున్నాడు. వెనక్కి చూశా. చంద్రుడు ముస్తాబవుతున్నాడు.

రమేష్‌చంద్ర నా చెయ్యిపట్టుకున్నాడు. నెమ్మదిగా నా వీపుమీదికి పోనిచ్చాడు. ఆ చెయ్యి ఎక్కడెక్కడికి పోతుందో నాకు ముందే తెలిసినట్లుగానే ఉంది. నాకు నవ్వొచ్చింది.

"ఎందుకు నవ్వుతున్నావు?" అన్నాడు తను.

గలగలా నవ్వేశా.

"పదపోదాం. ఆనందనగర్ కాలనీ మా ఇంటికెళ్ళి మా అమ్మానాన్నతో చెప్పి అక్కడే భోంచేద్దాం. తరవాత నిన్ను మీ ఇంట్లో డ్రాప్ చేస్తా." అని నా నడుం మీద చెయ్యేశాడు రమేష్‌చంద్ర. ●

బేరక్స్‌లో మిలిటరీ వాళ్ళు చర్చించుకుంటున్నారు. "ఆడవాళ్ళు అందమైన దుస్తులు వేసుకోవడం మగవాళ్ళని ఆకర్షించడం కోసమా లేక ఇతర ఆడవాళ్ళ మెప్పుకోసమా?"అని.

మగవాళ్ళని ఆకర్షించడం కోసమేనని అందరూ అంగీకరించారు ఒక్కడు తప్ప.

"మగవాళ్ళని ఆకర్షించడమే వాళ్ళ ఉద్దేశం అయితే అవి అసలు అక్కర్లేదు" అన్నాడతడు.

# సెక్స్ విజ్ఞానం

సెక్స్‌పట్ల సరియైన అవగాహన సంతోషకరమైన వివాహ జీవితాన్ని గడపటానికి దారితీస్తుంది.

చిన్నప్పటి ప్రభావాల వల్ల లేదా సంఘంలో ప్రచారంలో ఉన్న సెక్స్ పరమైన దురవగాహన వల్ల వ్యక్తులలో సెక్స్ గురించిన ఎన్నో మూఢ నమ్మకాలు పాతుకుపోయి ఉంటాయి. ఈ సెక్స్ అజ్ఞానం సమగ్ర వ్యక్తిత్వ రూపకల్పనకు ఆటంకం కలిగించి, వ్యక్తులను అసమర్థులుగా, నిర్వీర్యులుగా, చాడీలు చెప్పే వాళ్ళుగా, తగాదాలు పెట్టేవాళ్ళుగా, శాడిస్టులుగా తయారు చేస్తుంది. కుటుంబ జీవనంలో అసంతృప్తికి, అశాంతికి కారణమవుతుంది.

## సెక్స్ గురించిన కొన్ని మూఢనమ్మకాలను చూడండి.

**మూఢ నమ్మకం 1:** చలి దేశాలలో ప్రజలకు సెక్సు మీద పెద్దగా కోరిక ఉండదు. మన దేశంలో సెక్స్ కాంక్ష ఎక్కువ. అందుకే మన జనాభా ఎక్కువ. వాళ్ళ జనాభా చాల తక్కువ.

**వాస్తవం :** దేశ వాతావరణ పరిస్థితులకి, మనిషి సెక్స్ కాంక్షకీ సంబంధం లేదు. ఆ దేశాలలో ఆర్థికాభివృద్ధి, విద్యాభివృద్ధి సాంఘిక చైతన్యం ఎక్కువగా ఉండటం వల్లే అక్కడ జనాభా తక్కువ.

మన దేశంలో అత్యధిక సంఖ్యాకులు నిరక్షరాస్యులు. సాంఘిక స్పృహ శూన్యం. ఆర్థికంగా వెనకబడిన దేశం. అందుకే మన దేశంలో, మనలాంటి వెనకబడిన దేశాలలో జనాభా ఎక్కువ. ఏ దేశంలో నయినా, ఏ జాతి వాడైనా మనిషికి సెక్స్ కాంక్ష ఒకేలా ఉంటుంది.

**మూఢనమ్మకం 2:** ఉప్పు, కారం ఎక్కువగా తింటే వ్యక్తికి సెక్స్‌వాంఛ పెరుగుతుంది. ములక్కాయ కూర, వంకాయకూర తింటే మగవాళ్ళలో సెక్స్ సామర్థ్యం పెరుగుతుంది. ఏవైనా మందులూ, ఆయుర్వేద టానిక్కులూ వాడితే మగవాళ్ళ సామర్థ్యం పెరుగుతుంది.

**వాస్తవం :** ఎంత మాత్రం నిజం కాదు. నిజానికి ఉప్పు కారం బాగా ఎక్కువగా వాడితే ఆరోగ్యం దెబ్బతింటుంది.

సంపూర్ణారోగ్యం, సరియైన అవగాహనే సెక్స్‌లో ఉత్సాహంగా ఉండటానికి దోహదం చేస్తాయి. అడ్వర్టయిజ్‌మెంట్‌లు చూసి మోసపోకండి. 40 యేళ్ళ వయస్సు దాటిన వాళ్ళకి కూడా ఏ విధమైన టానిక్కులూ, మూలికలూ, గోళీలూ అవసరం లేదు. మంచి ఆహారం తీసుకొని, వ్యాయామం చేస్తూ, అనవసరంగా జలుబుకూ దగ్గుకూ ప్రతి చిన్న దానికీ మందులు వాడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకొంటూ, స్థిరమైన సమగ్రమైన వ్యక్తిత్వాన్ని అవగాహనతో పెంపొందించు కొంటేచాలు. స్వతహాగా మీరు ఎప్పటికీ సెక్స్ పరంగానూ, అన్ని



విధాలుగానూ ఉత్తేజోత్సాహాలతో ఉంటారు.

**మూఢనమ్మకం 3:** మగవాళ్ళ కంటే స్త్రీలలో సెక్స్ వాంఛ తక్కువగా ఉంటుంది.

**వాస్తవం :** మంచి ఆరోగ్యం, తీరిక, అవకాశం ఉంటే స్త్రీలు మగవాళ్ళతో సమానంగా సెక్స్‌లో ఉత్సాహంగా పాల్గొనగలరు.

మన సమాజంలో స్త్రీలు అణకువగా ముభావంగా వుండాలనీ, మగవాళ్ళు ధైర్యంగా స్వేచ్ఛగా వ్యవహరించాలనే తత్వం చిన్నప్పటినుంచీ నేర్చుకోవడం వల్ల స్త్రీలు వారి సెక్స్ ప్రవృత్తిని సన్నిహితుల దగ్గర కూడా వ్యక్తం చేయడానికి వెనకాడతారంతే. అన్ని విషయాల పట్ల సరియైన అవగాహన కలిగిన, వారి నర్థం చేసుకొనే భాగస్వామి లభించినప్పుడు వారి సహజ ప్రవృత్తిని స్త్రీలు వ్యక్తం చేయగలరు.

**మూఢనమ్మకం 4:** ఒకే భాగస్వామితో సెక్స్ కొంత కాలానికి 'బోరు' కొడుతుంది.

**వాస్తవం :** ఇది ఎంత మాత్రం నిజం కాదు. జీవిత పర్యంతం ఒకే భాగస్వామితో సంతోషకరమైన సెక్స్ జీవితాన్ని గడపవచ్చు. స్త్రీ పురుషులిద్దరూ ఒకరికొకరు పూర్తిగా అర్థం కానప్పుడు, తమ మధ్య సన్నిహితత్వాన్ని బలీయం చేసుకోవడానికి తగిన ప్రయత్నం, సమయం వెచ్చించకపోయినా లేదా అవగాహనా రాహిత్యం వల్ల మాత్రమే యిద్దరు స్త్రీ పురుషుల సెక్స్ బంధం సడలిపోయి అసంతృప్తి కలుగుతుందని సెక్స్ పరిశోధకులు బావిస్తున్నారు.

**మూఢనమ్మకం 5 :** 18 సంవత్సరాల వయసులో మగవాళ్ళ సెక్స్ సామర్థ్యం ఉచ్ఛదశలో ఉండి, అప్పటినుండి క్రమంగా క్షీణిస్తుంది.

**వాస్తవం :** ఇది కూడ నిజం కాదు. సమగ్రమైన వ్యక్తిత్వం కలిగి, భావ చైతన్యం, సరియైన అవగాహన కలిగినటువంటి తగిన భాగస్వామి ఉన్న వ్యక్తి ఏవయసులోనైనా ఫలప్రదమైన సెక్స్ జీవితం గడపవచ్చు.

> గోడని వేలాడుతున్న ఒక తైల వర్ణ చిత్రాన్ని చూపిస్తూ:
>
> "ఆ బొమ్మలో ఉన్నది సూర్యోదయమా? సూర్యాస్తమయమా?" అని అడిగేడు ఒకడు.
>
> "సూర్యాస్తమయమే."
>
> "అని ఎలా చెప్పగలిగావు?"
>
> "ఆ చిత్రకారుడు నాకు తెలిసిన వాడే, అతడు ఉదయం పదిగంటల లోపున నిద్రలేవడం నేనెప్పుడూ చూడలేదు."

**మూఢనమ్మకం 6:** సంభాషణలో ఎక్కువగా బూతులు, రెండర్థాల మాటలు మాట్లాడే వారికి సెక్స్ సామర్థ్యం ఎక్కువగా వుంటుంది.

**వాస్తవం :** నిజానికి ఏదో లోపం ఉన్న వ్యక్తులే అలా మాట్లాడటానికి అవకాశాలెక్కువ. టీనేజ్ లో తమ వ్యక్తిత్వ ప్రకటన, సెక్స్ సామర్థ్య నిర్ధారణా క్రమంలో బూతు పుస్తకాలు చదవటం, బూతు సినిమాలు చూడటం, స్నేహితులతో బూతులు మాట్లాడటం సహజమే.

కాని పెద్దవాళ్ళు, ముఖ్యంగా పెళ్ళయిన వాళ్ళు వాళ్ళ వైవాహిక జీవితంలో లోపం, అసంతృప్తి వుంటే మాటల్లో చేతల్లో సెక్స్ వ్యక్తం చేయడానికి ప్రయత్నిస్తారు.

సంతృప్తికరమైన, ఆరోగ్యకరమైన సెక్స్ జీవితం గడిపే స్త్రీ పురుషులు వేష భాషల్లో, చేతల్లో సెక్సును ప్రకటించనవసరంలేదు. ఫలప్రదమైన ఆపరిపూర్ణత వాళ్ళ వ్యక్తిత్వంలో, జీవితంలోని పెక్కు విషయాల పట్ల వాళ్ళ ఉత్తేజోత్సాహాలలోనే ప్రస్ఫుటమవుతుంది.

**మూఢనమ్మకం 7:** పురుషుల సెక్స్ సామర్థ్యం వాళ్ళ అంగం సైజుమీద, వాళ్ళ ఎత్తుమీద ఆధారపడి వుంటుంది.

**వాస్తవం :** ఎంత మాత్రం నిజం కాదు. పురుషుడి ఎత్తుకి, అంగపరిమాణానికి, సెక్స్‌లో అతని సామర్థ్యానికి ఏమీ సంబంధం లేదు. మంచి ఆరోగ్యంతో వుండే వ్యక్తులెవరయినా మూఢనమ్మకాల ప్రభావం లేకపోతే సెక్సులో చక్కగా పాల్గొనగలరు.

**మూఢనమ్మకం 8 :** ఎత్తుగా బొద్దుగా ఉండే స్త్రీల వల్ల, వక్షోజాలు పెద్దవిగా ఉండే స్త్రీల వల్ల ఎక్కువ ఆనందం కలుగుతుంది.

**వాస్తవం:** పూర్తిగా అసత్యం. ఒడ్డూ పొడుగూ కానీ, వక్షోజాల పరిణామం కానీ స్త్రీల సెక్స్ పరమైన సామర్థ్యంపై ఎలాంటి ప్రభావం కలిగించవు.

**మూఢనమ్మకం 9:** 'మెన్సస్' సమయంలో స్త్రీలతో సంభోగిస్తే మగవాళ్ళు అసమర్థులుగా తయారవుతారు. ఏదైనా అనర్థం జరుగుతుంది.

**వాస్తవం:** రుతుస్రావ సమయంలో సంభోగం వల్ల స్త్రీ పురుషులిద్దరికీ కొంత అసౌకర్యం కలుగవచ్చు. అంతగా సంతృప్తి కలగకపోవచ్చు. కానీ దాని వల్ల స్త్రీ పురుషులిద్దరికీ ఏవిధమైన హాని జరగదు, అనర్థం జరగదు. వారి ఇష్టాయిష్టాలనుబట్టి సంభోగంలో పాల్గొనాలో లేదో నిర్ణయించుకోవచ్చు.

**మూఢనమ్మకం 10:** ఎక్కువ మందితో సంబంధాలున్న వ్యక్తులకు సెక్స్ సామర్థ్యం ఎక్కువ.

**వాస్తవం :** ఎంత మాత్రం నిజం కాదు. నిజానికి ఏవో శారీరకమైన, మానసికమైన లోపాలున్న వ్యక్తులే తమ లోపాలను కప్పిపుచ్చుకొనడానికి ఎక్కువ మందితో అసహజమైన సంబంధాలను పెట్టుకొని అది సెక్స్ పటిమకు గీటురాయిగా ప్రదర్శించుకోవాలని సతమతమవుతుంటారు.

> ఈ శీర్షికపై మీ అభిప్రాయాలను సలహాలను, సెక్స్ పరమైన సందేహాలను మాకు రాయండి.

—డాక్టర్స్ బ్యూరో.

*With Best Compliments from*

**NASEEB TEA CENTRE**

**K. Abdul Saleem (Prop)**

Opp. Sailaja Theatre, Andhra Ratna Road,
Gandhi Nagar, Vijayawada - 520 003

***Use Always Naseeb Teas***

*With Best Compliments from*

K. Abdul Kareem (Prop)

**NEW CITY CENTRAL CAFE**

Nageswara Rao Pantul Road, Gandhi Nagar,
Vijayawada - 520 003

# ధరణి


ప్రపంచంలో కెల్లా అతి పెద్దదిగా నిర్మించబడిన టైటానిక్ అనే ఓడ ప్రయాణీకులతో ఇంగ్లాండ్ నుండి బయలుదేరింది. అయిదురోజుల తర్వాత ఉత్తర అట్లాంటిక్ సముద్రంలో ఒక ఐస్‌బర్గ్‌ను రాసుకుంటూ పోయింది. ప్రయాణీకులెవరూ దీనిని పెద్దగా పట్టించుకోలేదు. కెప్టెన్ స్మిత్ ఓడ డిజైనర్ ఆండ్రూస్ కొంతసేపటి తరువాత కాకతాళీయంగా క్రిందకు వెళ్ళినప్పుడు ఓడలో చిన్నగా నీరు చేరటం గమనించారు. ఆండ్రూస్ త్వరత్వరగా ఏవేవో లెక్కలు గట్టి "మనం గమనించకుండానే పెద్ద ప్రమాదం జరిగిపోయింది. గంట గంటన్నరలో ఈ ఓడ సముద్రంలో మునిగిపోబోతుంది" అన్నాడు.

వెంటనే కెప్టెన్ అందరిని హెచ్చరించి లైఫ్ బోట్లలో ఓడనుండి వెళ్ళిపొమ్మని చెప్పాడు.

కానీ టైటానిక్ ప్రయాణీకులెవరూ అంతగా పట్టించుకోలేదు. దాదాపు ఒక వారం రోజుల నుండి తమకు అంత సదుపాయంగా ఉన్న అంత పెద్ద ఓడ ఎట్లా మునిగిపోతుందో వారికి నమ్మకం చిక్కలేదు. ఓడలోని బ్యాంక్ అధికారులు తాము న్యూయార్క్ వెళ్ళిన తరువాత చేయవలసిన పనుల గురించీ, ప్రొఫెసర్స్ తమ సెలవులు అయిపోయిన తరువాత చెప్పబోయే పాఠాల గురించి, ఓడదిగీ దిగగానే తాము చేయబోయే పనుల గురించి భవిష్యత్ జీవితంలో రూపుదిద్దుకోబోయే తమ ప్రణాళికల గురించి ఇలా ఎవరి ఆలోచనలలో వారు మునిగి ఉన్నారు. ఈ ప్రయాణీకులెవరూ అనుభవమున్న నావికులు కాకపోవటం వలన ప్రమాదాన్ని అంచనా వేయలేకపోయారు. అసౌకర్యంగా ఉండే ఆ చిన్న లైఫ్‌బోట్లలో కంటే ఒక ఫైవ్ స్టార్ హోటల్ వలె ఉన్న ఈ ఓడే ఎక్కువ సురక్షితమైనదని వాళ్లు భావించారు. మూడవతరగతి ప్రయాణీకులు కొంతమంది భయంతో పైకెక్కి ఒకటి, రెండు తరగతుల్లోకి రావడానికి ప్రయత్నించినప్పుడు ఈ ఉన్నతశ్రేణి ప్రయాణీకులు వాళ్ళను దగ్గరకు రానీయలేదు.

బాహ్య పరిస్థితులలో తీవ్రమైన మార్పు వచ్చినప్పుడు దాన్ని గుర్తించటానికి ఎక్కువమంది ఇష్టపడరు. అది తమ ప్రత్యక్ష అనుభవంలోకి వస్తే తప్ప ఆ మార్పుని అంగీకరించటానికి నిరాకరిస్తారు. నీళ్ళు

నీళ్ళు తమ పాదాల క్రిందకి వచ్చినప్పుడు ఈ ప్రయాణీకులలో చాలామంది ఒక్కసారిగా గగ్గోలు పెట్టి చెల్లాచెదరుగా పరిగెత్తడం మొదలెట్టారు. అప్పటికే చేయి దాటిపోయింది. వాస్తవాన్ని అంగీకరించక తప్పనిసరి పరిస్థితి ఏర్పడేప్పటికి పరిస్థితి అదుపు దాటిపోయింది.



తమ పాదాల క్రిందకి వచ్చినప్పుడు ఈ ప్రయాణీకులలో చాలామంది ఒక్కసారిగా గగ్గోలుపెట్టి చెల్లా చెదురుగా పరిగెత్తడం మొదలెట్టారు. అప్పటికే చేయి దాటిపోయింది. వాస్తవాన్ని అంగీకరించక తప్పనిసరి పరిస్థితి ఏర్పడేటప్పటికే పరిస్థితి అదుపు దాటిపోయింది.

ఏప్రిల్ 12, 1915 తెల్లవారేటప్పటికి ప్రపంచంలోకి అతిపెద్దదైన, అత్యంత సుందరమైన సకల సౌకర్యాలతో విలసిల్లే టైటానిక్ మునిగిపోయింది. తనతోపాటు 1500 మంది ప్రయాణీకుల్ని కూడ ఫస్ట్‌క్లాస్, సెకండ్‌క్లాస్ అనే బేధమేమీ చూపించకుండానే సముద్రగర్భంలోకి తీసుకుపోయింది.

ఈ 20వ శతాబ్దాంతానికి ఈ భూమికూడ టైటానిక్ పరిస్థితినే ఎదుర్కోబోతుందని శాస్త్రజ్ఞులు చెపుతున్నారు. అయినాగానీ చాలామందికి చీమకుట్టినట్లు కూడలేదు. మన కాళ్ళకిందికి ఇంకా నీళ్ళు రాలేదు కదా! ఎవరికి వాళ్ళు ఈ భూమి మోయలేని భారాన్ని దానిపై మోపే కార్యక్రమంలో ఎడతెగకుండా నిమగ్నమై ఉన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే మనకాధారమైన ఈ భూగ్రహం నివాస యోగ్యం కాకుండా పోయే రోజు వస్తుంది.

> **మనరాజకీయవేత్తల, వ్యాపారుల, పారిశ్రామికవేత్తల వ్యూహాలలో ఈ వాస్తవం ప్రతిఫలించాలి. అందుకు మనందరం పూనుకోవాలి.**

అయితే ఆశ ఇంకా పూర్తిగా వదలనవసరంలేదు. మన నివాసమైన ఈ భూమిని రక్షించుకోవడానికి ఇంకా మనకు అవకాశముంది. శాస్త్రజ్ఞుల అంచనాలను విశ్వసించి రాబోయే ప్రమాదం పట్ల వాస్తవిక దృష్టి కలిగి దీనికి తగిన నివారణలకై ప్రతిఒక్కరూ ప్రయత్నించాలి. మన రాజకీయవేత్తల, వ్యాపారుల, పారిశ్రామికవేత్తల వ్యూహాలలో ఈ వాస్తవం ప్రతిఫలించాలి. అందుకు మనందరం పూనుకోవాలి.

అప్పుడే ఈ ధరణికి, దానిమీద ఉండే మనకి భవిష్యత్తు ఉంది.

*With Best Compliments from*

Phone : 23786

**MADDALI RAMALINGA SWAMY & SON**

**Door No. 3A-1-51/2, Main Bazaar : : ELURU - 534 001.**

General Merchants & Wholesalers for :

**S B C B LIMITED**

Prop : **M.V.C. SUDHAKAR**

APGST. No. ELR 01/3/1968
CST. No. ELR 01/3/1260 Dt. 27-10-90
D.L. No. WG. 20A 835/91
20B 715/91

# సంభాషణ

ఈనాడు మనందరికీ దైనందిన జీవితంలో ఇంగ్లీషు పదాలను వాడటం మామూలై పోయింది.

ఇంగ్లీషు సంభాషణ నేర్చుకోవడానికి ఏవో ఇనిస్టిట్యూట్ లలో చేరి కష్టపడి నేర్చుకున్న గ్రామర్‌ను వాడి కొంతమంది మాట్లాడే మాటలు వాక్యాలు కృత్రిమంగా ఉండి ఎబ్బెట్టుగా ఉంటాయి.

ఇంగ్లీషులో సంభాషించడానికి గ్రామర్ నేర్చుకోనవసరం లేదు. పదాలకు స్పెల్లింగ్ లు తెలియనక్కర లేదు.

ఎలాంటి సందర్భాలలో ఏయే ఇంగ్లీషు పదాలు వాక్యాలు వాడాలో తెలుసుకుంటే చాలు - సంభాషణలో చక్కని ఇంగ్లీషు వాడవచ్చు.

ఈసంచికలో మనం ఎవరినైనా కలుసుకొన్నప్పుడు వాళ్ళకి అభివాదం చేసే రీతుల్ని చూద్దాం.

ఎవరినైనా కలుసుకొన్నప్పుడు "నమస్కారం" అనడం తెలుగులో హుందాగా ఉంటుంది.

ఇతర రాష్ట్రాల వారితో 'నమస్కార్ అనవచ్చు.

ఇంగ్లీషులోనే అనాలనుకొన్నట్లయితే, సమయాన్నిబట్టి "గుడ్‌మార్నింగ్," "గుడ్ ఆఫ్టర్‌నూన్," 'గుడ్ ఈవెనింగ్" అనండి.

రాత్రి సమయంలో కలిసినప్పుడు మాత్రం "గుడ్‌నైట్" అనకండి.

మనం రాత్రిపూట శెలవు తీసుకొనేటప్పుడు మాత్రమే 'గుడ్‌నైట్' అనాలి.

రాత్రి సమయంలో కలిసినప్పుడు "హలో" అంటే సరిపోతుంది.

ఏ సమయంలోనైనా "హలో" అని అభివాదం చేయవచ్చు.

దీన్నే మీ సన్నిహితులతో ఇంకా స్టైల్‌గా "హాయ్" అని కూడా అనవచ్చు.

ఎవరినైనా మర్యాదగా అభివాదం చేయాల్సిన అవసరం వచ్చినప్పుడు పై వాటికన్నిటికీ "సర్" అని చేర్చితే సరిపోతుంది.

"గుడ్‌మార్నింగ్‌సర్," "గుడ్‌నైట్‌సర్," "హలోసర్" అనాలి.

"హాయ్‌సర్" అని మాత్రం అనకండి.

ఇక మాట్లాడటం అయిపోయిన తరువాత శెలవు తీసుకొని వచ్చేటప్పుడు "వెళ్తాను," "మళ్ళీ కలుద్దాం," లేదా "నమస్కారం" అని కూడా అంటాం.

ఇంగ్లీషులోనే శెలవు తీసుకోవాలనుకొన్నట్లయితే "బై", "సీయూ" అనవచ్చు. లేదా పగలయితే "గుడ్‌డే" అనీ రాత్రయితే "గుడ్‌నైట్" అనీ శెలవు తీసుకోవచ్చు.

"గుడ్‌బై" అని మాత్రం మనం ఎదుటి వారిని చాలకాలం వరకు కలుసుకొనే అవకాశం లేనప్పుడు మాత్రమే వాడటం మంచిది. తరచుగా కలిసేవారికి మాత్రం "గుడ్‌బై" అని చెప్పవద్దు.

ఇక పిల్లలకు వీడ్కోలు చెప్పేటప్పుడు మాత్రం "టాటా" అనీ, "బైబై" అనీ సరదాగా అనవచ్చు.

ఈ శీర్షిక మీద మీ అభిప్రాయాలు, సలహాలను, శీర్షికకు సంబంధించి మీ సందేహాలను రాయండి.

**Modern Communications**

*With Best Compliments from*

ఉల్లాసానికి – ఉత్తేజానికి
విచ్చేయండి

చార్మినార్ వైన్స్ బార్

చుట్టుగుంట సెంటర్
విజయవాడ


Withe Best Compliments from

గుమ్మళ్ళ లక్ష్మణరావు

**Real Estate**
**&**
**Film Producer**

కృష్ణలంక, విజయవాడ

# మార్కెట్ రంగంలో అనూహ్యమైన మార్పులు



ఇంకో అయిదారేళ్ళలో 'మార్కెటింగ్ అడ్వర్టయిజింగ్ రంగాలలో అనూహ్యమైన మార్పులు వస్తాయని నిపుణులు అంటున్నారు.

టెలి మార్కెటింగ్, టెలి డిస్ట్రిబ్యూషన్ అనే పదాలు ఇప్పుడిప్పుడే వాడుకలోకి వస్తున్నాయి.

పెద్ద కంపెనీలు దేశంలోని వివిధ ప్రాంతాలలో అమ్మకాలు ఎంతెంత ఉన్నాయో ఏ రోజుకారోజు తెలుసుకోవడానికి వీలవుతుంది. ఆయా ప్రాంతాలలో ఎంత స్టాక్ ఉందో, ఎంత సరుకు పంపిణీ చేయాలో ఎప్పటి కప్పుడు నిర్ణయించు కోవచ్చు.

అమ్మకాలలో పెద్ద ఎత్తున మార్పులున్నప్పుడు కారణాలను విశ్లేషించి వెంటనే దానికి తగ్గట్లు ప్రతిస్పందించటానికి వీలు చిక్కడమే కాక, పంపిణీ, ఉత్పత్తులను సంవరించుకొనగలగడం ద్వారా కంపెనీల లాభాలు కూడా గణనీయంగా పెరుగుతాయి.

అప్పటికి వినియోగదారులలో అవగాహన బాగా పెరిగి, అన్ని వస్తువుల నాణ్యతపై దృష్టి కేంద్రీకరిస్తారు. అందువల్ల నాణ్యమైన, ఆరోగ్యకరమైన వస్తువులను ఉత్పత్తి చేసే కంపెనీలు మాత్రమే మార్కెట్ లో మనగలవు.

## .సెల్ టెలిఫోన్స్, కార్డ్‌లెస్ టెలిఫోన్ల వల్ల కేన్సర్?

వాహనాలలో ప్రయాణం చేస్తూ ఫోన్ చేయడాకివీలయ్యే సెల్ లేదా మొబైల్ టెలిఫోన్లు యిప్పుడిప్పుడే మనదేశంలో అడుగు పెడుతున్నాయి. కార్డ్‌లెస్ టెలిఫోన్లు యిప్పటికే బహుళ వ్యాప్తంగా వాడుకలోకి వచ్చాయి.

అయితే వాటిని వాడేటప్పుడు వాటి ఆంటెన్నాల సమీపంలో ఉన్న మెదడు భాగంలో కాన్సర్ ట్యూమర్ వస్తున్నదనే వార్తలు రావడంతో అమెరికాలో వాటి అమ్మకాలు గణనీయంగా పడిపోయాయట.

మనదేశంలోని మొబైల్ మరియు కార్డ్‌లెస్ టెలిఫోను వాడకందార్లు జాగ్రత్తపడటం మంచిది. వాటివల్ల ప్రమాదమేమీ లేదని, అమెరికాలో అవి వాడుతున్న కొందరికి కాన్సర్ రావడానికి ఆ ఫోన్ల వాడకానికీ సంబంధమేమీ లేదని ప్రామాణిక సంస్థలు నిర్ధారిస్తేనే వాటిని వాడే ధైర్యం చేయవచ్చు.

## బడా బ్రోకర్లకు రిజర్వ్ బ్యాంక్ కళ్ళెం

బడా స్టాక్ బ్రోకర్లకు మార్కెట్ లో లభ్యమవుతున్న రుణాలకూ, షేర్ల ధరలకూ అవినాభావ సంబంధముందనే విషయం చాలామందికి తెలియదు.

బడా బ్రోకర్లకు బాంకు రుణాలు పెద్ద మొత్తంలో సులభంగా లభ్యమయితే వాళ్ల 'బదలా' లావాదేవీలతో షేర్ల ధరలను సామాన్య ఇన్వెస్టర్లకు అనూహ్యమైన రీతిలో 'మనిప్యులేట్' చేస్తారు. కంపెనీల సామర్థ్యం, లాభాలతో నిమిత్తం లేకుండా వాటి షేర్ల ధరలు విపరీతంగా పెరిగిపోయేటట్లు చేస్తారు. మళ్ళీ తమకు అనుకూలంగా ఉన్నప్పుడు వాళ్ళే ఆ కంపెనీల ధరలు పడిపోయేటట్లు కూడా చేస్తారు. ఈ క్రీడలో ప్రధానంగా నష్టపోయేది తాము కష్టపడి పొదుపు చేసిన చిన్న మొత్తాలను ఎంతో కొంత లాభం సంపాదించాలని ఉత్సాహంతో 'ఇన్వెస్ట్' చేసే మధ్య తరగతి ప్రజలే.

1992 హర్షద్ మెహతా 'ఫేమ్' స్టాక్ కుంభకోణం తరువాత రిజర్వు బాంక్ ఆలస్యంగానైనా జాగ్రత్తపడి షేర్లు, సెక్యూరిటీలపై బ్రోకర్లకిచ్చే బాంకు రుణాల మీద కఠినమైన నిబంధనలు విధించింది.

బ్రోకర్లకు యిచ్చే రుణాలపై 75% మార్జిన్ ఉండాలనే నియమం వీటిలో ఒకటి.

దీనివల్ల కొన్ని వందల కోట్ల బాంకు రుణాలను దేశాభివృద్ధికి అతిముఖ్యమైన ఉత్పత్తి రంగ పరిశ్రమలకు కేటాయించడం సాధ్యమవుతుంది.

# మన ఆర్థిక వ్యవస్థపై అయోధ్య, బొంబాయి గొడవల ప్రభావం

— రామ చంద్ర ప్రసాద్

అయోధ్య పరిణామాలు, బొంబాయిలో జరిగిన అల్లర్లు మనదేశ ఆర్థిక వ్యవస్థను కూడా ఓ కుదుపు కుదిపాయి. జాతీయ ఉత్పత్తి కుంటుపడటంతోపాటు విదేశీ పెట్టుబడులు క్షీణించాయి.

విదేశీ మారక ద్రవ్య లోటును భర్తీ చేయడానికి, దిగుమతుల అవసరాలు తీర్చడానికి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోడానికి, ఉద్యోగావకాశాలను కల్పించడానికి విదేశీ పెట్టుబడులు మనకు అత్యవసరం.

విదేశీయులు, విదేశాలలో స్థిరపడిన భారతీయులు మనదేశంలో భారీ పెట్టుబడులు పెట్టాలంటే సరైన వనరులతో పాటు వాళ్ళకి ఘనదేశ సాంఘిక రాజకీయ సుస్థిరత మీద నమ్మకం కలగాలి.

1991లో రాజీవ్ గాంధీ హయాంలో ఆర్థిక విధానాలను సరళీకృతం చేసినప్పటినుంచి భారత దేశంపట్ల విదేశాలలో సదవగాహన పెరగసాగింది. కొన్ని అనుమానాలున్నా పలువురు యిక్కడ పెట్టుబడి పెట్టడానికి సుముఖంగా ఉన్నారు. అలాంటి పరిస్థితులలో 1992లో హర్షద్ మెహతా షేర్ స్టాక్ కుంభకోణం బయటపడింది. ఎక్కడా కనీవినీ ఎరగని స్థాయిలో జరిగిన యీ కుంభకోణం మనదేశ బ్యాంకింగ్ వ్యవస్థను మాత్రమేకాక మన కేంద్రీయ బ్యాంక్ అయిన రిజర్వు బ్యాంకును కూడా అపహాస్యం పాలు చేసింది.

ఇలాంటి కుంభకోణాల్ని నివారించడానికి ప్రభుత్వం ఆర్థిక సంస్కరణలను మరింత కట్టుదిట్టంగా అమలు చేయాల్సిందిపోయి, ఓ నిర్వీర్యమైన విచారణ సంఘాన్ని నియమించి చేతులు కడుక్కుంది.



ఇక 1992 డిసెంబరు 6వ తారీఖున అయోధ్యలో జరిగిన సంఘటనలు, దరిమిలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరు విదేశీ పెట్టుబడుదారులలో మనదేశ సుస్థిరతపై తీవ్రమైన అవనమ్మకాన్ని రేకెత్తించాయనడంలో సందేహంలేదు.

బొంబాయిలో మొన్న జనవరిలో జరిగిన కల్లోలానికి దేశమంతా నిర్ఘాంతపోయింది. ఎన్నేళ్ళనుంచో స్థిరపడిన దాదాపు లక్షమంది ప్రజలు బొంబాయి నగరాన్ని వదిలిపెట్టి వెళ్ళిపోయారు. వీళ్ళల్లో హిందువులు కూడ ఉన్నారు.

ఆవాళ ముస్లిముల కయింది రేపెవరి కయినా కావచ్చని అన్ని వర్గాల వాళ్ళు భయపడిపోతున్నారు.

దేశానికి ఆర్థిక పరమయిన రాజధానిగా వ్యవహరించబడే బొంబాయిలో యిలాంటి అభద్రతా పరిస్థితులు నెలకొనడం దేశ ఆర్థిక స్థితికి యెంతమాత్రం ఆరోగ్యదాయకం కాదు.

ఇప్పటికే మనదేశానికి విధానాలను ఏ మాత్రం అమలు చేయలేని బలహీన రాజ్యంగా అపవాదు ఉంది. చూడముచ్చటగా ఉండే ఆదర్శప్రాయమైన ప్రణాళికలు, విధానాలు ఎన్ని ఉన్నా వాటిని పకడ్బందీగా అమలు చేసే చిత్తశుద్ధి, కార్యదక్షత పూజ్యం.

స్వదేశంలోనూ, అంతర్జాతీయంగానూ మన ఆర్థిక వ్యవస్థపై విశ్వాసం పునరుద్ధరించడానికి దృఢమైన నిర్ణయాలు కొన్ని తీసుకొని, వాటికి కట్టుబడి ఉండాల్సిన అవసరం ఉంది. బాధ్యులు యీ స్పృహతో మన ఎకానమీని నిర్దిష్ట గమ్యంవైపు సాఫీగా సాగిపోయే పట్టాల మీదకు మళ్ళించడంపై దృష్టి కేంద్రీకరిస్తారని ఆశిద్దాం.

## వీడియోకాన్ ఇంటర్నేషనల్ బాండ్ల లాభనష్టాలు

వీడియోకాన్ ఇంటర్నేషనల్ యిటీవల ఒక కొత్త ఇన్‌స్ట్రుమెంట్‌ను పబ్లిక్ ఇష్యూ చేయడం ద్వారా 50 కోట్ల రూపాయలు సేకరించింది. ఆ ఇన్‌స్ట్రుమెంట్ వారంట్లతో కూడిన నాన్-కన్వర్టిబుల్ బాండ్లు (Non-convertible bonds with detechable warrants)

ఈ రకమైన బాండ్లు ఇంతవరకూ

మార్కెట్ లో లేకపోవటం వల్ల వాటిగురించి సామాన్య ఇన్వెస్టర్లకు చాలా సందేహా లున్నాయి.

ఒక్కొక్కటి 40 రూపాయల విలువతో జారీ చేయబడ్డ యీ బాండ్లమీద కంపెనీ అయిదేళ్ళ తరువాత 100 రూపాయలు చెల్లిస్తుంది. అంటే ఇన్వెస్టర్ కి నెలకు రూపాయి 67 పైసల వడ్డీ లభిస్తుంది. దాంతోపాటు ఒక వారంటు కూడా వస్తుంది. ఈ వారంటు ఆ అయిదేళ్ళ కాలపరిమితి తరువాత ఒక కంపెనీ షేరును 120 రూపాయల చొప్పున కొనే అవకాశాన్ని ఇన్వెస్టర్ కు కల్పిస్తుంది.

అంటే, అయిదేళ్ళ తరువాత వీడియోకాన్ ఇంటర్నేషనల్ షేర్ ధర 120 రూపాయల కంటే ఎంత ఎక్కువ ఉంటే అంత లాభం అదనంగా బాండ్ కొనుగోలుదారుడికి చేకూరుతుంది. ఉదాహరణకు అయిదేళ్ళ తరువాత కంపెనీ షేరు ధర 140 రూపాయలుంటే ఇన్వెస్టరుకు వారంటు వల్ల అదనంగా 20 రూపాయలు లాభం చేకూరుతుంది. అంటే 40 రూపాయల పెట్టుబడి అయిదేళ్ళలో 80 రూపాయలవుతుంది. నెలకు మూడు రూపాయలపైనే సాధారణ వడ్డీ లభించినట్ల వుతుందన్నమాట.

వారంటు ద్వారా అదనంగా చేకూరే యీ ప్రయోజనం కంపెనీ షేరు ధర మీద ఆధారపడి ఉంటుందన్న విషయం సుస్పష్టం.

కంపెనీ ధర 120 రూపాయల కంటె తక్కువగానీ, ఆ దరిదాపుల్లోగానీ ఉంటే వారంటు వల్ల లాభం లేదు. అలాంటి పరిస్థితులలో వారంటును ఉపయోగించుకొని కంపెనీ షేర్లు కొనడానికి ఎవరూ ముందుకు రారు. దాంతో కంపెనీ 125 కోట్ల రూపాయలను బాండ్ల కొనుగోలు దార్లకు ఒక్కసారిగా చెల్లించాల్సి వస్తుంది. ఇది ఏ కంపెనీకైనా వాంఛనీయం కాదు.



అలాకాక అయిదేళ్ళ తరువాత కంపెనీ షేరు ధర 120 రూపాయలకంటె బాగా ఎక్కువగా ఉంటే అందరూ వారంటును ఉపయోగించుకొని కంపెనీ షేరు కొనుగోలు చేయడానికి ముందుకొస్తారు కనుక కంపెనీ 125 కోట్ల రూపాయలు చెల్లించనవసరం లేకపోవటం మాత్రమే కాక అదనంగా 25 కోట్లు సేకరించగలుగుతుంది.

ఇప్పుడెంత గొప్ప కంపెనీ అయినా, అయిదేళ్ళ తరువాత ఆ కంపెనీ స్థితి ఎలా ఉంటుందో చెప్పటం సాహసమే అవుతుంది. పరిస్థితులన్నీ మామూలుగా ఉంటే, వీడియోకాన్ ఇంటర్నేషనల్ ధర అయిదేళ్ళ తరువాత 140 నుంచి 200 రూపాయల మధ్యలో ఉండే అవకాశముంది. అంటే పెట్టుబడిపై నెలకు 3 రూపాయలనుంచి 5 రూపాయల వరకూ సాధారణ వడ్డీ లభించే అవకాశముంది.

సెకండరీ మార్కెట్ లో యీ వారంట్ల లావాదేవీలు చురుగ్గా ఉంటాయనడంలో సందేహంలేదు.

వీడియోకాన్ ఇంటర్నేషనల్ ధర అయిదేళ్ళ తరువాత ఎంత ఉంటుందన్న అంచనాల ఆధారంగా యీ వారంట్లను ఒక్కొక్కటి 5 రూపాయల నుండి 20 రూపాయల వరకూ సెకండరీ మార్కెట్ లో కొనుగోలు చేయవచ్చు. యీ ధర పెరిగిన కొద్దీ అధిక లాభాల కోసం ఎక్కువ రిస్క్ తీసుకోవలసి ఉంటుందని గమనించాలి.

-సెలబ్రిటి మేనేజ్ మెంట్ గ్రూప్

*With Best Compliments from*


**MINU MAX**

**A House of Video Fun**

Urvasi Complex
Gandhi Nagar,
Vijayawada - 520 003

ఈనెల కవిత

# టేబిల్ క్లాత్ - ఇస్మాయిల్




మధ్యగా టేబిలు
టేబిలు కవతల
మాటల జలపాతాల్ని పాత్తూ
వరసగా వక్తలు.
టేబిల్ కివతల
మాటల జలపాతం కింద
మొద్దుబారిన మనస్సులతో
శ్రోతల శిలలు.

ఈ బండరాళ్లలోకి
ఓ చుక్క నీరింక కండా
మరుపుల మరుభూముల్లోకి
ప్రవహించి పోతోంది.

మాటల తాకిడికి
బండబారిన దృష్టి
వక్తల గుహో ముఖాల్నించి
జారి
టేబిల్ క్లాత్ పై
నిలిచింది.
బల్ల మీద నించి
నలువైపులా దుమికే
మెత్తటి జలపాతం

అందమైన టేబిల్ క్లాత్-
నాకళ్ల పడవల్ని
ఆకర్షించి లాక్కుంది.

పదాల జలపాతంలా
వృథాగా జారిపోదు.
దిగకుండా నేలపైన
సగంలో వెనక్కి తిరిగి
బల్ల మీదికి మళ్లీ
ప్రవహించి పోయే
టేబిల్ క్లాత్ జలపాతం.
మాటల జలపాతం కింద
బండబారిన మనస్సు
తేరుకుని చేపపిల్లై
టేబిల్ క్లాత్ ప్రవాహంలో
గబగబ ఈతలాడింది.


పరిమళాల రుచికి సాటిలేనిది.
పదే పదే కావాలనిపించేది.
TRADE MARK
TRIVENI
SWEET SUPARI
ONE RUPEE
Special
TRIVENI
NUT POWDER
50.PS
TRIVENI
NUT POWDER MFG CO.
Rs.1.00
త్రివేణి
సుగంధ వక్కపొడి
ఎల్లప్పుడు వాడండి.
త్రివేణి నట్ పౌడర్
మాన్యుఫాక్చరింగ్ కంపెనీ
మచిలీపట్నం-521 001. ఫోన్: 3458
★ BACHI

# నాకు నచ్చిన కథ

## "కుటుంబం" కథ గురించి

పశువులు పెళ్లి చేసుకుంటున్నాయా? పశువులకు అవసరం లేని పెళ్లి, కుటుంబం మనుషులకు మాత్రం ఎందుకు? పిల్లల్ని కనడానికి పెళ్లి అవసరమా? కుటుంబంలో స్త్రీని బానిసగా కట్టి పడెయ్యడానికే ఈ వివాహవ్యవస్థ కొనసాగుతోంది - అనే వాదన వినవస్తోంది. ఇది మనుషుల్ని పశువుల స్థాయికి దిగజారమనడమే!

కుక్కలూ, పిల్లులూ మాతృత్వ బాధ్యతని నిర్వర్తించడం కొంతకాలం మాత్రమే. పిల్లలు కొంచెం ఎదిగాక, తల్లీ కొడుకులూ, తండ్రీ కూతుళ్లూ-అనే ఆపేక్షా, వివక్షా, ఏమీ ఉండవు పశువుల్లో. కామవాంఛ కలిగినప్పుడు కుక్కలూ, పిల్లులూ 'కావాలి మొర్రో' అన్నట్లు రాత్రీ పగలూ ఒకటే అరుస్తాయి. వాటికి మరుగూ, సిగ్గూ తెలియవు. ఆత్మ సంయమనం అసలే ఎరుగవు. తిండి కోసం, పొందుకోసం వీధిన పడి కొట్లాడుకుంటాయి-అదే కావాలా మనకి?!

మనిషికి వివేకవంతంగా ఆలోచించగల శక్తి ఉంది. మనిషి సంఘజీవి. అందరూ కలిసి సుఖంగా, శాంతియుతంగా జీవించేందుకు అనువుగా కొన్ని నీతి నియమాలను ఏర్పరచుకున్నారు. పరిస్థితులు లోపభూయిష్టంగా పరిణమించి నప్పుడు తగిన మార్పులు చేసుకుంటూనే ఉన్నారు. పురుషుడు స్త్రీని తన 'ఆస్తి'గా పరిగణిస్తూ, స్త్రీని తన స్వార్థం కోసం, సుఖం కోసం వాడు కోవడం వల్లనే స్త్రీ దురవస్థల పాలవుతోంది. అలా కాకుండా 'తన స్త్రీ', 'తన పురుషుడు' అనుకోవడం అనుబంధానికీ, ఆప్యాయతకీ చిహ్నం అయితే, స్త్రీ పురుష సంబంధాలు పశుప్రాయంగా పరిణమించవు.

ఈ నేపథ్యంలోనే నాకు శ్రీపతి గారు రచించిన "కుటుంబం" కథ నచ్చిందని చెప్పాలి. "కుటుంబ వ్యవస్థ లేని కుక్కల జీవితానికీ, ఆ వ్యవస్థ ఉండే సాంఘిక నీతి నియమాలు పాటించని మనిషి కుటుంబానికీ భేదమేమిటో తెలియచెబుతుంది. "కుటుంబం" కథ.

ఒక మామూలు మధ్యతరగతి కుటుంబం గురించిన ఈ చిన్న కథలో మరో కుటుంబానికి సంబంధించిన ఒక ఘోర సంఘటనని యధాలాపంగా, సంక్షిప్తంగా జొప్పిస్తారు రచయిత. ఈ సంఘటనకీ, ముఖ్య కథకీ ఉన్న అవినాభావ సంబంధం ఏమిటో కథ ముగింపులో స్పష్టమవుతుంది. ఇది ఈ కథలోని శిల్ప విశిష్టత.

మొదటి కుటుంబంలోని అమ్మాయి చేత మొత్తం కథని చెప్పిస్తారు రచయిత - ఉత్తమ పురుషలో మనం కూడా ఆ కుటుంబంలో ఒక భాగమైనంత సన్నిహిత భావం ఏర్పడుతుంది కథ చదువుతూంటే. అది రచయిత కథనా చాతుర్యం.

పశువుకీ మనిషికి తేడా ఏమిటో సున్నితంగా చెప్పే మంచి కథ ఇది. మన నిత్య జీవితంలో జరిగే సంఘటనల్ని చిత్రిస్తూ, ఒక మౌలిక సామాజిక సూత్రాన్ని గుర్తు చేసే కథ ఇది.

అబ్బూరి ఛాయాదేవి

తెలుగు కథ అంతర్జాతీయ స్థాయిలో తన కీర్తి పతాకను ఎగురవేసిందనే సత్యం సాహిత్యాభిమానులందరికీ తెలిసిందే. ఆనాటి నుండి ఈనాటి వరకు మనకు మంచి కథలకు కొదవలేదు. సాహిత్యపు విలువల్ని జీవితపు విలువల్ని ప్రతిబింబించే ఆనాటి ప్రసిద్ధ కథకుల కలం నుండి జారిన పసిడితునకల వంటి కథల్ని ఏరి ఈతరం వారికి అందించి, వాటి విలువల్ని విశ్లేషించే ప్రయత్నమే ఈపాతకథ పరిచయం.

# కుటుంబం

## శ్రీపతి

"దాన్ని కొట్టకండీ!" అంది అమ్మ.

అన్నయ్య విరిగిపోయిన క్రికెట్ బాట్ పట్టుకుని ఓపక్కా, నాకు అందుబాటులో దొరికిన రోకలిబండతో నేను ఇంకొక్కపక్కా ఆ కుక్కని చుట్టుముట్టాము.

"ముక్తా, జాగ్రత్త" అంటున్నాడు అన్నయ్య.

అది అక్కణ్ణించి తప్పించుకుని పారిపోవడానికి చివరి ప్రయత్నాలు చేస్తోంది. కాని కదిలివెళ్ళే అవకాశం లేదు. తల మీద కొట్టి చంపివేసే ఉద్రేకంలో ఉన్నాడన్నయ్య. వాడి కళ్ళు ఎర్రబడ్డాయి. ఆ కుక్క ఇంతకు పూర్వం నాలుగయిదుసార్లు ఇంట్లోపాలు తాగెయ్యడం, వెన్న పెరుగులు తినెయ్యడం, అన్నాన్ని పప్పును ఎంగిలి చెయ్యడంలాంటి కష్టాలు చాలా పెట్టింది. అవకాశం కోసం ఎదురు చూస్తున్నాడు. సరిగ్గా ఈరోజు అవకాశం దొరికింది.

ఈరోజు----------

నాన్నగారి ఆరోగ్యం బాగాలేదు. ఆయనకి గంట గంటకీ కాఫీచేసి ఇస్తున్నాము.

బంధువులు, మిత్రులు చూడడానికి వస్తున్నారు. నిన్న కాఫీలకీ, టీలకీ పాలు రెండు పావులు ఎక్కువ పోయించుకున్నా సరిపోలేదని అమ్మ ఆరోజు మరో నాలుగుపావులు ఎక్కువ పోయించుకుంది. మొత్తం పాలు సుమారుగా తాగివేసి, కొన్ని ఒలకబోసి బయటపడుతూన్న కుక్క కంటబడడంతో అన్నయ్య దాన్ని వంటగదిలోనే ఉంచి విరిగిపోయిన క్రికెట్ బాట్ అందుకున్నాడు.

తప్పదు------------

దాన్ని చంపెయ్యాలన్నంత బాధగా ఉంది. కోపంగా ఉంది.

కుక్క పాలు తాగెయ్యడంతో సంఘంలోని గౌరవప్రపత్తులన్నిటినీ నీటముంచివేసినంత అయింది. సమీపంలో ఎక్కడా దొరకవు. మళ్ళీ హోటల్ కి పంపించి కాఫీల్ను దఫదఫాలుగా తెప్పించాలి. బాధగా ఉంది. హోటల్ కాఫీ నాన్నగారికి అసలు పడదు. ఎం చెయ్యడమో ఈ పాపిష్ఠి కుక్కల్ని?

**కుక్కల్లోనూ, పశువుల్లోనూ కుటుంబ వ్యవస్థ లేదనీ, మనుషుల్లోనే ఈ తల్లీ,తండ్రీ, అక్కా, అన్నా, తమ్ముడూ చెల్లీ అన్న సంబంధాలున్నాయనీ వాడికి అర్థమయ్యేట్టు ఎట్లా చెప్పడమో తెలీక ఊరుకున్నాను**


అంతలో అమ్మ హాల్లో ఎవరితోనో మాట్లాడుతున్నదల్లా, మా సందడి చూసి "దాన్ని కొట్టకండీ వద్దురా విఠల్" అని అన్నయ్యని వారించి "నువ్వు రావే ముక్తా!" అని నన్ను పిలిచింది.

"వద్దా? ఎందుకు వద్దు?" అని అన్నయ్య అమ్మమీద ఉరిమాడు. ఆకుక్కని ఈదెబ్బతో ఇంక ఇంటికి రాకుండా చెయ్యాలని అన్నయ్య పట్టుదల.

అమ్మ కేకవిని నేను కొంచెం వెనక్కి తగ్గాను. సడలించుకున్నాను నా పట్టుదలని కానీ. అన్నయ్య మాత్రం "దొంగముండా కుక్క" అని తిట్టాడు. "నీ రోజులు ముగిశాయిలే" అన్నాడు కసిగా.

ఇట్లాంటి సమయాల్లో తిట్లు తినే దాన్ని నేనే. ఇంతవరకూ కాఫీ కాచాను. నాన్నగారితో హెడ్మాస్టరుగారు మాట్లాడుతూంటే వింటూ ఆఫీస్‌గదిలో నుంచుండిపోయాను. పాలు కుక్కకి పెట్టినందుకు అమ్మ తిడుతుందేమోనని లోపల్లోపల భయం.

ఈ కుక్కబాధ మా ఒక్క ఇంటికే కాదు. మా కాలనీలో ఉన్న ఇళ్ళలో అందరూ దీని బాధ పడలేకుండా ఉన్నారు. ఆమధ్య ఓరెణ్ణెల్ల క్రితం సినిమాహాల్ ప్రొప్రయిటర్ భార్య వేణ్ణీళ్ళు సలసలా కాచిపోసేశారట! దాంతో దాని ఎడంపక్క కాలిపోయి



పుండయింది. ఆ పుండు మెల్లిగా ఎలాగో నెలా పదిహేనుదినాల తరువాత తగ్గింది. ఇప్పుడు ఆ మచ్చ కనబడుతూంది.

అమ్మ మళ్ళీ "చూలుతో ఉందిరా" అంది.

దానితో అన్నయ్య ఒక్కసారి తన అభిప్రాయాలన్నీ మార్చుకుని బాట్ బొగ్గుల బస్తావేపు విసిరేసి "పో!" అని విసుగ్గా అరిచి లోపలికి వెళ్ళిపోయాడు. అది పోవడానికి దారి ఇచ్చేసి నేను వెళ్ళిపోయాను. ఆ కుక్క పరుగుపరుగున నరకంలోని యమభటులని తప్పించుకున్నట్లు పారిపోయింది!

* * *


రెండు వారాల తరవాత కాలేజీనించి వచ్చేసరికి ఇంట్లో అమ్మలేదు. అన్నయ్యని అడిగితే "డాక్టర్‌గారి గరాజ్ దగ్గర ఉంది. కుక్క పిల్లల్ని కన్నది అక్కడే. ఉదయం నించీను." అంటూ విసుక్కున్నాడు.

పుస్తకాలు షెల్ఫ్‌లో ఉంచేసి చూడాలన్న కుతూహలంకొద్దీ వెళ్ళాను. చుట్టూ మూక ఉంది. వీధిలోని పిల్లలంతా అక్కడే గుమిగూడారు. మృణాళిని, శోభ, సత్య, అరుణ, బాలా త్రిపుర సుందరి ఆ వింత చూస్తున్నారు. పిల్లలన్నీ ముద్దుగా ఉన్నాయి. కళ్ళు మూసికొని ఉన్నాయి.

అలా నిద్రలో పడిఉన్నాయి. తల్లిమాత్రం రాజ్యాన్ని జయించిన గర్వంతో ఉంది. తన గొప్పతనాన్ని చూడడానికి ఈలోకం అంతా తన కాళ్ళదగ్గిరికి వచ్చారనే సంతోషంతో ఉంది. ఏవేవో తెచ్చిపెట్టినట్టున్నారు. రెండు పింగాణీప్లేట్లు ఎంగిలితో కనబడుతున్నాయి.

ఆడజాతి అవడంవల్ల కాబోలు ఆ సానుభూతిమాకు. దాని మాతృత్వవేదన అర్థమయినట్టుంది. చిన్నపిల్లలు తప్పించి మగవాళ్లు పెద్దవాళ్లు ఎవ్వరూ లేరక్కడ. సుమారు ఓ పదినిషాలు నించుని అమ్మనీ, కరుణనీ తీసుకొని వచ్చేశారు.

ఇంకా జనం అక్కడ మిగిలేఉన్నారు.





డాక్టరుగారి కుటుంబం ప్రస్తుతానికి అక్కడలేదు. ఆయన కారు కూడా లేదు. ఆయన ఒక్కరే ఉంటున్నారు. అందుచేత సరిపోయింది. ఆ ఇంటావిడ ఉంటే ఇంతమంది వచ్చేవారుకాదు. ఆమె అంటే కొందరికి పడదు. ఆమె హోదా చలాయిస్తుంది. గర్వం ఎక్కువ. ఎవరి బ్రతుకు వాళ్ళు బ్రతుకుతున్నారేకాని ఆమెను సేవించి బ్రతికే మనుషులు ఎవరూ లేరిక్కడ. అందుచేత ఆమెహోదా ఆమె దగ్గరే ఉంటుంది.

> **కుటుంబ వ్యవస్థలేని కుక్కల జీవితానికి కుటుంబవ్యవస్థ ఉండి సాంఘికనీతినియమాలను పాటించని హెడ్మాస్టరుగారి కుటుంబానికి నాకు భేదం కనిపించలేదు**

మూడు దినాలవరకూ ఆ కుక్క మీద ప్రత్యేకమైన అభిమానాన్ని కురిపించిన కాలనీ వాళ్ళంతా తరవాత అంత శ్రద్ధ తీసుకోలేదు. ఆ కుక్కే ఇళ్ళవద్దకి వెళ్ళి ఆకలికళ్ళతో చూసేది. నేను ఇంటి దగ్గర ఉన్నసమయంలో వస్తే ఏదో ఇంత పెట్టేదాన్ని. కాని అది ఒకటి రెండుసార్లు తప్పించి నా తీరికకు అందుబాటుగా రాలేదు. పైగా మా అన్నయ్య ఉన్నప్పుడు ఇలాంటి పనులు చెయ్యటానికి పడదు. "మీకు వేస్ట్ చెయ్యడం బాగా అలవాటయిపోయింది. ఒకసారి క్యూలో వెళ్ళి నుంచోండి తెలుస్తుంది." అని నొచ్చుకుంటాడు.

కరుణ అమ్మతో కుక్కపిల్లని తెచ్చి పెంచే ఆలోచన చేస్తున్నాడు. వాడు మా చిన్నతమ్ముడు. ఏడేళ్లు. మూడవ తరగతిలో ఉన్నాడు. వాడికోసమన్నా ఓ కుక్కపిల్లని తెచ్చి పెంచుకోవాలనుకుంటూంది అమ్మ. ఆ పిల్లల్లో గోధుమరంగుతో ఒకటి చురుకుగా ఉంది. మరో రెండు తెల్లవి. నల్ల మచ్చలతో ఒకటి. మరోటి పూర్తిగా నల్లగా ఉంది. తల్లిపాలు విడిచాక ఆ గోధుమరంగు పిల్లని తెచ్చి పెంచుకోవాలని అమ్మ నిశ్చయించుకుంది.

నేను అరు చదువుతున్న రోజుల్లో ఒక్కపిల్ల ఉండేది. నాన్నగారి ఆంగ్లో ఇండియన్ ఫ్రెండ్ ఇచ్చారు. అల్సేషియన్, అమ్మ 'సురేంద్ర' అని పేరు పెట్టింది. అది ఇంట్లో అందరికీ ఒక ఆట వస్తువుగా ఎంత ఆహ్లాదాన్ని కలిగించేదో! ఆ జ్ఞాపకాలు ఇప్పుడు వేదన కలిగిస్తున్నాయి. సురేంద్ర అకస్మాత్తుగా జ్వరంతో ఒక్కరోజులో చచ్చిపోతే అమ్మ కోలుకోవటానికి ఆరునెలలు పట్టింది. దానితో నాన్నగారికి కుక్కల్ని పెంచడం మీద ఉన్న వ్యామోహం అంతా చచ్చిపో




యింది. కావాలనుకుంటే ఇంకా మంచి జాతి కుక్కలు దొరికేవి కాని తెచ్చి అమ్మ మనసు బాధించడం యిష్టంలేక పోయింది.

మళ్ళీ ఇప్పుడు ఈ కుక్కపిల్లకోసం-----

ఓ సాయింత్రం వంటపని అంతా పూర్తిచేసుకుని జాకెట్ క్లాత్ శకుంతలాబాయిగారికి కుట్టుకి ఇచ్చి రావాలని వెళుతుండగా ఆ గరాజ్ లో చిన్న పిల్లల గొంతులు వినిపించాయి. అంతా తొమ్మిది పదేళ్ల లోపల వాళ్ళే. హెడ్మాష్టరుగారమ్మాయి, లెక్చరర్ గారి మేనల్లుడు, సినిమా ప్రొప్రయిటర్ కొడుకూ - మరీ చిన్నపిల్లలు. అందంగా, ఆరోగ్యంగా, వికసించిన చూపులతో, లలితమైన ఆలోచనలతో వినోదిస్తున్నారు.

ఆరోజు నాకు బాగా గుర్తుండిపోయింది. తల్లి శరీరం మీద గంతులేస్తూ ఆ పిల్లలు పాలుతాగుతున్నాయి.

ఆ పిల్లలను ఆకర్షించిన సత్యం అక్కడ ఏమి ఉందో నాకు తెలుసు.

అదేరాత్రి

సుమారు తొమ్మిది గంటలకు హెడ్మాష్టరుగారిని ఎరెస్ట్ చేశారు. కాలనీ అంతా ఆశ్చర్యపోయింది. పాపం, ఆయనకు గంపెడు సంతానం. ఆయన తప్పించి వేరే ఆధారం లేని కుటుంబం. పెద్దపిల్లలు - పదకొండూ, తొమ్మిదీ, ఎనిమిదీ, ఏడూ -- చదువుకుంటున్నారు. చిన్న పిల్లలు నాలుగూ, మూడూ, ఒకటీ తరగతుల్లో ఉన్నారు. మూడేళ్ళ చిన్నమ్మాయి. ఆ ఇంట్లో ఆయన మరదలు ఆత్మహత్య చేసుకుని ఇంకా నెలదినాలు కాలేదు. ఈరోజు మళ్ళీ ఈ విపత్తు ఎదురయింది. చాలా మంచి వాడు. సున్నితమయిన హృదయం అయనది. దైవ సంబంధమైన సంస్థలలో అయనకు ఉన్నత గౌరవ పదవులున్నాయి. సిటీలో మతసంబంధమూ, భక్తి సంబంధమూ అయిన కార్యక్రమాలలో ఆయన పేరు పేపర్లలో పెద్ద అక్షరాలలో కనబడుతుంది. స్కూల్లో మంచిపేరు పొందాడు. ఎప్పుడు ఉపన్యాస మిచ్చినా గీతనించీ, వేదాలనించీ, హోలీ బైబిల్ నించీ, ఖురానే షరీఫ్‌నించీ ఎన్నెన్నో సూక్తులు గుప్పిస్తారాయన. వాళ్ళింట్లో ఏడాదికి రెండు మూడు వ్రతాలు జరుగుతాయి. దేశంలోని పుణ్యతీర్థాలన్నీ తిరిగారు. రోజుకొక్క సాధువుకన్నా భోజనం పెట్టడం ఆ ఇంట్లో అలవాటు. అట్లా 'రామా కృష్ణా' అనుకునే దైవభీతిగల ఆబ్రాహ్మడు ఏం చేశాడా అని అందరూ ఆశ్చర్యపోయారు.

ఆ రెండో రోజు-----

కథ అంతా స్పష్టంగా తెలిసింది. ఎవ్వరూ నమ్మలేని విధంగా ఉంది. నెల దినాల క్రితం నాటి మరదలు ఆత్మహత్యకీ, ఈనిర్బంధానికీ సంబంధం ఉందనీ, ఆమె ఆత్మహత్య చేసుకోలేదనీ, ఈయన చంపేశాడనీ కొన్ని బలమైన ఆధారాలు దొరికాయట! శవపరీక్ష చేసిన అధికారుల్లో లంచం తిన్న ఆచూకీలు తెలిశాయట! దానితో చాలా పెద్ద కల్లోలం రేగింది కాలనీ అంతటా.

ఆర్రాత్రి అమ్మా, నాన్నగారూ, అన్నయ్యా ఆవిషయాలు మాట్లాడుకుంటూండగా విన్నాను. కాలేజీలో ఆ హెడ్మాష్టరును ఎరగని విద్యార్థులు లేరంటేనే మంచిది.

ఆమాటలన్నీ అయిపోయిన తరవాత, ఏమర్థమయిందో, ఏఊహల్లో ఉన్నాడో ఏమిటో కరుణ "అమ్మా, ఆ కుక్కపిల్లల నాన్న ఏడమ్మా?" అని అడిగాడు. అమ్మ వినిపించుకోనట్టు తన స్వంత పనుల్లో మునిగిపోయింది.

వాడి ప్రశ్న ప్రశ్నగానే ఉండిపోయింది.

కుక్కల్లోనూ, పశువుల్లోనూ కుటుంబ వ్యవస్థ లేదనీ, మనుషుల్లోనే ఈతల్లీ, తండ్రీ, అక్కా, అన్నా, తమ్ముడూ, చెల్లీ అన్న సంబంధాలున్నాయనీ వాడికి అర్థమయ్యేట్టు ఎట్లా చెప్పడమో తెలీక ఊరుకున్నాను.

కుక్కపిల్లలని -- తల్లిపాలు విడవకుండానే -- అందరూ ఎత్తుకుపోయారు. మేము తీసుకురావాలనుకున్న గోధుమరంగు కుక్కపిల్లని ప్రెస్ మేనేజర్ రాజు తీసుకుపోయాడు. తతిమ్మా పిల్లలు నచ్చలేదు. పైగా లేవు కూడా

ఇంట్లో కుక్కపిల్ల లేనందుకు అందరికీ ఉన్న గొప్ప ఆనందం తనకు లేనట్టుగా కరుణ బాధపడిపోతున్నాడు. కుక్కపిల్ల సంపాదన కోసం అహోరాత్రాలూ ఊహిస్తున్నాడు. కుక్కపిల్లతో ఆడుకుంటున్న ముచ్చట్లు మిత్రులవద్దనించి వింటున్నాడేమో, మరీ ఉబలాటపడుతున్నాడు.

వాడి బాధ పడలేక అమ్మ "అవి మంచి జాతివి కావురా, వాటి గోళ్ళు లెక్కబెట్టామకదా, పందొమ్మిదీ పద్దెనిమిదీ ఉన్నాయి. ఇరవై ఉంటేనే కాని మంచి

దికాదు. చెడ్డవయితే వీధుల్లో వాళ్లని కరిచి చాలా తగాదాలు తెస్తాయి. మంచి కుక్కపిల్లని తెచ్చుకుందాంలే" అని ఓదార్చింది. వాడికేమయిందో ఏమిటో అప్పటినుంచి మరి కుక్కపిల్ల మాట ఎత్తలేదు.

సరిగ్గా ఆరోజుల్లోనే హెడ్మాస్టరుగారి కుటుంబం ఆ ఇల్లు ఖాళీ చేసి పాతటౌన్‌లోని ఓ చవకబారు ఇంట్లో దిగారు. ఆ పిల్లలూ పెద్దవాళ్లూ రోడ్ల మీద అక్కడక్కడ కనిపిస్తున్నారు. వాళ్ళల్లో ఎంతో మార్పు కనబడింది. దీనంగా మురికిగా ఉన్నారు.

ఈ సంగతి అమ్మతో చెబితే---


"తండ్రి చేసిన తప్పుకి పిల్లలకీ, ఆ తల్లికీ శిక్ష" అని అమ్మ విచారించింది.

హెడ్మాస్టరు ఖాళీచేసిన ఇంట్లో చక్రవర్తి అనే ఓ బెంగాలీ ఆయన ఉంటున్నాడిపుడు. ఆయనకి స్టేషన్ రోడ్‌లో పింగాణీ సామానుల షాప్ ఉందిట!

ప్రెస్ మేనేజర్ రాజుగారి చిన్నమ్మాయి మృణాళిని పుట్టినరోజు పండుగకు అమ్మ వెళ్ళాలని తయారవుతూంది. ఆ రోజు కాలేజీలో అమెరికన్ పీస్‌కోర్ మెంబర్ ఉపన్యాసం ఉండడం మూలాన మధ్యాహ్నం క్లాసులు లేవు. తొందరగా ఇంటికి వచ్చేసరికి అమ్మ తనతో రమ్మని పిలిచింది.

రాజుగారింట్లో మేం తెచ్చుకోవాలనుకున్న గోధుమరంగు కుక్కపిల్ల కొంచెం పెద్దదయి అధికారం చెలాయిస్తుంది. వచ్చిన కొత్తవాళ్ళని చూసి మొరగడం, ఇంట్లో వాళ్ళు వారిస్తే, గమ్మున్ని ఊరుకోవడం అలవడ్డాయి. రాజుగారు ఆకుక్కని రౌడీని చెయ్యాలనుకున్నారని వాళ్ళావిడ నవ్వుతూ చెప్పారు. భార్య మాట విని రాజుగారు "పదిమంది రౌడీలకంటె ఒక కుక్క మేలు" అని చెప్పారు. అంతే కాకుండా ఈరోజుల్లో, ఇలాంటి సిటీల్లో కుక్కలు తప్పకుండా అవసరం అన్నారు.

ఆయన కుక్కపిల్ల గొప్పతనాన్ని చెప్పుకున్నారు. వాళ్ళ ఇంటి కాంపౌండ్‌లోకి




ఏకుక్కా (మనుషులు అని కూడా) రాదట! అంత గొప్ప శిక్షణ ఇచ్చారట! పోలీసు కుక్కల కంటె చురుకయిందని పొగిడారు.

అది మేం పెంచుకోవాలనుకొన్న కుక్క!

అమ్మ పెంచితే దాన్ని మనుషులను చూసి భయపడేదాన్నిగా, పిల్లిని చూసి ఇంట్లో దాక్కునేదాన్నిగా చూసేది. పిరికితనం నూరిపోసేది. ఏమంటే 'శాంతిరా' అనేది అన్నయ్యతో నా ఊహకి నాకే నవ్వువచ్చి లోలోపల నవ్వుకున్నాను.

ఆరోజే రాజుగారు ఢిల్లీలో గవర్నమెంట్ ప్రెస్‌లో దేనిలోనో ప్రయత్నం చేస్తున్నారనీ, వాళ్ళ అన్నయ్య అక్కడ ఉన్నారనీ, ఆ ప్రయత్నాలు ఫలిస్తే రెండు మూడు మాసాల్లో పోవచ్చనీ తెలిసింది. ఆమాటే వాళ్ళు గొప్పగా చెప్పుకున్నారు. "మేం ఢిల్లీ పోతున్నాం" అన్న ధోరణిలో.

అక్కణ్ణించి వచ్చేస్తున్నప్పుడు మునిసిపాలిటీ కుక్కల వాన్ వాళ్ళు ఒక మగకుక్కమీదికి తాడుముడి విసిరిబిగించి పట్టుకుని వాన్‌లోని గజాల బోనులో పడవేసి తీసుకుపోవడం చూశాము.

ఇంటికి వచ్చేసరికి ఆతల్లికుక్క దొంగల్లే వెతుకుతూంది. తలుపులన్నీ మూసేయటం వల్ల ఏమీ దొరకలేదు పాపం!

తరవాత కొద్ది క్షణాలలో మంచం మీద కూర్చున్న అమ్మకళ్లనిండా నీళ్ళు.

అమ్మ కన్నీరు చూసి నేను మాటాడలేక ఏడ్చాను. అమ్మకి సురేంద్ర గుర్తుకు వచ్చిందో ఏమో అనుకున్నాను.

కొన్నాళ్ళ తరువాత అమ్మే చెప్పింది మాటల సందర్భాన, ఆ రోజు కుక్కల వాన్ వాళ్ళు తీసుకు వెళ్ళిన కుక్క - అంతకు ముందు ప్రెస్‌మేనేజర్ రాజుగారు పెంచిన కుక్కేనట! అది వీధుల్లో తిరిగి ఎవరినో కరవటంతో, తగువుకు వస్తారని బెల్ట్ తీసి విడిచి పెట్టేశారట! అట్లా వీధుల్లో సంవత్సరంనించీ తిరుగుతూందిట! ఆ కుక్కవల్ల ఈ పిల్లలు కలిగాయట! పాపం, ఆతల్లి కుక్కకి తెలీదు గదా!

అమ్మ, కుక్కల్లో లేనిపోని అనురాగాలున్నాయనుకుని కుటుంబ వ్యవస్థ కల్పించి, ఆవాన్‌లో తీసుకుపోయిన కుక్కనేమో భర్తగా భావించి, దాని బాధ ఊహించుకొని బాధపడుతుంది.

ఈ కుక్కల కథ మనుషుల కథలాగే ఉంది. దానిలో నాకు ఆసక్తి కూడా కలిగింది.

రాజుగారి యీ కుక్కపిల్లను కూడా అట్లాగే చేస్తారేమో!

"అడిగి తీసుకుందామా అమ్మా?" అన్నాను.

"అట్లా ఇవ్వడాయన" అంది అమ్మ.

మేము ఒక్కప్పుడు దాన్ని పెంచు కుంటే బావుండును అనుకోవడంవల్ల, ఈకథ వినటంవల్ల ఆకుక్కపిల్లమీద మరింత జాలి తోకూడిన అభిమానం కలిగింది.

హెడ్మాస్టరు గారు ఖాళీచేసిన ఇంట్లో ఉంటున్న చక్రవర్తిగారితో రాజుగారికి దోస్తీ బాగా కుదిరింది. రాజుగారు చిన్ననాడు ఏడెనిమిదేళ్ళు ఖరగ్‌పూర్‌లో ఉన్నారట! బెంగాలీ వచ్చుట! దాంతో వాళ్ళ పరిచయం సన్నిహిత మయినట్టుంది.

అనుకున్నట్టుగానే రాజుగారికి ఢిల్లీలో ఉద్యోగం వచ్చింది.

మళ్ళీ అమ్మతో చెప్పాను. ఆ కుక్కపిల్లని అడిగి తెచ్చుకుంటే బావుంటుందని.

"వద్దులేవే. బాగా కరవడం నేర్పించారు. ఇరుగు పొరుగులతో ఇంకపడలేం" అంది అమ్మ.

నేను ఊహిస్తున్నట్లుగానే వెళ్ళిపోతూ వెళ్ళిపోతూ ఆకుక్కపిల్లని చక్రవర్తిగారికిచ్చి వెళ్ళిపోయాడాయన. ఆకుక్కపిల్ల మాత్రం వారందినాలు బెంగ పెట్టుకుని ఒకటే ఏడుపు ఏడిచింది.

* * *

సుమారు ఆరుమాసాల తరవాత ఒక సాయంత్రం అన్నయ్యా, నేను ఒక ఇంగ్లీషు మేట్నీనించి వస్తున్నాము.

రోడ్డు పక్కగా తల్లికుక్క నిద్రపోతున్నట్లుగా కనపడింది.

ఇంటికి వచ్చిన తరువాత అమ్మ ఎర్రటి కళ్ళు కనిపించాయి. 'ఏమిటె' అని అడగ్గా కరుణ చెప్పాడు. ఆతల్లి కుక్కని చక్రవర్తి వాళ్ళ కుక్కచేత కరిపించారనీ, పాలుతాగేసిందని చక్రవర్తి కొట్టాడనీ, తరువాత ఆదెబ్బతో గిలగిల తన్నుకుని మొరిగి మొరిగి ప్రాణాలు వదిలేసిందనీను.

ఎంత విషాదకరమైన, దీనమైన బ్రతుకు కుక్కలది?

అమ్మకు ఆ కుక్కల కుటుంబం అంతా పరిచయం. అవి తనకి సంబంధించిన మనుషులయినట్టు వాటిలో కుటుంబ వ్యవస్థని కల్పించి బాధపడుతుంది. కుక్కల వాన్‌లోని మగకుక్క భర్త అయినట్టు, ఆ తల్లికుక్క భార్య అయినట్టు, చక్కవర్తిగారి కుక్క కొడుకు అయినట్టు, కొడుకే తల్లిని కరిచి చంపినట్టు ఇదీ అమ్మ బాధ!

కుటుంబ వ్యవస్థలేని కుక్కల జీవితానికీ - కుటుంబ వ్యవస్థ ఉండి సాంఘిక నీతి నియమాలను పాటించని హెడ్మాస్టరు గారి కుటుంబానికీ నాకు బేధం కనిపించ లేదు..

చక్రవర్తిగారి కుక్కకి తెలీదా, తను. కరచినది కన్నతల్లినే అని?

తెలీకపోవచ్చు.

మనిషికి తెలిసిందా ఏమిటి, జీవితం మీద గంపెడాశతో యౌవనంలో ఉన్న మరదలని?—

**ఈ కథ ఆంధ్రప్రభ వారపత్రికలో 25-10-1967 సంచికలో అచ్చయింది.**


## గౌతమ్ పబ్లిక్ స్కూలు

**జమ్మిచెట్టు సెంటర్, మొగల్ రాజపురం**

**విజయవాడ-10**

బోధనా తరగతులు

అడ్మిషన్లు ఏప్రిల్ నెలలో ప్రారంభం


6, 7, 8, 9, 10 తరగతులు (తెమీ)
6, 7, 8, 9, 10 తరగతులు (ఇమీ)

1993-94వ సంవత్సరం 10వ తరగతి క్లాసులు "మే" నెలలో ప్రారంభమగును


* ప్రతిరోజు "5" గంటలు స్టడీ క్లాసులు (అదనపు ఫీజు లేకుండా)
* ఏ రోజు వర్కు ఆ రోజు పూర్తి చేయించుట మా ప్రత్యేకత

కరస్పాండెంట్
CH. సాంబశివరావు
B.Sc., B.Ed. (Science)


ప్రిన్సిపాల్
V. నందివర్ధనరావు
B.Sc., B.Ed.



మగువల మనసు మెచ్చే
చీరెలు!
బి.కె.
శారద
కరిష్మా
బెంగాల్‌కాటన్
మరియు
ఫ్యాన్సీ చీరెలు.
శ్రీ శారి టెక్స్‌టైల్స్ &
పరమేశ్వరి టెక్స్‌టైల్స్
షాపు నెం:145, వస్త్రలత, విజయవాడ-1
ఫోన్స్: షాపు:64312 రెసిడెన్స్:67300
BACHI


Best compliments from
SHAKTI
ENTERPRISES
M.V.R. MURTY
SURYARAOPET
VIJAYAWADA-2
★ BACHI

సన్నపురెడ్డి వెంకటరామిరెడ్డి



దశాబ్ధాలు గడిచే కొద్దీ రాజకీయ, వైజ్ఞానిక, సామాజిక రంగాలన్నింటి పరివర్తనలో అనూహ్యమైన మార్పులు చోటు చేసుకుంటాయి. ఈ మార్పులన్నీ మనిషి జీవగతిపై ఆలోచనా రీతిపై ప్రభావం చూపిస్తూనే ఉంటాయి.

సమాజంలో, మానవ జీవితంలో వచ్చిన మార్పులే రచయితల భావసరళిని, ఆలోచనా శక్తిని ప్రభావితం చేస్తాయి. తత్ఫలితంగా రచయిత ఎన్నుకొనే ఇతివృత్తం మారుతుంది. సమస్యల స్వరూపం మారుతుంది. రచనా సంవిధానం మారుతుంది. ఏది మారినా మౌలికమైన సాహిత్యపు విలువలు, జీవితపు విలువలు మారవు. మారని ఈ విలువలున్న కథైనా, నవలైనా మరే ఇతర రచనైనా అది ఈతరం రచయిత రచించినదైనాగానీ సాహిత్యాభిమానుల ఆదరణను చూరగొంటుంది. కాలాతీతమైన విలువల్ని ఆవిష్కరిస్తుంది. అందులో సందేహం లేదు.

ఈ విలువల్ని ఎత్తిచూపే ప్రయత్నంలో భాగంగా ఈనాటి కథకుల విలువైన రచనల్ని ఆహ్వానం మీకు అందిస్తోంది.



# అమ్మనే...

మారాం చేస్తోన్న తమ్ముణ్ణి స్కూల్ వద్దకు వెంటబెట్టుకొచ్చింది తొలిసారిగా ఆమె. తుమ్మెద రెక్కల్లాంటి కనురెప్పల్ని పైకెత్తి నాకేసి ఓసారి చూసి తమ్ముణ్ణి అప్పగించి వెళ్ళింది.

ఆమె వెళ్ళింది గాని ఆమె రూపం నా కళ్ళ గుమ్మంలో చాలాసేపు అలాగే నిల్చుండిపోయింది. ఇన్నిరోజులుగా స్కూల్‌కు వస్తున్నా నాకేనాడూ కన్పించలేదామె. రాగిచేలో ఏపుగా పెరిగి నిండుగా పూసిన ఆవాలమండలాగుంది.

మళ్ళీ మళ్ళీ చూడాలనిపించే అందం ఆమెది.

తర్వాత పదిరోజులగ్గాని ఆమెను చూసే అవకాశం కలుగలేదు.

ఆమె తమ్ముడు సుధాకర్ స్కూల్‌కి రాలేదు ఆరోజు. అంతకు ముందురోజు కూడా రాలేదు. పిల్లజవాన్లను పంపాను. ఉత్తచేతుల్తో తిరిగొచ్చారు వాళ్ళు. అర్ధగంట తర్వాత ఆమె వెంటబెట్టుకొచ్చింది.

"నిన్న మిరపపండ్ల కల్లంకాడ కావిలున్నేడు సార్. ఈ రోజు నువ్వు కొడ్తావని రాలే. కొట్టగాకు సార్!" అందామె నవ్వు మొహాన్ని క్షణం నాకేసి తిప్పి తిరిగి వాడికేసి వంచుకొంటూ.

"బడికి ఎగ్గొట్టించింది కాకుండా మళ్ళీ మామీద అపనిందలా?" అన్నాను నేను నవ్వుతూ.

ఆమె చూపుల్ని నాకేసి ఎత్తింది భారంగా "ఏం జెయ్యాలసార్! అందరం మిరపగాయలు కొయ్యను బోవాల్సొచ్చె. వాడెకాడ కావిలుండాల గదా ఎవరోకరు. నోటికాడికొచ్చిన పంటయిపోయె."

"మరి యీరోజు?"

"ఏదాక అగసాట్లు బడ్తం సార్!" అంటూ వెళ్ళిందామె.

తర్వాత చాలాసార్లు స్కూల్ వద్ద కొచ్చిందామె. సుభద్రగా పరిచయం పెంచుకొంది. మాయిద్దరి మధ్య చనువు అధికమైంది.

మా హెడ్ టీచర్ రెణ్నెల్లు శెలవుబెట్టాడు. ఆయన భార్యకు గొంతుకింద గడ్డలేచి కాన్సర్‌గా అనుమానమొచ్చి ఆపరేషన్ చేయాల్సిన పరిస్థితి వచ్చిందట. శెలవుపెట్టి కూడా పదిహేను రోజులు దాటింది. ఒక్కణ్నే అవటం వల్ల సుభద్ర రాకపోకలకు చాలా ఫ్రీగా వుంది.

ఆమెతో మాట్లాడుతున్నంతసేపు గెట్టుమీద నిల్చుని పచ్చని పైరుమీది గాలితో ఒళ్ళంతా గిలిగింతలు పెట్టించుకున్నట్లుంటుంది. నీటిపంపు వద్ద నిల్చుని అందులోంచి దూకే నీళ్ళ గలగలలు వింటూ, శరీరాన్ని తాకే నీటి తుంపర్ల స్పర్శాసుఖాన్ని అనుభవిస్తున్నట్లే వుంటుంది.

మావూరి చేలల్లోకి చాలాసార్లు కూలికి కూడా వచ్చిందట.

మా యిల్లు కూడా తెలుసట.

"మీరు శెనక్కాయ ఎయ్యలేదా సార్?" అడిగింది.

"ఎవరు చేస్తారు సేద్యం? భూములన్నీ కోరుకు గుత్తకు ఇచ్చేశాం" చెప్పాను.

"ప్చ్.. యేసుంటే బాగుండు"

"ఏం?"

"కూలికొచ్చేదాన్ని గదా!" అంది నవ్వుతూ.

"నాక్కూడా అన్పిస్తోందిప్పుడు స్వంతంగా సాగుచేయించి వుంటే బావుండేదని. వచ్చే యేడాదికయినా స్వంతంగా రెండెకరాలు చెనక్కాయ వేస్తా" చెప్పాను.

"ఎందుకూ?"

"నిన్ను కూలికి రప్పించుకొనేందుకు"

ఫక్కున నవ్విందామె.

ఈ మధ్యకాలంలో స్కూల్ వద్దకి సుభద్ర రాకపోకలు ఎక్కువైనాయి.

ఆమె వచ్చినపుడంతా మొహం మాడ్చుకొనే ఓ ఐదవతరగతి అమ్మాయి ఒకనాడు నావద్దకొచ్చి రహస్యంగా అంది "సార్! ఆమెతో మాట్లాడొద్దు"

"ఎందుకని?" అడిగాను ఆశ్చర్యంగా.

"మాట్లాడొద్దు. అంతే." అంది పెద్దముత్తయిదువలా.

"ఎందుకో చెప్పు" అడిగాను మళ్ళీ.

ఆ పిల్ల తనతోటి ఆడపిల్లల వద్ద కెళ్ళింది. "సెప్పేనామ్మేయ్?" అంటూ అడిగింది.

"ఏయ్ కూహో. అట్టాంటియి ఎట్ట జెపుతవే?" అంటూ కుచ్చెల్లు పట్టి లాగారు వాళ్ళు.

"ఏయ్ పద్మా! ఇలారా విషయమేంటో చెప్పు" అన్నాను ఆ పిల్లను పిల్చి.

"మొగోళ్ళకు సెప్పగూడదులే సార్!" అంటూ వెళ్ళికూచుందా పిల్ల.

"హతవిధీ!" అంటూ తలపట్టుక్కూచుండిపోయాను.

మళ్ళీరోజు సుభద్ర వచ్చి మాట్లాడి వెళ్ళింతర్వాత "యీమెకేమీ పన్లేదేమో రోజూ వస్తది" అంది పద్మావతి మూతి వంకర్లు తిప్పుతూ

సుభద్ర బళ్లోకి వస్తే చాలు ముట్టుకొంటే ముడుచుకుపోయే అత్తపత్తి మొక్కే అవుతుంది పద్మ.

"నువ్వు మాట్లాడొద్దుసార్!" అంది నావద్దకొచ్చి గోముగా.

"కారణం చెప్పు" అన్నాను.

ఆ పిల్ల అటుఇటు చూసి, కొద్దిసేపు ఆలోచించి తర్వాత నా చెవిలో గుసగుసలాడింది "ఆమె అమ్మ మంచిదిగాదు. రాకాసి ముండ."

"ఓస్! అంతేనా?" అన్నట్లుగా చూశాను. "నేను మాట్లాడేది. వాళ్ళ

మ్మతో కాదుగదా!" అన్నాను.

"నీకెలా చెప్పాలబ్బా?" అన్నట్లుగా మొహంపెట్టింది.

"ఆమె కూడా మంచిదికాదు" అంది.

'ఏం జేసింది?"

"అదంతా చెప్పను. మంచిదికాదు. అంతే" అంటూ వెళ్ళి కూచుంది

తర్వాత కొద్దిసేపటికే వాకామె వచ్చింది. చింపిరి జుట్టుతో, నోటినిండా వక్కాకుతో ఎండిన రేగుకంప మండలా గుంది.

రావటంతోటే పెంకులు పగిలినట్లు మాట్లాడింది

"మా పిల్లోడు బడికొచ్చాండడాగా సారూ? అంటూ అడిగింది.

నేను పిల్లల వైపు చూశాను

'ఎవరన్నట్లుగా

లేచి నిల్చున్నాడు సుధాకర్

"ఆ రోజూ వస్తున్నాడమ్మా!" చెప్పాను

"యాడొచ్చాండు. వాల్లక్క తోకమ్మటి నారాయణా అంటూ తోడు రావాల" అంటూ తుపుక్కున వూసింది బడిముందే

"అల్లా అలవాటు చేసింది మరి"

"వాడంటే ఆయమ్మకి బో(ప్రేమలే సారూ! శానా తెలివిగల్ది. నువు శానా మంచోనివని సెబుతాంటది. బాగా పలకరిస్సవంట. పిల్లోల్లకు బాగా సదువు సెబుతావంట "

నేను నవ్వుతూ మౌనంగా వుండిపోయాను

"వస్తాసారూ!" అంటూ వెళ్లిందామె.

లేచి బైటకొచ్చి చూశాను. ఆకుల మీద అగ్గితెగులు మచ్చల్లా అసహ్యంగా బడి ముంగిట్లో వక్కాకు మరకలు.

నాతో కొద్దిసేపయినా మాట్లాడి వెళ్లటం సుభద్ర దినచర్యలో భాగమైంది.

మా వూరికి ఇక్కడికి రెండు కిలోమీటర్ల దూరమే కావటం వల్ల రోజూ సైకిల్ లో వస్తుంటాను. మధ్యాహ్నం అన్నానికి కూడా ఇంటికెళ్లొస్తుంటాను.

ఒక రోజు సుభద్ర అంది "మద్దేన్నం ఎండకు ఎండుతా పోయిరాకుంటే యింత బువ్వ దెచ్చుకొంటేం?" అని

"ఎంత దూరముందని మావూరికి ఇరవై నిమిషాల ప్రయాణం"

"ఎండకు ఏమంత ఖర్మ? "

ఆలోచించాను.

మళ్లీ రోజు ఆమె వచ్చినపుడు చెప్పాను "నువ్వు చదువు నేర్చుకొంటానంటే నేను అన్నం తెచ్చుకొంటా"

"నేనా?ఇప్పుడా!" ఆశ్చర్యంగా ముక్కుమీద వేలేసుకొంది.

"అవును" దృఢంగా చెప్పాను.

"నాకెందుకులే సార్! సదువు " అంది

"నాకు మాత్రం మధ్యాహ్నపు సుఖమెందుకు? ఎండలో మాడితేనే బావుంటుందిగా!"

కొద్దిసేపు మౌనంగా నిల్చుంది–

మొక్కజొన్న కంకిలా.

తర్వాత అంది "సరేసార్!"

మళ్లీ రోజునుంచి బళ్లోకి వచ్చినపుడంతా పలక తీసికొంటోంది.

పనికెళ్లని రోజు మధ్యాహ్నం గంటసేపు నా ఎదుటే గడుపుతుంది. అక్షరాలు దిద్దుతుంది. ముచ్చటగా పలుకుతుంది. రావని మొండికేసినపుడు బెత్తం చూపితే భయం అభినయిస్తుంది.

ఏకోణాన్నించి చూసినా మెండుగా పెరిగి నిండుగా పూసిన కందిచెట్టులా వుంటుంది.

ఏదో జోకు మా మధ్య పేలి పగిలిన కడలికెరటాల్లా మేము నవ్వుకొంటోన్న రెండు మధ్యాహ్నాలు గుమ్మంలోకి వచ్చి తొంగి చూసి వెళ్ళింది ఆమె అమ్మ.

ఒకనాడంది "సారూ! నీకిద్దరూ ఆడపిల్లోల్లేనంటనే" అని.

"అవునమ్మా!"

"ఇంగేంపుడ్తా రబ్బా మొగపిల్లోల్లు?" అంది చింపిరి జుత్తులోకి వేళ్ళుజొనిపి గీరుతూ.

"మీ ఆడవాళ్లే అట్లంటే ఎట్లమ్మా?" అన్నాను.

"ఆడోల్లమయిందాన్నే అనేది. మాకట్టాలు మాకు దెలుస్తయ్. మీకేం దెలుస్తయ్?"

"మనచేతుల్లో లేదుగదా ఆడమగని పుట్టించటం."

"మల్లా పెండ్లిజేసుకో. మొగపిల్లోడు పుడ్తడు" అంటూ కిసుక్కున నవ్వి తుపుక్కున వూసి వెళ్ళిపోయిందామె.

"సార్! సార్! సుభద్ర గబ్బుది. వాళ్ళమ్మ అంతకన్నా గబ్బుది. వాల్లతో మాట్లాడగాకు సార్" షద్మ నస.

మళ్ళీరోజు అన్నం తెచ్చుకోలేదు.

మధ్యాహ్నం ఇంటికెళ్ళాను. అన్నం తిని తిరిగి వస్తోంటే మా చేలకు ఇవతలగా జ్యోతివాగు జేడెల్లోంచి "సార్" అంటూ చిన్నకేక విన్పించింది. సైకిల్ నిలుపకుండానే వెనక్కి తిరిగి చూశాను. ఎవరూ కన్పించలేదు. వెళ్ళబోతున్నంతలో మళ్లీ అదేకేక "సార్!" అంటూ.

బ్రేకులు వేశాను. సైకిల్ రొదలో ఆ కంఠం స్పష్టంగా గుర్తుకు రాకున్నా అనుమానమొస్తోంది. సైకిల్ దిగి స్టాండువేసి అటుకేసి చూశాను.

జేడెల్లోంచి నడిచొస్తోంది సుభద్ర - ఎండదెబ్బకు సోలిపోతూ నెత్తిన కొమ్ముల భారంతో మెల్లిగా అడుగువేసే జింకలా.

వగరుస్తూ సైకిల్ వద్దకొచ్చింది.

"చేలో అల్పందకాయలుంటే కోసుకొస్తాండ" అంటూ తలమీది గంపను కిందదించింది. దోరగా ముదిరి పసుపుప

చ్చగావున్న కాయల్ని ఏరి నా చేతబెట్టింది.

వాటిని వొళ్ళుకు తింటుంటే అడిగింది "బువ్వదెచ్చుకోలేదేం సార్?" అని.

"తెచ్చుకొని వుంటే ఇక్కడ అల్సం దకాయలు తినే ప్రాప్తం ఉండేది కాదు గదా!" అన్నాను నవ్వుతూ. "అవునూ! ఇవి సంక్రాంతి పడలకా?"

"ఆ..."

"దోసకాయల్లేవా చేలో?"

"లేవు. పెసరగాయలుండయ్' చెప్పింది.

"సరే. ఇక నేనొస్తా. బడి టైమైంది" చెప్పాను.

"సార్ సార్. ఒకమాట"

"ఏమిటి?"

"కాదననంటే అడుగుతా" నా కళ్ళల్లోకి చూస్తూ అంది.

ఆమె చూపుల్లో చూపుల్ని క్షణ కాలం నిలిపి తర్వాత వంక జేడెలకేసి అలా అలా తిప్పి తిరిగి ఆమె కళ్ళల్లోకే గుచ్చుతూ "సరే" అన్నాను.

కొద్దిసేపు తటపటాయించింది ఆమె. తలొంచుకొని నేలను కాలితో ెరుతూ నిల్చుంది. హృదయాన్ని కమ్మిన ిగ్గు నీడలు ఆమె బుగ్గలదాకా పాకాయి. వేరుకందిన చెమ్మ ఆకుల ఉపరితలానికి పాకినట్లు.

తలెత్తి "ఎందుకులే సార్! నువ్వుపో. " అంది - గంప నెత్తికెత్తుకొనేందుకు ప్రయత్నిస్తూ.

"మీ ఆడోళ్లతో వచ్చే యిబ్బందంతా యిదే." అన్నాను తలపట్టుకొంటూ.

"కాదంటే ఏడుస్తారు. సులభంగా అంగీకరిస్తే బెట్టు చేస్తారు. బంగపడి, బతిమాలించుకొని బలవంతంగా వొప్పుకొంటేనే మీకు రుచి." అన్నాను చిరుకోపంతో.

"అడగాలంటే సిగ్గుగా వుందిసార్" అంది.

"పర్వాలేదు. అడుగు."

కొద్ది క్షణాలు తర్వాత సిగ్గు దిగమింగింది.

"నాకు ...... నాకు సైకిల్ ఎనక కూచోవాలనుంది" అంది.

ఫక్కున నవ్వాను నేను. "దీనికింత సిగ్గా?" అన్నాను.

తర్వాత అర్థమైంది అదెంత బరువైన కోరికో.

ఎవరైనా చూస్తే ఎన్ని అపోహలకు దారితీస్తుందని!

దారెంట చాలా దూరం పారజూశాను.

ఎవరూ కన్పించలేదు.

సైకిల్ ఎక్కి కింద కాలూని "ఎక్కు" అన్నాను.

మెల్లగా వెనక క్యారియర్ మీద కూచుంది సుభద్ర. గంప కాళ్ళమీద పెట్టుకొంది. ఒకచేత నాభుజం గట్టిగా పట్టుకొంది.

సైకిల్ ముందుకు దూకించాను. చిరకాల వాంఛ తీర్చుకొంటోన్న ఆమె హృదయ స్పందనల్ని వూహిస్తూ తొక్కుతున్నాను.

మలుపు తిరిగే సరికి కంపచెట్ల చాటున్నించి ఎదురయ్యాడు అవ్వూరి మనిషే.

వింతగా మావైపు చూశాడు. అరిచేముందు శరీరాన్ని కుదించి మెడముందుకు చాచి చూసే కాకిలా చూశాడు.

ఆమెను దించేందుక్కూడా సమయంలేదు. అలాగే తొక్కుకొంటూ వెళ్ళసాగాను. అంకయ్యగారి బావికాడికి వచ్చే సరికి మరొక కాకికంట్లో పడ్డాము.

ఊరవతల ఆమెను దించి నేనొక్కణ్ణే బడికివెళ్ళాను.

సాయంత్రానికే అర్థమైంది చాలామంది చూపుల్లో కదలాడే వ్యంగ్య కిరణాల్ని గమనించి -- మా విషయం వూరందరికీ తెలిసిందని.

గుండెల్లో బెరుగ్గా వుంది. ఎంత చెడ్డగా వూహించుకొంటున్నారో జనం!

మల్లీరోజు మధ్యాహ్నమంతా స్కూల్లోనే ఉండిపోయింది సుభద్ర. అన్నంలోకి చిక్కుడుకాయ పులుసుకూడా తెచ్చియిచ్చింది.

ఊర్లోవాళ్ల అవహేళనల్ని గురించి పట్టించుకొన్నట్లులేదు.

"నువ్వు అడగటం ....... నేను సైకిల్లో ఎక్కించుకోవటం ...... వాళ్ళ కళ్లల్లో పడటం ....... బావుంది ..... చాలాబావుంది. ఇప్పటికే ఎన్ని కథలు పుట్టుంటాయో?" అన్నాను విచారంగా.

"మనం తప్పుచేయ నప్పుడు భయమెందుకు సార్?" నిర్భీతిగా అంది నా కళ్లల్లోకి చూస్తూ.

"నిన్ను గురించే."

"నాకేం?"

"పెళ్లి కావలసిన దానివి. నలుగురూ నాలుగు రకాలుగా అనుకొంటే నీకిబ్బంది గదా!" అన్నాను.

"సెప్పుడు మాటలిని ఎనక్కుబొయ్యేటోల్లను జేసుకొనే కన్నా యిట్నే ఉండడం మేలుగాదేం సార్." అంది.

ఆమె మాటలకు విస్తుబోయాను.

సాయంత్రం వాళ్ళమ్మ వచ్చింది.

"ఏమ్మా! సుధాకర్ కోసమా?" అడిగాను.

"కాదు సారూ. సుబద్ర ఉందేమోనని." అంది నవ్వుతూ. ఆ నవ్వులో నాకేదో అసహజత్వం తోచింది.

"అయమ్మి ఎప్పుడూ బడియిడ్సి రాడంలే. ఏం మంత్రమేసినవో ఏమో? ఇంటికాడ లేకుంటే యాడుందనే వచ్చినా. యాడికి పంపిచ్చినవో సెప్పు సారూ!" అంది అదే నవ్వుతో.



ఎలుక గరిసెబండల్ని గీకుతోన్నప్పుడు వచ్చే శబ్దంలా ఆ నవ్వు నా వొళ్ళంతా కంపరం రేపింది.

"మద్నాహ్నం వచ్చిందమ్మా! తర్వాత రాలేదు." చెప్పాను.

"యాడికి బొయ్యిందబ్బా?" అంటూ వెనుదిరిగి వెళ్ళిందామె.

మా పద్మ తెగ నసపెడుతోంది ఆ అమ్మాకూతుర్లను చూసినపుడంతా.

సుభద్రను అడిగాను "ఒక పిల్ల, నిన్ను గురించి చెడ్డగా చెప్పింది. విషయం మాత్రం చెప్పలేదు. నిజమేనా?" అని.

కొద్దిసేపు మౌనంగా వుండిపోయింది ఆమె.

తర్వాత అంది. "అయమ్మి సెప్పిందానికి ఎనక ఒక కత వుందిలే సార్! ఎప్పుడోకసారి నీకంతా సెబుతాలే. నీకుజెప్పకుంటే ఎవురికి జెప్పాల?"

సంక్రాంతి సెలవులొచ్చాయి.

సెలవుల్లో రెండు సార్లు తోట వద్ద కలిసిందామె. కల్లాలనిండా ఎర్ర దుప్పట్లులా పరుచుకొన్న పండు మిరపల్ని గురించీ, వరికోతల గురించీ, పొద్దు తిరుగుడు పూవుల గురించీ ముచ్చట్లాడుకొన్నాము. నేర్చుకొన్న అక్షరాల్ని బావిగడ్డమీది అరుగు బండపై డిక్టేషన్ రాయించాను. పద్యాల్ని ఒప్పజెప్పించుకొన్నాను. చివరగా ఆ వూరి వాళ్ల కళ్లల్లో కూడా పడ్డాము.

సెలవులై పోయాయి.

మా హెడ్ టీచర్ కూడా స్కూల్‌లో జాయిన్ అయ్యాడు. ఆపరేషన్ సక్సెస్ అయ్యిందట. సంతోషంగా వున్నాడు.

మధ్యాహ్నం ఆయన ఇంటికెళ్లగానే, బడిముందు బోరింగ్ వద్ద మొహం, చేతులు కాళ్లు కడుక్కొని వచ్చి అన్నం కారియర్ బైటకు తీశాను.

అప్పుడే కాగితపు పొట్లాన్నొకదాన్ని గాజులచేయి కిటికీలో పెట్టి అదృశ్యమైంది. పొట్లం అందుకొని విప్పితే అలసంద వడలు.

"లోపలికిరా!" పిల్చాను.

"నేన్రాను" బైట్నుంచి విన్పించింది.

"నేనొస్తా" గట్టిగా అన్నాను.

సమాధానం లేదు.

కొద్దిసేపు నిరీక్షించి లేచి కిటికీ గుండా బైటకు చూశాను.

ఎవ్వరూ లేరు.

ఆమె ప్రవర్తన ఆశ్చర్యంగా వుంది. అర్థం కాకుండా వుంది. సాయంత్రమంతా ఆ విషయమే మనస్సులో తొలుస్తూ వుంది.

బడి వదలి వూరు దాటగానే రెండవ తరగతి నర్సింహులు తండ్రి ఎదురయ్యాడు. మాటలు కలిపాడు. మాటల సందట్లో అడిగాడు. "సార్! నీకు రొండో

పెండ్లంటనే" అని.

ఆశ్చర్యపోయాను. "నాకు పెళ్లయి, ఐదేళ్లయింది. ఇద్దరాడ పిల్లలు కూడా." అన్నాను.

"తెల్సుసార్. మొగపిల్లోని కోసరం రొండో పెండ్లిజేసుకొంటాండవంటనే"

"ఎవరన్నారయ్యా?"

"సుబ్బమ్మ ...... అదే సుబ్రద అమ్మ. సుబ్రదనే సేస్కోంటాండ వంటనే?"

అదిరి పడ్డాను. ముసిరే మేఘాల్ని చూసి వర్షమొస్తుందను కొన్నానుగాని, అంతగా అయితే వడగళ్లు రాల్తాయనుకొన్నాగానీ ...... యిలా హఠాత్తుగా పిడుగే పడుతుందనుకోలేదు.

ఏదో అర్థంగాని అనుమానం సుబ్బమ్మను చూస్తున్నప్పుడంతా మెదడును ఆవహిస్తుండేదిగాని ......... దానికిలాంటి రూపం ఉంటుందనుకోలేదు.

"ఇద్దరాడపిల్లలకే ఆపరేషన్ చేయించానయ్యా! ఇంక నాకు పెళ్లెందుకు? పిల్లలెందుకు?" అన్నాను.

"ఏమోసార్! ఆమె అందరికీ సెబుతాంది" అంటూ తప్పుకొన్నాడు అతను.

మనసంతా చీకాకుగా వుంది. కొమ్మల్లోకి పాకుతోన్న గొంగలి పురుగు స్పర్శకు కంపించే వేరుశెనగ మొక్కలా వుంది నామెదడంతా.

మళ్లీ రోజు స్కూల్లో యీ విషయాన్నే కదిలించాడు మా హెడ్ టీచర్. "ఏమయ్యా రెడ్డీ! మా వూర్లో ఎవరి నోట విన్నా నీమాటే గదయ్యా!"

నలుగురు కూచుంటే చాలు - వాళ్ల మధ్య నీ ప్రస్తావనే వస్తోంది గదయ్యా!"అని.

అర్థమైంది. దొరికిపోయిన దొంగలా ఆయనకేసి చూశాను. మొహం వెలవెలబోయింది. గొంతు పెగల్లేదు.

ఇతరులకు తెలియటం వేరు. ఆయన నమ్మటం వేరు.

"ఏమంత ఘనకార్యం చేశానని సార్!" అన్నాను. నేను మాటకలిపిన తీరు నాకే ఎబ్బెట్టుగా వుంది.

"ఇంకేం చెయ్యాలయ్యా స్వామీ! నేనులేని యీ కొద్ది రోజుల్లోనే రెండో భార్యను వెతుక్కొన్నావంటే......" మొహమాటం లేకుండా అన్నాడు.

పచ్చి వెలక్కాయ పడ్డట్టయింది గొంతులో.

"ఎవరన్నారు సార్?" అన్నాను

> **సెలవల్లో రెండుసార్లు తోటవద్ద కలిసిందామె. కళ్లాలనిండా ఎర్ర దుప్పట్లలా పరచుకొన్న ఎండుమిరపల్ని గురించి, వరి కోతల గురించి, ప్రొద్దు తిరుగుడు పూవుల గురించీ ముచ్చట్లాడుకొన్నాము. నేర్చుకొన్న అక్షరాలను బావిగడ్డమీద అరుగుబండపై డిక్టేషన్ రాయించాను. పద్యాల్ని ఒప్పజెప్పించుకొన్నాను. చివరగా ఆవూరి వాళ్ళ కళ్ళల్లో కూడ పడ్డాము.**

తడువుకొంటూ. ఒళ్లంతా ముచ్చెమటలు పోశాయి.

"ఒకరనేదేమిటి? పుట్టిన పిల్లకానించి చచ్చే ముసలోడిదాకా ............. ఆమెను రెండుసార్లు సైకిల్లో మీ వూరికి కూడా తీసికెళ్లావట. మీ భార్యకు చూపించి అనుమతి కూడా పొందావట. రోజూ మీకుంటకాడ, చేలకాడ కలుస్తున్నారంట. అల్లుని హోదాలో వాళ్లింటి కూరలు కూడా. బళ్లోకి తెప్పించుకొంటున్నావట."

ఊపిరి పీల్చుకోవటం కష్టమైంది నాకు -- కొద్దిక్షణాలు.

తేరుకొని "అబద్దం సార్" అన్నాను.

"అబద్దమైతే - మధ్యాహ్నాలు వూరికెళ్ళేవాడివి. ఇప్పుడు అన్నమెందుకు తెచ్చుకుంటున్నట్లు?" నవ్వుతూ ప్రశ్నించారు.

కొద్దిసేపు మౌనంగా ఉండిపోయాను. తర్వాత తలెత్తి ఆయనకేసి చూస్తూ "మీరు విన్నదొకటి. జరిగింది మరొకటి సార్! సమయమొచ్చినప్పుడు సలు విషయం ఉన్నదున్నట్లు చెబుతా. అంతవరకు యీ విషయాన్ని గురించి నన్నేమీ అడక్కండి సార్!" అన్నాను అర్థింపుగా

కొద్ది క్షణాలు నా కళ్ళల్లోకి తదేకంగా చూసి "అలాగే...." అన్నారు ఆయన

ఊరివారెవరు కన్పించినా మొహం చాటేసుకుంటున్నాను. పిల్లల తల్లి దండ్రులెవరైనా స్కూల్లో కొస్తే వాళ్ళు వెళ్ళేంత వరకు నా అవస్థ వర్ణనాతీతం. ఏ క్షణంలో ఆ విషయం బాంబులా పేలుతుందోనని క్షణ క్షణం ఉద్విగ్నంగా ఉంటుంది.

ఇంటికెళ్ళినా అదే ఆలోచన. నిద్ర సరిగా పట్టడంలేదు. సగం రాత్రి లేచి దొడ్లోకెళ్ళొచ్చిన మా ఆవిడ నాకేసి చూసి "రాత్రంతా నిద్రబోకుండా మసల్తుండవే, కండ్లెర్రగా వుండాయి జరమొచ్చిందా?' ' అంటూ ఆదుర్దాగా నా చేయి అందుకుంది.

"ఏం లేదులే" అంటూ కళ్ళు మూసికొని మరోవేపు తిరిగాను. ఉదయం నిద్ర లేచింది మొదలు ఒళ్ళంతా నీరసంగా వుంది. సమయం గడిచేకొద్ది మనస్సులో పెరుగుతోన్న ఏదో ఆందోళన. అలవాటు పడ్డ పనుల్ని అప్రయత్నంగానే చేసికొంటూ చివరకు బడికి సిద్ధమయ్యాను.

గుండెల్లో ఒకటే అలజడి.

సైకిల్ తొక్కుతున్నానన్న మాటే గాని నా మనస్సు నాలో లేదు.

మాచేలు దాటి జ్యోతివాగు జేడెల

కాడికి వచ్చేసరికి ఎదురుగా ఇరవై గజాల దూరంలో ఆడమనిషి. తృటిలో పోల్చుకున్నాను. బ్రేకులు నొక్కి వెనక్కి తిప్పి పారిపోదామనుకున్నాను. సమయం తక్కువైంది. దూరం తగ్గిపోతుంది ఏదయితే అదవుతుందని బ్రేకేయకుండా దూసుకెళ్ళ సాగాను.

"నిలబడు సారు!" గట్టిగా అరుస్తూ పక్కకు తప్పుకొంది.

ఆగక తప్పింది కాదు. ఆమెను దాటి కొద్ది దూరం వెళ్ళి సైకిల్ ఆపి కాలు నేలమీదాన్చి వెనక్కి తిరిగి చూశాను.

నా గుండెల దడ దడ నాకే స్పష్టంగా విన్పిస్తోంది.

"నీతో మాట్లాడాల సారూ!" నా దగ్గరగా వస్తూ అందామె. సైకిల్ దిగాను. ఆమె మాట్లాడేదేమిటో నాకు బాగా తెలుసు. వినక తప్పదు. సమాధానం చెప్పక తప్పదు.

ముక్కు పుటాలు వొరుసుకు పోయేటట్లుగా గట్టిగా గాలి పీల్చి వదిలాను. ఏదో తెగింపు వచ్చింది మనస్సులో ఎప్పుడయినా తప్పదుగదా యీ పరిస్థితి!

"ఏం సారూ! తగ్గినట్లుండావ్!" అంది ఉపోద్ఘాతంగా తర్వాత ఐదు నిమిషాలు సేపు చేల గురించీ, పంట గురించీ, కరువు గురించీ, మాట్లాడింది. మరో పదినిమిషాసు ఆవూరి ఆడపిల్లల గురించీ, వారిలో ఆణిముత్యం లాంటి తన కూతురు సుభద్ర గురించి మాట్లాడింది. వరుసలు కలిపింది. ఏ దారినుంచో నడిచొచ్చి నన్ను చుట్టరికం కలిపింది. తర్వాత అసలు విషయానికొచ్చింది.

"మా యమ్మికియ్యేడు! పెండ్లి జెయ్యాలను కుంటాండం సారూ!" అంది.

"చెయ్యండమ్మా! మంచిదే గదా." తప్పుకొనేందుకు దారెక్కడ దొరకుతుందా అని వెదకుతున్నాను నేను.

మాయంటోల్లకు ఆడపిల్ల పెండ్లి జెయ్యాలంటే మాటలా సారూ! ఆడికీ కయొకాలవో యిచ్చిసేజ్జామనుకున్నేం."

"ఎవరైనా ఉన్నారా? అంటే మేనరికంలాంటోల్లు"

"ఆ పిల్ల మేనత్త కొడుకే ఉండాడు సారూ! అద్దెకరా బూమిస్తామన్నెం సేసుకుంటాననన్నెడు"

ప్రవాహంలో కొట్టుకుపోతున్నవాడికి కొయ్యముక్క దొరికినట్లు అన్పించింది నాకు.

"పిల్ల రడీగా వుంది. పిల్లోడూ రడీగా వున్నాడు. ఇంకేం పెండ్లిజేసేయండి" అన్నాను ఉత్సాహంగా.

"అనాబట్ట యిప్పుడు మారాముల్లు బెడ్తాండడు" అంది.

"ఎందుకంట?"

"యాందేందో కూస్తాండడు. లోకమంతా నీయట్టాటోల్లుంటరా సారూ! మనిసితో మాట్టాడ్తే సెడ్డయితంగి."

"ఏమంటున్నాడు?"

కొద్దిసేపు వక్కాకు నములుతూ నేల చూపులు చూస్తుండి పోయింది. మూటలోని సున్నాన్ని వేలితో తీసికొని ఎర్రటి గారపళ్ళకు రాచుకుంటూ తలెత్తింది.

"మాయమ్మి సెడిపొయ్యిందంట. వానెమ్మ వానెక్క పతివర్తలంట" విసురుగా అంది.

"సదువు జెప్పేటోడివి నీతో సావాసంగా మాట్లాడ్తే దాన్ని తప్పుబడ్తాండడు సారూ! నానోటితో సెప్పగూడ్దుగాని శానా యీనంగా మాట్లాడిండు రోజా నీకాడ పండుకుంటాందంట సేలమ్మడి సెల్లమ్మడి మీరేనంట మావూర్నించి మీవూర్దాకా దోవంతా మీరేనంట. నువ్వు బడికొచ్చేది పిల్లోల్లకు సదువు జెప్పేదానికి గాదంట. అయమ్మికి అదేదో....పాటాలు జెప్పడానికంట" కిసుక్కున నవ్వింది.

ఏం మాట్లాడాలో తోచనలేదు నాకు.

"వాడు సేసుకోనన్నెడు నువ్వేందిరా మూడుగాసుల నాబట్టా. నీయబ్బాంటోల్లు వస్సరులే అన్జెప్పినా వూర్లో, సుట్టాల్లో వాల్లనూ యీల్లనూ ఇసారిచ్చినా 'మేనమామే వద్దన్నెడు మేమేడజేస్కుంటం? ఆ సారుకే ఇచ్చి సెయ్యి.' అన్నెరు వాల్లూ వానిమాటే మాట్లాన్నెరు. నాకు తిక్కరేగి ఒరేయ్ నా బిడ్డ బంగార్రా ఆ బంగార్ను మీకిచ్చేదెవుర్రా అయమ్మికి సెప్పిన అద్దెకరా బూమిచ్చి సారుకే జేస్తా. మీకండ్లు కుట్టి సావాల - నాకొడుకుల్లారా అని తిట్టి వచ్చినా" అంది మూట విప్పి తమలపాకు తీసికుంటూ.

"సదువు జెప్పేటోడివి నీతో సావాసంగా మాట్లాడ్తే దాన్ని తప్పుబడ్తాండడు సారూ! నా నోటితో సెప్పగూడ్దుగాని శానా యీనంగా మాట్లాడిండు. రోజా నీకాడ పడుకుంటాందంట. సేలమ్మడి సెల్లమ్మడి మీరేనంట. మావూర్నించి మీ వూర్దాకా దోవంతా మీరేనంట. నువ్వు బడికొచ్చేది పిల్లోల్లకు సదువు జెప్పేదానికి గాదంట. అయమ్మికి అదేదో... పాటాలు జెప్పడానికంట." కిసుక్కున నవ్వింది.

పరిక్కంపలో యిరుక్కున్నట్లుంది నా పరిస్థితి. ఏవైపుక్కదిలినా వొళ్ళు చీరుకుపోతుంది.

"మాయమ్మికేం సారూ! కన్నొంకరా? కాలొంకరా? సేసుకో నీ పెండ్లాం ఇంట్లోజేస్సది యీయమ్మి సేలకాడ పన్జేస్సది. నీ బూములన్నీ సాగుజేయిస్సది" అంది నవ్వుతూ.

"నాకెందుకమ్మా? పెళ్ళయి ఇద్దరు పిల్లలున్నవాణ్ణి" చెప్పాను దైన్యంగా.

నీ సావాసం బట్టే నాంకనే దానికి సెడ్డ పేరొచ్చింది. ఇప్పుడు దాన్నెవురు జేస్కొం టరు? నువ్వుదప్ప....అంది.

"నాకు మళ్లీ పెళ్ళేమిటి తల్లీ?" ఆమెకెట్లా చెప్పాలో అర్థంకాకుండా వుంది. వెంటనే ఆమె మొహంలో రంగులు మారాయి.

"పెండ్లి జేసుకోందానికి దాన్ని నీ ఎనకెందుకు తిప్పుకొన్నెవ్? దాని బతు కెందుకు నాశనం జేసినవ్?'' అంది గట్టిగా

"మామూలుగా స్నేహం జేశానమ్మా! ఆమెపట్ల నాకెప్పుడూ చెడ్డ ఉద్దేశ్యం లేదు."

"సావాసం జేసేదానికి పెండ్లిగాని పిల్లే దొరికిందా? ఎవురన్నా మొగుడు సచ్చిన ముండను సూసుకోగూడదూ ఇదో సారూ! నువ్వు మంచోడివని మంచిగా సెబు తాండ నీకు మాత్తరం తప్పదు. రేపు గ్రామంలో పంచాయితీ పెట్టిస్స. దాన్నెట్లా జేస్కోక పోతావో నేన్జూస్పా" అంటూ గంప తీసికొని వెనుదిరిగింది.

నాకు నోట మాట రాలేదు. మెల్లిగా సైకిల్ ఎక్కాను.

"సాని ముండనుకున్నెడేమో - పిల్లోడు - రోజా సేలమ్మడి పండుకో డానికి ఏదేదో అనుకుంటూ వెళ్తోంది."

నాకు శరీరమంతా కుంచించుకు పోయింది. ఎవరన్నా వింటున్నారేమో నని అటు ఇటు చూశాను. ఎవరూ లేరు. బేజారెత్తిపోయాను అన్నివైపుల్నించి ముట్టడించబడ్డాను. పెద్ద గందరగోళం లేచేటట్లుంది.

నా దురదృష్టానికి నాకే అసహ్యమే స్తోంది.

పద్మ మాటలు విన్నాను కాను. పాపం ఆ పిల్ల నెత్తీ నోరు కొట్టుకు చెప్పింది.

ఈ గండాల్నించి బైటపడేదెలాగు? విషయమంతా హెడ్ టీచర్‌కు చెప్పాను

అంతా విని దీర్ఘంగా నిట్టూర్చాడా యన

"రెడ్డీ! తల్లి మంచిది కాదు. పిల్ల క్యారక్టర్ కూడా అంతే. ఆవు చేలో మేస్తే దూడ గెట్టునుంటుందా? ఈ వూర్లోకే పనికి మాలిన చరిత్రలు వాళ్లవి. నువ్వా వలలో చిక్కుకున్నావు. ఈ సమస్యనించి బైట పడాలంటే నెలో రెన్నెల్లో సెలవుబెట్టి, సెలవుల్లోనే ట్రాన్స్ ఫర్ చేయించుకో" చెప్పాడు.

సమయానికి అంత మంచి సలహా యిచ్చినందుకు కృతజ్ఞతలు చెప్పుకున్నాను.

నాకు సుభద్ర మీద కూడా అను మానమేస్తుంది. ఈ కుట్రలో ఆమె కూడా భాగస్వామి అయివుంటుందేమో తల్లి ఎత్తుగడలను తను ఆక్షరాలా అమలు పరిచిందేమో!

ఆమెతో మాట్లాడాలి. మనుష్యుల పట్ల ఇంకా తగ్గని నా నమ్మకపు పునాదుల గట్టితనాన్ని పరీక్షించుకోవాలి.

బడి వదిలేటపుడు సుధాకర్‌తో చెప్పి పంపాను "మీ అక్కను మాచేల కాడికి" రమ్మని.

నేను వూరి దారిబట్టాను. జ్యోతి వాగు జేడెలవద్ద దారి మళ్లించి సైకిల్‌ను వంకలో నిలిపి మాబావికట్ట మీద కూచు న్నాను.

ఆమె కోసం నిరీక్షిస్తున్నాను.

ఎందుకిలా ప్రవర్తించింది సుభద్ర? నేనెప్పుడూ ఆమెను ఓ అందమైన పూవు లాగే చూశాను. ముట్టుకొంటే కందిపో తుందనే భయంతో దూరాన్నించే చూసి తన్మయం చెందాను. ఆమె కూడా నాపట్ల 'అలాంటి' భావం ఎప్పుడూ ప్రదర్శించ లేదు.

తన సహాయం లేకుండా తనతల్లి సమస్యను ఇంతగా రగిలించి వుంటుందా?

ఎంత ద్రోహచింతన సుభద్ర మన స్సులో! అందంగా వికసించి కీటకాల్ని ఆక ర్షించి పొట్టనబెట్టుకొనే మాంసాహారపు మొక్కలాగు.

రేపట్నుంచి ఎలాగూ స్కూల్‌కు వెళ్ళేది లేదు. సెలవులైపోయే లోపల ట్రాన్స్‌ఫర్‌కు ప్రయత్నించాలి. ఖచ్చితంగా ఆవూరు వదలాలి. ఆ నోళ్లకు దూరంగా జరగాలి. జీవితంలో మరెప్పుడూ నా దిక్కుమాలిన కవితా హృదయాన్ని ఎక్క డంటే అక్కడ పారేసుకొని ఇలాంటి కష్టా ల్నికొని తెచ్చుకోకూడదు.

ఆమె వస్తూ కన్పించింది. వెనకే పిల్లాడు కూడా.

రేగుపళ్ళు కోసుకు రమ్మని మా కుంటలోకి పంపిచాను వాణ్ని. రేగు చెట్లు యీడుబోవచ్చాయి. జేబునిండా ఏరుకోవా లన్నా చాలాటైం పడుతుంది.

"ఎందుకు రమ్మన్నావంట?" నాకేసి చూస్తూ అంది.

మహాకోపంగా వుంది నాకు. "ఏమి టదంతా? ఎన్నాళ్లనించి మనస్సులో పెట్టు కొని చేశావు?" అన్నాను.

"నేనేం చెయ్యలేదు" అంది తలొం చుకొని.

ఇంకా అమాయకత్వం నటిస్తోన్నం దుకు కోపం నా ముక్కుపుటాల్ని ఛేదిం చుకొని ఎగిసింది.

"ఏమీ చెయ్యలేదా?" అడిగాను తీక్షణంగా. "నన్ను మోసం చెయ్యలేదా? నామాటల్ని మోసం చెయ్యలేదా? నా స్నేహాన్నే మోసం చెయ్యలేదా?" అరి చాను.

"నేనేమీ సెయ్యలేదు సార్! నాకేమీ తెల్దు సార్".

"నిన్నెప్పుడైనా నేను ముట్టుకొ న్నానా? పండుకోను రమ్మని పిలి చానా? పెళ్లాడతానని చెప్పానా? ఎందు కిలా మోసం చేశావు?" కోపం రవరవ పెరుగుతోంది.

సుభద్ర గుడ్లెంట నీరుబికాయి. ఉబికి ఉబికి ఒక్కసారిగా గుండెతెగిన ప్రవాహంలా బుగ్గలమీదకు జారాయి. "సార్! నాకేం తెల్దుసార్! బతుకంతా నేనే మోసబోతాండ. నిన్ను మోసం జేసేంత సత్తవ లేదు సార్ నాకు." అంది గద్గదంగా.

సుభద్ర గుడ్లెంట నీరుబికాయి. ఉబికి ఉబికి ఒక్కసారిగా గుండెతెగిన ప్రవాహంగా బుగ్గలమీదకు జారాయి. "సార్! నాకేం తెల్దుసార్! బతుకంతా నేనే మోసబోతాండ. నిన్ను మోసం జేసేంత సత్తవ లేదు సార్ నాకు." అంది గద్గదంగా.

గోటితోతుంచిన గోంగూర కాడలా వాపోతోంది.

ఆశ్చర్యంతో నాకళ్లు ఆకర్ణాంతమూ విచ్చుకొన్నాయి.

"మాయమ్మ సేతిలో నేను మల్లా మోసపోయినా. గౌరవంగా బతికే నీపరువు గంగలో కలిపించినా. పాపిష్టిదాన్ని" అంది.

నాకు అయోమయంగా వుంది. "మీయమ్మ సేతిలో నువ్వు మోసపోటం ఏమిటి?" అడిగాను నొసలు విరుస్తూ.

పైటతో కన్నీళ్లు తుడుచుకొందామె.

"నేను మంచిదాన్ని గాదని ఒక బడిపిల్ల సెప్పిందన్నవ్. యిసెయమేందని నన్నడిగినవ్. గ్యాపకముందే సార్?" రెండు క్షణాలు ఆగింది. "సమయమొచ్చింది గాబట్టి పెబుతాండ" అంది.

"మూడేండ్ల కింద మావూర్లో పిల్లోల్లంతా ఒకాయప్పకాడ బజన నేర్చుకొంటావున్నారు. ఆయప్పది మనకులంగాదు. వొగిసోడె. ఇరవై- ఐదేండ్లుంటయ్. నేను మనసిచ్చినా. ఆయప్పగూడా బోయిదిగా నన్నిష్టపడిండు. కండ్లు కనపరాని వయసు వల్ల ముందు సూపుగానక కాలు జారినం. అప్పటికే నాకు నెలదప్పింది. మా సంగత్తెలిసి మావాల్లంతా ఆయప్పను కొట్టి కాలు సెయ్యిర్సి వూర్లోంచి తరిమేసిన్రు. నేనేమీ సెయ్యలేక పొయ్యినా. పిచ్చెక్కిపొయ్యింది. సజ్జామనుకొన్నే సచ్చి స్తాదించేదేంది? వాల్లమీద కసిదీర్చుకోవాల బిడ్డను కనాల. బతుకులో పెండ్లే సేసుకోగూడదు. నాబరువు మోయ్యలేక యీాల్లే నన్ను తీసకపోయి ఆయప్పకాడ వదలి పెట్టి రావాల. అందుకె ఐదు నెలలయ్యేదాకా నా కడుపు సంగతి బైటబడకుండా సూసుకున్నె. అప్పుడు తెలిసినా మావోల్లు నన్నేం జెయ్యలేక పొయ్యిండ్రు." చెప్పటం ఆపింది.

విస్తుబోయి చూస్తున్నాను ఆమె కేసి.

"ఊర్లో వాళ్లకు తెలీలేదా?" అడిగాను.

"నన్నింట్లోంచి బైటకు రాకుండా జేసిన్రు. అన్నీ లోపలే. బైటకు పోతే నన్నింట్లో బెట్టి వాకిలేసి బీగమేసి పోతరు. ఆడికి ఇరుగమ్మకు పొరుగమ్మకు తెలిసేట్టు జేసినా. అట్టాట్టా... నెలలైనాయి. ఎవురికీ తెలకుండా మంత్రసాన్ని పిల్సింది మాయమ్మ. నా నోరు మూసిసప్పుడుగాకుండా కనేట్టు జేసిన్రు. నాకు బాదతో మబ్బుగమ్మింది. తెలివొచ్చి సూసుకొంటే వొల్లంతా పచ్చిపుండాల వుంది. సేత్తో పక్కతడిమి సూస్చే బిడ్డలేదు. ఆరాటంగా తలలేపి మంచమంతా సూసినా... బిడ్డలేదు... గుండె ఒక్కసారే 'ఢా'మ్మని పగిలినట్టయింది. గోడుగోడున ఏడ్సినా. నాబిడ్డను నాకిమ్మన్నె. నువ్వు రాచ్చెసివన్నే. ఏమేమె- దిట్టినా. పచ్చిబాలెంతరాల్నని గూడా సూడకుండా మాయమ్మనా నోరు మూసి కొట్టింది...."

"... మల్లదెల్సింది సారూ! .... నాబిడ్డను .... పానంతో వున్నె నాబిడ్డను... గుటికె తిప్పాకోకుండా ఏడుస్తాండదని గొంతు పిసికిందెంట మాయమ్మ. ... దిబ్బలో బూడ్సొచ్చిందట... అది అమ్మగాదు సారూ... రాచ్చేసి"

రెప్పలార్చకుండా ఎటో చూస్తూ చెప్పాకు పోతోంది. గతం తాలూకు దృశ్యాలు ఆమె కనుగుడ్లపై ప్రత్యక్షమవుతున్నాయి కాబోలు కన్నీరు ధారంగా కారుతోంది. వాటిని తుడుచుకోనేందుకు కూడా ప్రయత్నం చేయలేదామె.

ఊపిరి పీల్చుకోవటం కూడా మరిచాను నేను.

"ఒక యేడాది ఇంట్లోంచి బైటకు రాలే నేను. గుండె గట్టి జేసుకొని మల్లా మామూలు మనిసినైనా. నాకు పెండ్లిజెయ్యాలని మాయమ్మ శానాసమ్మందాలు సూసింది. ఎవురూ ముందుకు రాలే. వచ్చినోల్లను నేను సెడగొడతావున్నే. నేను పెండ్లే వద్దనుకున్నే. వూర్లో శానామంది నన్ను సెనకాలని సూసిన్రు. నామనసు రాయైపోయింది. మల్లా యింత కాలానికి నీకాడే నేను బ్రతికినా. నువ్వే నాకు వూపిరిబోసినవ్. మనిద్దర్ని జూసి మాయమ్మ తలకాయలో పురుగులు కదిల్నెయ్. నన్ను నీకు ముడెయ్యాలనుకున్నది. నేనిట్ట పడతాననే

దగ్గర దగ్గర "వేవ్ లెంగ్త్సు" మీద పని చేస్తున్న రెండు రేడియో స్టేషన్లలో ఒకటి వ్యాయామం చేసే పద్ధతి వివరిస్తోంది. రెండోది నిమ్మకాయ ఊరగాయ పెట్టడం నేర్పుతోంది. ఈరెండు ప్రసారాలూ కలిసిపోయి ఒక రేడియోలో ఇలా వినిపిస్తోంది శ్రోతలకు:

"కాళ్ళూ చేతులూ బారజాపండి."

"వాటిని ముక్కలు ముక్కలుగా తరగండి."

"ముక్కుపొరలు పెద్దవి చేసి ఊపిరి బిగపట్టండి."

"అందులో రెండు గరిటెల కారం వెయ్యండి."

అనుకున్నది. నా బరువు దించుకోవాలనుకున్నది. పెద్ద యెత్తేసింది."

"నాకు పెండ్లెందుకు సార్? నాకు పెండ్లెప్పుడో ఐపోయింది. నాకు మొగుడు అయప్పే. న్నాగుండా కాలుసెయ్యి యిరిపించుకొని ఎన్ని కట్టాలు బడ్తాండడో? యాడుండడో? అనుకున్నెప్పుడంతా నాగుండె పగిలిపోద్ది సార్... నువ్వు నాకు జీవం బోసిన తండ్రిలాంటోడివి సార్. నిన్ను అవమానించు తనా సార్?" అంటూ చేతుల్లో మొహం దాచుకొంది.

ఆమె దుఃఖం చూసి నా గుండెగోడలన్నీ ఒక్కసారిగా భూకంపం వచ్చినట్లు ఝుల్లుమన్నాయి. పల్లుబిగబట్టి గట్టిగా ఎగశ్వాస పీల్చినా ఆగలేదు. ఆ ప్రకంపన. తోసుకొచ్చి తోసుకొచ్చి కన్నీరుగా మారి కళ్లల్లోంచి ఉబికింది. దగ్గరగా వెళ్లి ఆమె తల నిమురుతూ "సుభద్రా! ఊరుకో. తెలీక అన్నాను. మీ అమ్మ ఇంత రాక్షసి అనుకోలేదు." అన్నాను.

భోరుమని ఏడుస్తూ నాగుండెల మీద తలఆన్చి అలాగే కిందకు దిగజారింది ఆమె.

రెండు భుజాలు పట్టుకొని లేవనెత్తి వీపు నిమిరి "ఇప్పుడతను ఏ ప్రాంతాల్లో ఉన్నాడో నీకు రవ్వంతయినా తెలుసా?" అడిగాను.

"తెలీదు."

"సరే.. ఇక నువ్వింటికెళ్లు" చెప్పాను.

సుధాకర్‌ను కేకేసి పిలిస్తే రేగుపళ్ళు జేబుతో వాడు పరుగెత్తుకొచ్చాడు.

తమ్మునితో కలిసి ఆమె దారి బట్టింది.

నేను సైకిల్ వద్దకు నడిచాను.

పరిస్థితుల్నించి తప్పించుకొని పారిపోయేందుకు ఉపయోగించు కోవాలనుకొన్న సెలవుకు ఇప్పుడు అర్థం మారిపోయింది.●

"టైం ఎంతయిందండీ" వినయంగా అడిగాడొక యువకుడు తన ఎదుటిసీట్లో కూర్చుని ప్రయాణం చేస్తున్న ఓ మధ్య వయస్కుడుని.

"నే చెప్పను నే చెప్పనంతే!"

"మీరెందుకో కాని వాచీ ఉంచుకుని టైం చెప్పడం లేదు."

"కానీల్లేవు అర్థణాల్లేవు. టైం చెప్పకపోవడానికి నా కారణాలు నాకున్నాయ్. నేనిప్పుడు టైం చెప్పాననుకో. నువ్వు నెమ్మదిగా మాటలు మొదలుబెడతావు. రైలన్నాక ఏదో ఒక స్టేషన్లో ఆగిచస్తుంది కదా. ఓకూల్ డ్రింకో, పాడో ఆఫర్ చేస్తావు. నేను మర్యాదకు నా అడ్రసు ఇస్తాను. ఏదోరోజు నువ్వు వస్తావు. మా అమ్మాయిని చూస్తావు. అది అందంగా ఉంటుంది కాబట్టి నీకు నచ్చుతుంది పెళ్ళి చేసుకుంటానంటావు.

కాని చేతికి వాచీ అన్నా లేనోడికి నాకూతుర్నిచ్చి పెళ్ళి చేస్తానని కలలో కూడఅనుకోకు."

"నిన్న సాయంత్రం మీరు ఇంటికి సరిగా చేరారా?" అని ఒక ప్రయాణీకుడిని అడిగాడు టి.టి.ఇ.

"ఏం--ఎందుకు చేరను? అలా అడుగుతున్నారేం?"

ఆశ్చర్యంగా అడిగాడు ప్రయాణీకుడు.

"నిన్న సాయంత్రం మీరు నిలబడి ఓ అమ్మాయికి మీసీటు ఆఫర్ చేశారు కదా!"

"చేశాను అయితే?"

"అహ, అప్పుడు కంపార్టుమెంటులో ఆవిడ మీరూ తప్ప ఎవరూ లేరు" అన్నాడు టి.టి.ఇ.

*With Best Compliments From*

వేసవిలో మీ ముంగిళ్ళలోకి వస్తున్న "ఆహ్వానంతో ఆహ్వానం పలుకుతుంది."

PICK 'N' MOVE

క్వాలిటీ ఐస్‌క్రీమ్ షాప్

స్టెల్లాకాలేజీ, విజయవాడ

'స్వగృహ' పిండి వంటలు రుచి చూడండి
మీ ఇంటిలో తయారు చేసుకొన్న
అనుభూతిని, తృప్తిని పొందండి.

శుచిగా, శుభ్రంగా, రుచిగా, స్వచ్ఛమైన తాజా వెన్న, నెయ్యిలతో
తయారు చేసిన పిండి వంటలు

ESTD. 1990

స్వగృహా ఫుడ్స్

వెన్నవుండలు — చెక్కలు
అరిశెలు — చేతి పకోడి
బొబ్బట్లు — గట్టి పకోడి
పూసమిఠాయి — చెగోడీలు
కజ్జికాయలు — కారప్పూస
చిక్కి — జంతికలు

శుభకార్యములకు, మీరు కోరుకొనే పిండివంటలు ఆర్డరుపై సప్లైచేయుట మా ప్రత్యేకత.

S.P. బంగ్లా ఎదుట, సంగీతాహోటల్ ప్రక్కన, బందరు రోడ్, విజయవాడ-10.
Phone: 475763

బ్రాంచి: గాంధీనగర్, విజయవాడ-3

10/1 అరండల్ పేట, గుంటూరు-2


★ BACHI

దర్శకునిగా రాయ్ ప్రపంచానికి పరిచితుడే. సామాజిక విశ్లేషణతో పాటుగా, మానవ స్వభావంలోని అంతర్గత కోణాలు కూడా పుష్కలంగా ఈయన నిర్మించిన చిత్రాలలో మనకు గోచరిస్తాయి.

రాయ్ చిత్రాలు చూచి ఎలా అబ్బురపడి అవాక్కయి పోతామో, కథలు చదివి కూడా అదే స్థితికి లోనవుతాం.

ఎందుకూ పనికిరాడనుకొనే ఒక పాత్ర ద్వారా మనలో పేరుకొనిపోతున్న 'పనికిమాలినతనాన్ని' ఎత్తి చూపినప్పుడు మనం ఉలిక్కిపడతాం. భవిష్యత్ పరిణామాలు కళ్ళముందు కదలాడి మనల్ని భయభ్రాంతుల్ని చేస్తాయి. ఏమీ చేయలేని నిస్సహాయస్థితి మనల్ని ఆవహిస్తుంది. మనలో కాలుష్యం-మన చుట్టూ కాలుష్యం -మనం జీవించే వాతావరణంలో కాలుష్యం - మన బ్రతుకులే కాలుష్యమయం. మానవ స్వభావాన్ని, ప్రాణాన్ని కబళించే కాలుష్యం మనల్ని కాటువేసి, మన పనికిమాలినతనాన్ని పరిహసిస్తోంది ఈకథలో.

పుట్టిన దగ్గర నుండి తనని పనికిమాలినవాడుగా ముద్ర వేసిన ఈ సంఘం తనకి 90 సంవత్సరాలు వచ్చేటప్పటికి తనకంటే కూడా ఎన్నో రెట్లు పనికిమాలినది అయిపోయిందని అతను మనకి గుర్తు చేసినపుడు విభ్రాంతులమవుతాం.




# పనికిమాలినవాడు

పనికిమాలినవాడు అనే మాట అప్పుడప్పుడు వింటుంటాం. మాట వరసకి మా పనివాడు నవకిషోర్ నే తీసుకొండి. మా అమ్మ వాడ్ని ఎప్పుడూ ఒరే!కిట్టూ! నువ్వుత్త పనికిమాలినవాడివిరా! అంటుంది. నిజానికి కిట్టూ పని బాగా చేస్తాడు. కాకపోతే నిద్రపోతు. మధ్యాహ్నం భోజనాల తరవాత పడుకొన్నాడంటే ఒక పట్టాన లేవడు. దాంతో సాయంత్రం టీకి ఆలస్యమైన అమ్మ వాడ్ని పనికిమాలిన వాడంటుంది.


కానీ ఈ పనికిమాలినవాడనే మాట మా షేజో బాబాయికి సరిపోయినంతగా నాకు తెలిసినంతలో మరెవరికీ సరిపోదు. ఆయన అసలు పేరు కేత్రామెహన్. మా నాన్నకి నలుగురు తమ్ముళ్ళు. మామేజో బాబాయ్, షేజో బాబాయ్, షోనా బాబాయ్, ఛోటో బాబాయ్. వీళ్ళందరూ జీవితంలో బాగా పైకొచ్చిన వాళ్ళే - ఒక్క షేజో బాబాయ్ తప్పించి. మా నాన్న పేరున్న లాయరు. మేజో ప్రొఫెసర్. చరిత్ర, సంస్కృతాలలో డబల్ M.A చేశాడు. షోనా పెద్ద వ్యాపారంలో ఉన్నాడు. కలకత్తాలోనే మూడిళ్ళున్నాయి. అందరి కంటె చిన్నవాడు ఛోటో మంచి గాయకుడు. శాస్త్రీయ సంగీతంలో నిష్ణాతుడు. మొత్తం ముప్పైఆరు బంగారు వెండి పతకాలు గొప్ప గొప్ప పండితుల ప్రశంసలూ తన పాటలతో గెలుచుకొన్నాడు. మరి షేజో బాబాయో? ఆగండి మరి, ఈకథంతా ఆయన గురించే కద.

మా షేజో బాబాయ్ పుట్టినప్పుడు భూకంపం వచ్చిందట. ఆ భూకంపం వల్ల తన మెదడు దెబ్బతిందనుకొన్నా

రట. పిల్లలందరికీ మీజిల్స్‌గానీ, స్ఫోటకం గానీ వస్తే షేజో బాబాయ్‌కి రెండూ వచ్చాయట. ఇంకా ఎప్పుడూ దగ్గూ, ఎగ్జిమా, డిఫ్తీరియా, స్మాల్ ఫాక్స్ లాంటి వన్నీ వచ్చేయంట. చిన్నతనంలో ఏడుసార్లు ఎక్కిళ్ళు వచ్చి, అలిసి పడి పోయిందాకా ఇక ఆగేవికాదట. ఏడేళ్ళప్పుడు నత్తి మొదల యింది. తొమ్మిదిన్నర సంవత్సరాలప్పుడు జామచెట్టు మీద నుంచి కిందపడి నత్తి పోయిందట. అయితే కాలికి మాత్రం దెబ్బ తగిలి, మా ఫామిలీ డాక్టరు బిశ్వాస్ గారు ఎంత వైద్యం చేసినా అప్పటినుంచీ కుంటుతూనే ఉన్నాడు. అందుకే ఆటల్లో రాణించ లేక పోయాడు. క్యారం బోర్డు, పేకాట కూడా రావు మొదటి దాని కేమో గురి చూడగలగాలి. రెండోదానికి కొద్దో గొప్పో తెలివితేటలుండాలి కదా!

షేజో బాబాయి స్కూలుకి కూడ వెళ్ళాడు. స్కూలు ఫైనల్లో మూడోసారి తప్పినపుడు వాళ్ళ నాన్న (అంటే మా తాతయ్య) తనతో ఇక స్కూల్ మానే యమన్నాడు. "ఒరే షేజో! నువ్వుత్త పనికి మాలిన వాడివిరా! నీ చదువుకి ఇంక ఒక్క పైసా కూడ ఖర్చు పెట్టను. అయితే నువ్వు ఎవరికీ భారం కాకూడదు. ఇవాల్టి నుండి రోజూ బాబుల్‌తో పాటు నువ్వు కూడ మార్కెట్టుకి వెళ్ళు. కూర గాయలు, చేపలు, కావలసిన సరుకులు పట్టు కొని రండి. అలవాటైనాక నువ్వు ఒక్కడివే తీసుకొని వద్దువుగాని" అన్నాడు. బాబుల్ బాబాయ్ మా దూరపు బంధువు. మా ఇంట్లోనే ఉండేవాడు.

ఇహ, బాబుల్ బాబాయితో కలసి షేజో బాబాయి మార్కెట్టుకి వెళ్ళటం మొదలెట్టాడు. కొన్ని రోజులు పోయాక మా ఇంటికి చుట్టాలొచ్చారు. తాతయ్య షేజో బాబాయి జేబులో రెండు పది రూపాయల నోట్లు పెట్టి "ఇవ్వాళ నువ్వు ఒక్కడివే మార్కెట్టుకి వెళ్ళిరారా!. సరు




కులు ఎలా తెస్తావో చూద్దాం" అన్నాడు.

షేజో బాబాయి సరుకులు ఏమీ తేలేదు. ఎందుకంటే జేబు చినిగిపోవటం వల్ల మార్కెట్‌కి వెళ్ళక ముందే డబ్బులు పోగొట్టుకొన్నాడు. అప్పట్నుంచీ ఆయన మీద ఆధారపడటం అందరూ మానే శారు.

షేజో బాబాయ్ గురించి మొట్ట మొదటి జ్ఞాపకం నాకు మూడేళ్ళ ప్పుడు నన్ను వీపు మీద ఎక్కించుకొని తను గుర్రంలాగా ముందు వరండాలో నేల మీద పాకుతున్నప్పుడు. పక్కింటి వాళ్ళు కాల్చిన రాకెట్ వచ్చి మా వరండాలో పడింది. 'అమ్మ బాబోయ్' అనిఅరిచి షేజో బాబాయ్. ఒక్కసారి లేచి నిలబ డ్డాడు. తన వీపు మీద ఉన్న నేను ధబే లున గచ్చుమీద పడ్డా. ఇంట్లో అందరూ తనని కోప్పడ్డారు. నాకు మాత్రం ఆసం ఘటన గుర్తొచ్చినప్పుడల్లా ఆయన మీద జాలి వేసేది. పాపం! ఎవరికీ అతనంటే ఇష్టం లేదు. ఎవరూ పట్టించుకోరు. అస లతను కూడా ఒక మనిషేనని ఎవరూ అనుకొంటున్నట్లే ఉండదు.

నాకు మాత్రం అతనంటే ఎందుకో ఓ విధమైన సానుభూతి. తను పొడ గరి కాదు, పొట్టికాదు. చామన ఛాయ. మొహంలో విచారం సంతోషం కలిసిపోయి గమ్మత్తుగా ఉంటుంది. బుర్ర లేక పోతేనేం, అందరికీ తెలివి తేటలుండాలని ఎక్కడుంది?' అని నాకనిపించేది.

మా యింట్లో ఒక మూల ఇరు గ్గాఉండే గదిలో షేజో బాబాయ్ ఉండే వాడు. నేనే అప్పుడప్పుడు ఆ గదికెళ్ళి మాట్లాడుతుండే వాడ్ని. అతన్ని కథల్చెప్ప మని అడగటం అనవసరం. ఏదో ఒక కథ మొదలు పెట్టి మధ్యలో ఏం చెప్పాలో తెలియక నట్టులు కొట్టి ఆపేసేవాడు.

నాకు పన్నెండేళ్ళప్పుడు షేజో బాబాయ్ ఒక పెద్ద పుస్తకం చదువుతుంటే చూశా. అది ఆయుర్వేద గ్రంథమట.

ఎందుకు అది చదువుతున్నావు?

షేజో బాబాయ్ కొంచెం ఆలో చించి అన్నాడు. "ఇది ఏదో ఒక వ్యాధి అయి ఉంటుంది కదా?"

"ఏది?"

"అదే, నాకేమి అర్థం కాకపోవడం, ఆలోచించలేకపోవడం, గుర్తుండకపోవడం. అదేదయినా రోగమయి ఉండాలి."

నాకేం చెప్పాలో అర్థం కాలేదు. "అవునేమో!" అన్నాను.

"మరైతే నేను ఈ రోగాన్ని ఎందుకు

నయం చేసుకోకూడదు?"

"నువ్వే నయం చేసుకొంటావా?"

షేజో బాబాయ్‌ని డాక్టరుకు చూపించాలని ఎవరికీ తట్టలేదు. ఆశ్చర్యమేమిటంటే, చిన్నప్పుడు అన్నిరోగాలొచ్చినా, పెద్దయ్యాక తను మంచి ఆరోగ్యంగా ఉండేవాడు.

"చాక్ బజారులో ఈపుస్తకం కనిపించింది. రూపాయి పెట్టి కొన్నా. నా రోగానికి మందేమిటో ఇందులో చూసి నేర్చుకొంటా!"అన్నాడు.

రెండ్రోజుల్తరువాత బయట కెళ్తూ కనిపించాడు. కాళ్ళకి బూట్లు తలపాగా చుట్టాడు. చేతిలో గొడుగు...."ఒక మొక్క గురించి నేర్చుకొన్నా. పాత శివాలయం వెనక పొదల్లో దొరుకుతుందేమో చూస్తా. మొక్క వేళ్ళు దొరికితే చాలు, నాకు నయమయిపోతుంది. నువ్వేమీ భయపడకురా!"అని షేజో బాబాయి బయటి కెళ్ళాడు.

బయట మబ్బు పట్టింది. వర్షం పడితే షేజో బాబాయ్ ప్లాన్‌కి ఇంతే సంగతులు.

నేను మేడమీద కెళ్ళా. అదృష్టం బాగుంది. వర్షంపడలేదు.

బాగాపొద్దుపోయాక షేజో బాబాయ్ రావటం కనిపించింది. కిందికి పరుగెత్తి కెళ్ళా.

"దొరికిందా?"

"లేదు. నేను పొరపాటు చేశా. టార్చ్‌లైటు పట్టుకెళ్ళలేదు. అక్కడంతా చీకటి."

"అరే అదేంటి?"

తన ఛాతి మీద ఎర్రటి మరక.

"అరే! ఇదేంటి! నేను చూడనేలేదు."

**ఆరోజు మొత్తం పధ్నాలుగు జలగల్ని షేజో బాబాయ్ భుజాలు, పొట్ట, చేతులు, మోకాళ్ళమీద నుంచి లాగేశాం. ఒక గ్లాసు రక్తమన్నా పోయుండాలి. మహా భారతంలో భీముడు దుశ్శాసనుడి రక్తం తాగినట్లు, ఆ జలగలు షేజో బాబాయ్ ఛాతిమీద రక్తం తాగేసాయి.**

అని చొక్కా తీసేసాడు.జలగ ఒకటి కింద పడింది. మహాభారతంలో భీముడు దుశ్శాసనుడి రక్తం తాగినట్లు, జలగ షేజో బాబాయ్ ఛాతి మీద రక్తం తాగేసింది.

ఆవాళ మొత్తం పధ్నాలుగు జలగల్ని భుజాలు, పొట్ట, చేతులు, మోకాళ్ళ మీద నుంచి లాగేశాం. ఒక గ్లాసు రక్తమన్నా పోయుండాలి. ఆరోజుతో షేజో బాబాయ్ ఆయుర్వేద శోధనకి తెరపడిందని వేరే చెప్పక్కర్లేదనుకొంటా.

నేను చదువులో ఎప్పుడూ ఫస్టే. యూనివర్శిటీలో మూడోరాంక్ వచ్చింది. కాలేజి అయిపోగానే కలకత్తాలో M.Sc. ఫిజిక్స్ చేసాను. అక్కడ హాస్టలులో ఉండేవాడ్ని. తర్వాత అమెరికా వెళ్ళా. నేను చేసిన పరిశోధనలు నాకు బాగా పేరు తెచ్చాయి. అమెరికాలోనే చికాగో యూనివర్శిటీలో అధ్యాపకుడిగా చేరా.

అమెరికాలో చాలా కాలం ఉండటం వల్ల మా షేజో బాబాయ్‌ని దాదాపు మర్చిపోయాననే చెప్పాలి. మా అమ్మ తన ఉత్తరాలలో ఒకసారి నమ్మలేని వార్త ఒకటి రాసింది. షేజో బాబాయ్ ఏదో సినిమాలో నటిస్తున్నాడట. తనమొహం స్వామి వివేకానంద మొహాన్ని పోలి ఉంటుంది. రామకృష్ణ పరమహంస మీద సినిమా తీయబోతున్నారని తెలిసి, షేజోబాబాయ్ నిర్మాత దగ్గరకెళ్ళి తనకి అవకాశమివ్వమని అడిగాడట. ఆ నిర్మాత తన మొహం చూడగానే ఒప్పుకున్నాడట.

కానీ ఓ వారం పోయాక వచ్చిన ఉత్తరంలో తనని సినిమాలోంచి తీసేశారని వార్త. కారణం ఊహించడం సులభం. ఎంత ప్రయత్నించినా షేజోబాబాయ్ తన డైలాగులు గుర్తు పెట్టుకోలేకపోయేవాడు. తన డైలాగులు బాగానే బట్టీ పెట్టాడట. కానీ మొదటి సీనులో మూడో సీను డైలాగులు చెప్పేవాడట. ఒక్క ముక్కలో, తను నటుడిగా కూడా ఎంత పనికిమాలినవాడో నిరూపించుకొన్నాడు మాషేజోబాబాయ్.

నాకు నలభై ఎనిమిదేళ్ళప్పుడు మా అన్నయ్య ఉత్తరం రాశాడు. షేజో బాబాయికి ఎవరో గురువు దొరికాడనీ, ఆయనతో కోయంబత్తూరు వెళ్ళాడనీ.

మా ఛోటో బాబాయ్ కూతురు కాకోలీ పెళ్ళికి నేను కలకత్తా వచ్చా. షేజో బాబాయ్ గురించి విని చాల కాలమయింది. తను బావున్నాడనీ, ఊళ్ళోనే ఉన్నాడనీ తెలియగానే నాకు వెంటనే చూడాలనిపించింది. నాకప్పుడు అరవై ఏళ్ళు. అంటే షేజోబాబాయ్‌కి డెభై ఏళ్ళు వచ్చుండాలి.

ఫెర్న్‌రోడ్‌లో తన తమ్ముడు కొడుకు, అంటే నా కజిన్ రమేష్ ఇంట్లో ఉంటున్నాడట. దేవుడు, మతం తనకి అంతగా సరిపడలేదట. ఆ దక్షిణ దేశంలో అక్కడి తిండి సరిపడక బాగా చిక్కిపోయాడట. నేను కలకత్తా వచ్చానని తెలియగానే తనని కలుసుకోమని రమేష్‌తో కబురు పంపించాడు.

ఒక సాయంత్రం వెళ్ళా. కరెంట్ కోత అమలులో ఉండటం వల్ల అక్కడంతా చీకటిగా ఉంది. షేజో బాబాయ్ గదిలో ఒక కొవ్వొత్తి వెలుగుతోంది. తను శాల్ కప్పుకొని, తలకి మఫ్లర్ చుట్టుకొని మంచం మీద కూర్చొని ఉన్నాడు. ●

గుర్తు పట్టలేనంతగా ఏమీ మారి పోలేదు. ఆ వయసుకు ఆరోగ్యంగానే ఉన్నట్లు లెక్క. ఉన్న జుట్టంతా తెల్లబడింది. నన్ను చూడగానే నవ్వాడు. పళ్ళు ఇంకా కొన్ని ఉన్నాయ్. కంఠంలో ఆత్మ విశ్వాసం ఉంది. ఇదివరకెప్పుడూ అంత మనో విశ్వాసంతో మాట్లాడటం నేను చూడలేదు. బహుశా మాకుటుంబంలో ఉన్న వాళ్ళలో తనే పెద్ద వాడిననే భావం వల్లనో, తన కంటే పెద్దవాళ్ళు చెప్పినట్లు చేయాల్సిన అవసరం లేక పోవటం వల్లనో మనో విశ్వాసం ఏర్పడిందేమో.

"ఒరేయ్! జోంటూ, ఏవిట్రా, ఏం చేస్తున్నావు అమెరికాలో?" అడిగాడు.

నేను నా వృత్తి గురించి వూములుగా చెప్పాను. కాని రమేష్ తల్లి, అంటే మా పిన్ని, ఊరుకోలేదు. నాగురించి, నా పేరు గురించి లేనిపోని గొప్పలన్నీ చెప్పేసింది.

"నిజమా? అయితే నోబుల్ ప్రైజు ఇంకా రాలేదేవిట్రా నీకూ?" అనడిగాడు షేజో బాబాయ్.

నేను తేలిగ్గా నవ్వేసి, రాలేదని తలూపాను.

"ఓస్! అయితే నువ్వు గొప్పగా చెప్పుకోటానికేమీ లేదన్నమాట. ఛీ-ఛీ-ఛీ నువ్వు వొట్టి పనికిమాలినవాడివి!"

ఈ ఊహించని పరిణామానికి నేను తేరుకొనేటప్పటికి షేజోబాబాయ్ ఇంకా ఏదో దాడి చేస్తూనే ఉన్నాడు. "నువ్వు నిజానికి అమెరికా వెళ్ళి బతికిపోయావు. నేను చివరి రోజుల్లో నావాళ్ళ దగ్గర ప్రశాంతంగా కాలం గడుపుదామని కలకత్తా వస్తే. ఏముందిక్కడ? శిధిలమై పోతున్న నగరం. చచ్చి పోయిందిరా కలకత్తా. దాని శవాన్ని వీళ్ళు డేగల్లాగా పీక్కుతింటున్నారురా జోంటూ! రోజుకి పది గంటలు కరంటు ఉండదు. స్వేచ్ఛగా ఊపిరి కూడ పీల్చలేం-కాలుష్యం, అంతా మురికి - ఇక ఇన్‌ఫ్లేషను. తృప్తిగా తిండి కూడా తినలేక పోతున్నాంరా. సిగ్గు పడాలి - అందరూ ఉత్త పనికిమాలిన వాళ్ళయిపోయారురా!"

నాకు షేజో బాబాయ్ మీద ఒక్కసారిగా అభిమానం ముంచుకొచ్చింది. ఆమాటలు విని నాకెందుకో సంతోషమేసింది. మేమందరం తనని తప్పుగా అర్థం చేసుకొన్నామేమో. నిజానికి తనే తెలివైన వాడు. స్థిమితమైన వ్యక్తిత్వం. మనదే అర్థంలేని పనికిమాలిన ప్రపంచం.

కానీ కొన్ని రోజుల్లోనే షేజోబాబాయ్ నేననుకొన్నది తప్పని రుజువు చేశాడు.

ఆరోజు, ప్రొద్దున్నే మా పిన్ని గారింటి దగ్గర్నుంచి కబురొచ్చింది. షేజోబాబాయి మమ్మల్నందర్నీ వదలిపెట్టి వెళ్ళిపోయాడు. అప్పుడు కూడా తనదైన తరహాలోనే పోయాడు మాషేజోబాబాయ్.ఆరోజు సాయంత్రమే మాకజిన్ కాకోలీ పెళ్ళి జరగాల్సి ఉంది.

*With Best Compliments from*

**MARADANI MOHAN KUMAR (BABU)**

Prop : **M/s. Maheswari Engineering Systems**
26-18-11, Pasalavari Street, Gandhi Nagar, Vijayawada - 520 003

Contact with

**BHEL Power Sector**
Southern region, VTPS / APSEB
Telecomunications
Electrical, Mechanical, Civil, Supplies,
Service & Transport Contractory

# కురూపి


## కొడవటిగంటి కుటుంబ రావు

నవలా పరిచయం పి. సత్యవతి

### ఆహ్వానం ఈ నెల ఏరిన ముత్యం

కనకం కథా రచయిత. వ్రాయడం అతని జీవితంలో విడదీయరాని భాగం. అతనికి జీవితమూ, రచనా ఒకటే. అతని రచనల్ని విమర్శించడం అంటే అతని జీవితాన్ని విమర్శించడమే. అతని కథలు చాలా మందిని ఆకట్టుకొన్నాయి. అందులో సూర్యనారాయణ ఒకడు.

సూర్యనారాయణ కనకాన్ని తన ఇంటికి ఆహ్వానించి ఎడ్రెస్ యిచ్చేడు. అతని ఇంటికి వెళ్ళడానికి బస్‌స్టాప్‌లో నిలబడి చుట్టూ జనాన్ని పరిశీలించిన కనకానికి అందరి ముఖాల్లో 'సెక్స్ యావ' వున్నట్లు తోచింది. అప్పుడు అక్కడ నిలబడిన ఒక అమ్మాయి అతన్ని చూసి పలకరింపుగా నవ్వింది. బొత్తిగా అందంలేని ఆఅమ్మాయి, అపరిచితుడైన తనని చూసి నవ్వడాన్ని వెకిలితనంగా భావించేడు కనకం. అందమైన అమ్మాయి అయితే నవ్వినా పరవాలేదనిపించింది. అతను ఎక్కిన బస్సే ఆమె ఎక్కింది. ఆమె దిగిన చోటే అతను దిగేడు. అప్పుడామె, 'మాఇల్లిక్కడే రండి వెడదాం' అని ఆహ్వానించింది.



"వద్దనుగానీ నాకు వేరే ఎంగేజిమెంటుంది" అని ఎడ్రెసు కాగితం చూపిస్తూ వెటకరించేడు కనకం ఆకాగితం తీసుకుని "ఇదే మా ఇల్లు" అన్నది ఆ అమ్మాయి "నేనెవరో తెలిసే పలకరించారా?" అంటే "తెలీకుండానే ఆహ్వానించాననుకున్నారా?" అని నిష్కల్మషంగా అంటుంది. అది మూగదెబ్బ కనకానికి.


ఆ అమ్మాయి సూర్యనారాయణ చెల్లిలు సరస్వతి. ఆమె ఎం.ఎ చదివి లెక్చరర్‌గా పని చేస్తోందని తెలిసినాక ఆమెపట్ల అతని ఆలోచన మారింది. ఆమె ముఖంలో అంద విహీనత కాక, తెలివి తేటలు కని

పించాయి. సరస్వతికి ప్రేమలో నమ్మకం లేదనీ, పెళ్ళి చేసుకోనంటోందనీ, సూర్యనారాయణ కనకంతో చెప్తాడు. పెళ్ళి చేసుకోకుండా జీవితాంతం వుండడం కష్టం అంటాడు. కనకం, వివాహం పట్ల ప్రేమ పట్ల తన అభిప్రాయాలు చెబుతాడు.

సూర్యనారాయణ భార్య జయలక్ష్మి సరస్వతి కన్న అందంగా వుంటుంది. ఆ విషయాన్ని ప్రదర్శిస్తుంది. ఆమె ప్రవర్తన అసహ్యంగా అనిపిస్తుంది కనకానికి. తరువాత ఒకనాడు సరస్వతి అతనికి పార్క్‌లో కనిపిస్తుంది. ఇద్దరూ, ఒక బెంచీ మీద కూర్చుని మాట్లాడుకుంటారు. 'కేవలం సెక్స్ దృష్టిలో చూస్తే తప్ప సరస్వతి అంత అందవికారంగా కనిపించదు' అనుకుంటాడు కనకం. ఆమెని తన వెంట ఎవరైనా చూస్తే ఎగతాళి చేస్తారేమోనని పించక పోగా, ఎవరన్నా కనిపిస్తే బావుండును అనిపించింది. కనకం కథల్ని గురించి సరస్వతి మాట్లాడుతుంది. అతని కథల్లో హీరోయిన్ లందరూ అందగత్తెలేననీ, అందమైన వాళ్ళు అల్పసంఖ్యాకులనీ, పాత్రలని అతను అల్ప సంఖ్యాక వర్గం నుంచి ఎన్నుకుంటాడనీ అంటుంది. కథలో శిల్పం గురించి చర్చిస్తుంది.

'అనాకారి గురించి కథ రాస్తాన'ని ఛాలెంజి చేస్తాడు కనకం. అందం గురించి చెప్పనవసరం లేదంటుంది ఆమె. 'అనాకారి' అని గట్టిగా చెప్పి వ్రాస్తానంటాడు. సరస్వతి అతని ఆలోచనలని కదిపింది. సరస్వతి విసిరిన ఛాలెంజి, ఆమె తనని గురించే కథ వ్రాయమన్నట్లు అనిపించింది.

సూర్యనారాయణకి ట్రాన్స్‌ఫరయింది. అసందర్భంలో తన వదినె జయలక్ష్మి గురించి కనకానికి చెబుతుంది సరస్వతి. ఆమెకి ఇల్లు సర్దుకుని చక్కగా వుంచుకోవడం చేతకాదనీ, అద్దం మీద కుంకం మరకలు కూడా తుడవదనీ, తనకు ఉద్యోగం రాకముందు సరస్వతిని సూటిపోటి మాటలనేదనీ, సంపాదించడం ప్రారంభించాక తగ్గించిందనీ, పిల్లలకి సరస్వతి చాలా మాలిమి. ఈ ట్రాన్స్‌ఫర్ వల్ల వాళ్ళ కుటుంబానికి ఆర్థికంగా నష్టం అనీ చెబుతుంది. సరస్వతి ఒంటరితనం, ఆమెలోని భావుకత్వం, ఓర్పు అర్థం చేసుకుంటాడు కనకం.




సూర్యనారాయణ కుటుంబం తరలి వెళ్ళేటప్పుడు సరస్వతితో పాటు తను కూడా రైల్వేస్టేషన్‌కు వెడతాడతను. వారి పిల్లలపట్ల సరస్వతి ఎంత ప్రేమ పెంచుకున్నదీ అతనికి అర్థం అయింది. స్త్రీ పురుషుల ప్రణయ ప్రేమలో తప్ప ఇతర ప్రేమలలో సరస్వతికి నమ్మకం వున్నట్లు అర్థం అయింది. ఆమె ఇంట్లో ఒంటరిగా వుండలేదనే విషయం అర్థం చేసుకుని తన ఇంటికి ఆహ్వానించేడు.

మళ్ళీ అక్కడ కనకం కథల చర్చ జరిగింది. అతను వ్రాసిన అనాకారి హీరోయిన్ కథ మీద.

అతని కథ మీద ఆమె వ్యాఖ్యానం విని, 'బుర్ర తిరిగి పోయిందతనికి! అతను తనకే ఆశ్చర్యం కలిగించేలా సరస్వతిని చప్పున దగ్గరకు లాక్కుని ముద్దు పెట్టుకున్నాడు. అతన్ని తోసేసి 'థాంక్స్' అని వెళ్ళిపోయింది సరస్వతి.

కనకం ఏదోపని మీద హైదరాబాదు వెళ్ళాడు. అక్కడ అనుకోకుండా సూర్యనారాయణ కనిపించాడతనికి. అతను హడవుడిగా హాస్పిటల్‌కి వెడుతున్నాడు. అతని కూతురికి బ్రెయిన్‌ఫీవర్ హాస్పటల్‌లో చేర్చారని చెప్పాడు. అతనితో పాటే హాస్పటల్‌కి వెళ్ళాడు కనకం. సూర్యనారాయణ కూతురు చనిపోయింది. అతను వెంటనే మద్రాసు ప్రయాణం అయ్యాడు. సరస్వతికి ఆపిల్లతో వున్న అనుబంధం అతనికి తెలుసు.

సరస్వతిని తన ఇంటికి తీసుకుని వచ్చి ఓదార్చేడు తలనిమిరాడు.

"నాకీ సేవంతా ఎందుకు చేస్తున్నారు?" అని అడిగింది సరస్వతి

"అటువంటిదేమీ లేదు. నాది కూడా మోడు బ్రతుకే నాకే అటువంటి కష్టం వస్తే అర్థం చేసుకుని ఆదుకునే వాళ్ళుంటే వద్దంటానా?" అంటాడు.

నిద్రపట్టిన సరస్వతి అతని డొక్కలోకి దూరింది. "తాను సరస్వతికి తల్లి అయినట్లు తోచి నవ్వొచ్చింది" కనకంకి.

ఇది "కురూపి" కథ

ఆర్జన మొగవాడి ప్రయోజకత్వం, అందం ఆడదాని ప్రయోజకత్వంగా చలామణీ అయ్యే సమాజంలో అందహీనత



సినీతారలు చాలామంది బ్లాక్ మనీ, అసూయద్వేషాలు, మెగాలోమేనియా, విచ్చలివిడి సంబంధాలు, స్కాండల్స్ రొంపిలో కూరుకొని పోయుంటే షబనా ఆజ్మీ మాత్రం వీళ్ళందరికి భిన్నంగా సినీపటాటోపమేమీ లేకుండా సంఘసేవలో చురుగ్గా పాల్గొంటూ అందరి ప్రసంశలూ పొందుతోంది. ఈ మధ్యజరిగిన బొంబాయి అల్లర్ల బాధితులకు ఎన్నోవిధాలుగా సహాయ పడిన షబనాకు హేట్సాఫ్.

ఎటువంటి సమస్యగా వుంటుంది? శరీర గతమైన సౌందర్యం కాక, ఆత్మ సౌందర్యం హృదయసౌందర్యం మానవ జీవితంలో ఎటువంటి పాత్ర నిర్వహిస్తాయి, నిర్వహించాలి? అనే విషయం ఈ నవలలో కథా వస్తువు.

శరీర సౌందర్యం ప్రథమ వీక్షణ లోనే ఆకర్షిస్తుంది. హృదయ సౌందర్యాన్ని అర్థం చేసుకోడానికి సమయం కావాలి. వ్యక్తి సాన్నిహిత్యంలోనేగానీ అది అవగతం కాదు. సరస్వతిపట్ల కనకం అభిప్రాయాలలోని పరిణామక్రమాన్ని కుటుంబరావుగారు చాలా నేర్పుగా చిత్రించారు. ఈ చిన్న నవల (లేక పెద్ద కథ)లో మొదట ఆమెపట్ల వెకిలిదనే భావం, ఇంటికి రమ్మని పిలిచినప్పుడు ఆమెను చాలా చవకగా జమకట్టి వెటకారం చెయ్యడం, ఆమె చదువుకున్నదనీ లెక్చరర్ అనీ తెలుసుకున్నప్పుడు గౌరవం కలగడం, జయలక్ష్మికీ, ఆమెకూ కల వ్యత్యాసాన్ని గుర్తించడం, తన కథల పట్ల ఆమె అభిప్రాయలు చెప్పినప్పుడు ఆమెలోని నిస్సంకోచం, ధైర్యం, స్నేహశీలం గుర్తించడం, పిల్లల్నీ, అన్న సంసారాన్నీ ఓర్పుతో సరిదిద్దుతున్న సరస్వతిపట్ల అభిమానం పెరగడం, ఇలా వరుసగా అతని భావపరిమాణాలను చిత్రిస్తారు కుటుంబరావుగారు. సరస్వతి, సుందరి అనే తమళ రచయిత్రిని పరిచయం చేస్తుందతనికి. ఆమె ప్రవర్తన గురించి, "సుందరి హృదయాలను దొంగిలించగలది కాదు" అనుకుంటాడు. అతని ఎదుట ప్రశ్నార్థకంగా నిలిచింది సరస్వతే

సరస్వతిపట్ల అతనికి క్రమక్రమంగా ఆత్మీయతాభావం పెరుగుతుంది "అనాకారి హీరోయిన్" కథ చర్చ తరువాత అసంకల్పితంగా ఆమెని ముద్దు పెట్టుకుంటాడతను.


ప్రేమలపట్ల, బంధుత్వాల పట్ల నమ్మకంలేని వాడు కనకం ప్రేమించే శక్తిని కోల్పోయిన వాడు అటువంటి జడ హృదయునితో ఆత్మీయతను జనింపజేసిన శక్తిమంతురాలు సరస్వతి.

ప్రస్తుతం ప్రపంచమంతా చీడలా వ్యాపించిన వస్తు వ్యామోహ సంస్కృతిలో, 'స్త్రీ' అందం వ్యాపార వస్తువుగా మారింది. ప్రబంధాలలో స్త్రీల అంగాంగ వర్ణనలు వుంటే ఈనాటి వ్యాపార ప్రకటనలలో 'బ్లో అప్‌లు' వుంటున్నాయి. స్త్రీలోని ప్రేమించే స్వభావాన్ని, హృదయ సౌందర్యాన్ని, భావుకతని కాక కాంక్షలు రేకెత్తించే శరీరాన్ని మాత్రమే చూడగలిగే స్థితికి సమాజం దిగజారింది. వ్యాపార సంస్కృతిలో భాగంగా కుప్పతిప్పలుగా మార్కెట్‌లోకి వచ్చిపడే సౌందర్య సాధనాలు, 'అందమైన యువతులు' కావాలనే ఉద్యోగ ప్రకటనలు, స్త్రీ శరీర సౌందర్యానికి పట్టం కడుతున్నాయి. సమాజం ఇంత పతనం కాక ముందే కుటుంబరావుగారు అందహీనతను గురించి, దానికి అంతగా ప్రాముఖ్యమివ్వనవసరం లేని తనాన్ని గురించి వ్రాశారు. ఈ నవలేకాక, ఇంకా కథ, కల్పిక కూడా ఇదే కథా వస్తువుతో ఆయన వ్రాయడం బట్టే, ఈ విషయం ఆయన్ని ఎంతగా ఆలోచింప జేసిందీ అర్థం అవుతుంది.

స్త్రీలలో సౌందర్య కాంక్ష పెంచి, వారి శక్తి సామర్థ్యాలని ప్రక్కదారి పట్టించే సంస్కృతిలో జీవిస్తున్న మనం, జీవితంలోని అనేక అంశాలలో 'అందం' ఒకటి మాత్రమేననీ, అదికాక ఇంకా ఎన్నో పట్టించుకోవలసిన విషయాలున్నాయనీ అర్థం చేసుకోడానికైనా చదివి తీరవలసిన నవల 'కురూపి' అందహీనత సమాజం సమస్యగా కాక వ్యక్తి సమస్యగా రూపొందుతున్నదనీ, దీనికి ఆధ్యాత్మిక పరిష్కారం తప్ప లేనేలేదేమోన అంటారు కుటుంబరావుగారు.

"అంద చందాలులేని భార్యలను ప్రేమించే భర్తలున్నట్లు నాకు చిన్నతనం నుంచీ తెలుసు నాకు తెలియనిదల్లా నేటి సమాజం కిందకి దిగుతున్నదో మీదకి ఎక్కుతున్నదో, నేటి యువకులు పైకి చూస్తున్నారో, క్రిందనే చూస్తున్నారో అది మాత్రమే" అని 'కురూపి'కి ఉపోద్ఘాతంలో వ్రాశారు ఆయన.

ఆత్మశోధనకైనా తప్పకుండా చదవవలసిన పుస్తకం 'కురూపి'!



**KUMAR**
Kumar Machine Tools
Rama Apartments,
D. No. 9225/B.PJN Road,
Tarapet,
Vijayawada - 520 001.

**DATTA**
Sri Datta Machine Tools
BRP Road Islampeta
Vijayawada - 520 001

**PRAVIN**
M/s. Pravin Equipments
Rama Apartments
PJN Road, Tarapet,
Vijayawada - 520 001

KUMAR : 62585
datta : 72014
pravin : 62585
Res : 62070

KUMAR MACHINE TOOLS
RAMA APARTMENTS,
D.No. 9225/ B.PJN ROAD, TARAPET,
VIJAYAWADA -520 001.

★ BACHI

# ఫెమినిజం ప్రగతి అంటే......?



## మహిళాశీర్షిక

"ఒక స్త్రీగా నాకు ఏ దేశమూ లేదు. అక్కర్లేదుకూడా. ఒక స్త్రీగా నేనే ప్రపంచానికంతటికీ చెందుతాను" అంటుంది వర్జీనియా ఉల్ఫ్.

స్త్రీకి జాతి, దేశం, సరిహద్దుల పరిమితులేమీ లేవనే భావం ఆదర్శప్రాయమైనదే. కానీ స్త్రీ ఉద్యమ చరిత్ర ఎక్కడైనా ఆయా దేశకాల పరిస్థితులతో ముడిపడి ఉంటుంది. స్త్రీకి గాని పురుషుడికి గాని అన్ని దేశాలలో సమానమైన రాజకీయ స్వేచ్ఛ ఎలాగైతే లేదో? అలాగే absolute ఫెమినిజం అంటూ కూడ ఏమి లేదు.

నిజానికి వర్జీనియా ఉల్ఫ్ తనని తాను ఎంత అంతర్జాతీయ స్త్రీగా ప్రకటించుకొన్నా ఆమె శైలి, నమ్మకాలు, అభిప్రాయాలు, అలవాట్లు, ఆమె కాలాన్ని దేశాన్ని ఆమె జీవించిన సాంఘిక స్థితిని ప్రతిఫలింప చేస్తూనే ఉంటాయి.

మన కుటుంబ వ్యవస్థ, మన చుట్టూ ఉండే సమాజం మనల్ని మన వ్యక్తిత్వాల్ని మనకు తెలియకుండానే తీర్చి దిద్దుతాయి. ఎన్నో సాంస్కృతిక, రాజకీయ ఉద్యమాల ప్రభావం కూడా మనపైన ఉంటూనే ఉంటుంది.

అందుకే స్థూలంగా అమెరికన్ ఫెమినిస్ట్ ఉద్యమానికి, ఇంకా ఫ్రెంచి, బ్రిటీష్ ఇతర యూరోపియన్ ఉద్యమాలకు మన భారతీయ స్త్రీ ఉద్యమాలకి హస్తిమశకాంతర భేదముంది.

స్త్రీలను మూఢాచారాలనుండి అపసవ్యమైన కట్టు బాట్ల నుండి సాంప్రదాయక బంధనాల నుండి తొలగించి సమాజాభివృద్ధిలో వీరు పాలు పంచుకోవటానికై మార్గం సుగమం చేయటానికి ప్రయత్నించే సాంఘిక ఉద్యమమే ఫెమినిజం.

స్త్రీకి కూడా శరీరం ఉంది. ----- దానికి వ్యాయామం ఇవ్వాలి.
ఆమెకు మెదడు ఉంది ----- దానికి జ్ఞానం ఇవ్వాలి.
ఆమెకు హృదయం ఉంది ----- దానికి అనుభవం ఇవ్వాలి.

చలం

ఏ దేశంలోనైనా రాడికల్ ఫెమినిస్టుల వలనే ఫెమినిజానికి సామాన్య ప్రజలలో గుర్తింపు వచ్చిందని ఒప్పుకోకతప్పదు. అయితే ఫెమినిజం పెడదారులు పట్టడానికి కూడా ఆ రాడికల్ ఫెమినిస్టులలో కొంతమంది కారణం అయ్యారు.

ఫెమినిజాన్ని absoluteగా భావించి ప్రపంచ మహిళా సౌభ్రాతృత్వం వంటి శుష్కపద ప్రయోగాలతో, ఆచరణ యోగ్యం కాని భావనలతో ఆదర్శాలతో నిర్వీర్యం చేయకుండా ఉండటానికి వివిధ దేశాల సమాజాల ప్రత్యేక చారిత్రక పరిస్థితుల నేపథ్యంలో ఫెమినిజాన్ని పరిశీలించ వలసిన అవసరం ఉంది.

ఫెమినిజాన్ని ఆంగ్ల ఫెమినిజం అనీ, ఫ్రెంచి ఫెమినిజం అనీ, యూరోపియన్ ఫెమినిజం అనీ, అమెరికన్ ఫెమినిజం అనీ లేబుల్స్ తగిలించడం వల్ల ఫెమినిజం పరిధిని ఆయా దేశ కాల పరిమితులలో కుదించబడే ప్రమాదముంది. లేదా కుహనా జాతీయ వాదుల చేతిలో వక్రీకరింపబడే అవకాశం ఉంది.

వివిధ దేశాలలో ఫెమినిస్టు ఉద్యమకర్తలు ఆయా దేశాల సాంఘిక సమస్యల్ని పరిష్కరించడంలో చురుగ్గా పాల్గొని సాంఘికాభివృద్ధికి చేయూతనిస్తున్నారు. బ్రిటన్‌లో 'గ్రీన్ హామ్ కామన్' ఘటన దీనికో మచ్చు తునక.

1981లో అమెరికా అణు మిస్సైళ్ళను గ్రీన్‌హామ్ పట్టణంలోని మిలటరీ స్థావరంలో నిలవ చేయటానికి ప్రభుత్వం ప్రయత్నించినపుడు కొంత మంది మహిళలు ఆ స్థావరానికి అడ్డంగా ఒక క్యాంపును నెలకొల్పారు. ఇప్పటికే ఆ క్యాంపును వంతుల వారీగా బ్రిటీష్ ఫెమినిస్టులు నిర్వహిస్తూనే

ఉన్నారు. అలాగే పశ్చిమ యూరప్ అంతా 80వ దశకం చివరలో వెల్లువలా వచ్చిన అణు యుద్ధ వ్యతిరేక శాంతి ఉద్యమాలకు ఈ గ్రీన్‌హామ్ ఘటన స్ఫూర్తినిచ్చింది.

అభివృద్ధి చెందిన దేశాలలో వాతావరణ పరిరక్షణ, కాలుష్య నివారణ ఉద్యమాలలో ఫెమినిస్ట్‌లు ప్రధాన పాత్ర వహిస్తున్నారు. ఫెమినిజం గురించి మనం మాట్లాడుకొనేటప్పుడు రాడికల్ ఫెమినిస్టుల గురించి కూడ చెప్పకోవలసి ఉంది.

ఏ దేశంలోనైనా రాడికల్ ఫెమినిస్టుల వలనే ఫెమినిజానికి సామాన్య ప్రజలలో గుర్తింపు వచ్చిందని ఒప్పుకోక తప్పదు. అయితే ఫెమినిజం పెడదారులు పట్టడానికి కూడ ఆ రాడికల్ ఫెమినిస్టులలో కొంతమంది కారణం అయ్యారు.

పురుషుడితో ఏమాత్రం సంబంధం లేని సర్వస్వతంత్రురాలైన స్త్రీని తమ ఆదర్శంగా కొంతమంది రాడికల్ ఫెమినిస్టులు భావిస్తే మరి కొంత మంది లెస్బియనిజాన్ని (స్వలింగసంపర్కం) ప్రచారం చేశారు. దానితో పాటుగా సాంఘిక అలవాట్లు, కట్టుబాట్లు, సంప్రదాయాలు ఏవైనా సరే వాటిని ఖండించడం, వాటికి ప్రతికూలంగా ప్రవర్తించటమే మరి కొంత మంది రాడికల్ ఫెమినిస్టుల పనిగా పెట్టుకున్నారు. మరి కొంత మంది పురుషుడిని ద్వేషించటానికి మాత్రమే ఫెమినిజాన్ని పరిమితం చేశారు. ఇటువంటి పోకడల వలన ఫెమినిజం ఇమేజ్‌కీ, స్త్రీ ఉద్యమాలకు హాని జరిగిన మాట నిజం.

ముఖ్యంగా అమెరికాలో ఫెమినిస్టు ఉద్యమ చరిత్ర రాడికల్ ఫెమినిజంతో ముడిపడి ఉంది. అయితే ఇటువంటి అవకతవక స్త్రీ వాద పోకడలను అధిగమిస్తూ ఆయా దేశాలలో ఫెమినిజం వర్తమాన సాంఘిక సమస్యలలో పాలు పంచుకుంటూ ముందుకు పురోగమిస్తూనే ఉంది. అయితే బ్రిటిషు స్త్రీ ఉద్యమ చరిత్ర సోషలిస్టు ఫెమినిజంతో ముడిపడి ఉంది. కాని మార్క్సిజం, ఫెమినిజాల కలయిక ఎన్నో సమస్యలకు, వివాదాలకు, భావ సంక్షోభానికి కారణం అవటం వలన చాలా మంది బ్రిటిషు ఫెమినిస్టుల మార్క్సిస్ట్ పడికట్టు పదజాల పరిధి నుండి సంక్లిష్ట భావాల అయోమయం నుండి ఫెమినిజాన్ని దూరంగా ఉంచి వారి వారి సాంఘిక సమస్యలతో, ఉద్యమాలతో అనుబంధాన్ని ఏర్పరచగలిగారు. అయితే, సోషలిస్టు సిద్ధాంతాలతో సహచర్యం వలన బ్రిటిషు ఫెమినిస్టులు తమ విశ్లేషణా సామర్థ్యాన్ని, నిశిత దృష్టిని మెరుగు పరుచుకోగలిగారు.

ఇక మన భారతదేశంలో ఫెమినిస్టు ఉద్యమం ఇంకా బాల్య దశలోనే ఉంది. అదైనా నగరాలకు మాత్రమే పరిమితమై ఉంది. అన్ని దేశాల ఫెమినిస్టు ఉద్యమ చరిత్రలని పరిశీలించి ఆ స్ఫూర్తి, అవగాహనలతో మన ఫెమినిస్టు ఉద్యమాన్ని మనమే మన సాంఘిక పరిస్థితుల కనుగుణంగా నిర్మించుకోవలసి ఉంది. ఇతర దేశాల ఫెమినిస్టు ఉద్యమ రీతులను తెలుసుకున్నపుడు మన ఫెమినిస్టు ఉద్యమ తీరుతెన్నులను నిర్వచించుకో గలుగుతాము.

ఈ ప్రయత్నంలో భాగంగానే ఫెమినిస్టు ఉద్యమానికి ఆద్యురాలిగా భావించే సిమోన్ ది బోవా రాసిన సంచలనాత్మకమైన 'సెకండ్ సెక్స్'ను పరిచయం చేయబోతున్నాం.

స్త్రీ పురుష విభజన శారీరక సంబంధమైనదే తప్ప అదొక చారిత్రక ఘటన కాదని, ఈ రెండు శక్తులు కలిసిందే 'మనిషి' అని, 'సెక్స్' అనే పదాన్ని తరచుగా స్త్రీతో సంబంధాల విషయాలకే వర్తింప చేసినవాడు మగవాడని ఇది అతని అధికృతాధోరణికి నిదర్శనమని ఈమె అంటుంది. మానవ జాతిలో సగ భాగం అయిన మహిళలకు రాజకీయ, ఆర్థిక, లైంగిక భావ ప్రకటనా సంబంధమైన స్వేచ్ఛను, స్వాతంత్ర్యాన్ని ఆమె, తన పుస్తకం ద్వారా ప్రపంచ స్త్రీలకు బోధించింది. స్త్రీని బానిస బంధాల నుండి విముక్తం చేసేది కేవలం ఉద్యమాలే కాదని అందుకు తగ్గ మానసిక పరిపక్వతను కూడ స్త్రీ సాధించి స్వతంత్ర ఆలోచనతో వ్యవహరించి తన జీవితానికి తానే సాధికార వ్యాఖ్యాతగా మారాలని ఆమె అభిప్రాయం. స్త్రీ పురుషుల మధ్య అనుబంధాలు, అనుభూతులు, సుఖస్వప్నాలు, వాంఛలు, ప్రేమలు ఉంటేనే జీవితం సుఖదాయకం అవుతుందని ఈ పరస్పర ఆకర్షణను కోల్పోకుండా స్త్రీ పురుషులిద్దరూ వ్యక్తులుగా, స్నేహితులుగా, మానవులుగా పరిణతి చెందిన వారై కలిసి జీవించాలని ఆమె ఆకాంక్ష.

**అన్నిటికన్నా–విద్యకన్నా–ముఖ్యం– స్త్రీ స్వతంత్ర ఆర్జన. మనుష్యుల్నిగానీ, దేశాల్నిగానీ అణగదొక్కాలంటే, ఆర్థిక అసహాయత్వం ముఖ్యసూత్రం. అందుచేతనే స్త్రీ ముఖ్యంగా బానిస అయింది. తాను సంపాయించుకునే శక్తిలేక, తన పొట్ట పోషించుకోడానికి తగినపని విద్యని స్త్రీ సంపాయించిందా ఈ పురుష ప్రభుత్వం నేలకూలిందన్నమాటే! విద్య ఐనా స్త్రీకి ఆర్థిక స్వాతంత్ర్యాన్ని ఇయ్యకపోతే వృథా.**

**స్త్రీని బానిస చేసేది – లోక భయం. తిరగబడ్డ స్త్రీని గౌరవించరు. పైగా హింసిస్తారు. అందరికీ చులకనౌతుంది. కనక వేలవేలు స్త్రీలు తిరగబడితేగాని ఈ సంఘం కళ్ళు తెరిచి స్వతంత్ర ఐన స్త్రీని గౌరవించడం నేర్చుకోదు.**

**—చలం**


# ద సెకండ్ సెక్స్

రెండవ ప్రపంచ యుద్ధానంతరం ప్రాచుర్యంలోనికి వచ్చిన అస్థిత్వవాద ఉద్యమ ఫలాలలో సిమోన్ ది బోవా రచించిన 'ద సెకండ్ సెక్స్' ఒకటి.

స్త్రీ వాద సాహిత్య అధ్యయన పరులకిది పెద్దబాలశిక్ష అయినప్పటికీ ఈ పుస్తకం కేవలం ఫెమినిస్ట్ దృక్కోణంలో నుంచి రాసినదికాదు. 'స్త్రీ'ని అర్థం చేసుకోవడానికి, స్పష్టంగా అవగాహన చేసుకోవడానికి ఉపకరించే మహత్ గ్రంథం యిది. - 1949లో వెలువడిన ఈ పుస్తకం తరువాత ఫెమినిస్ట్ సాహిత్యం చాలా వచ్చింది. జర్మేన్ గ్రీర్, షీలా రొబొతమ్, ఇంకా కొంతమంది రాసిన పుస్తకాలెన్ని వున్నా, ప్రతి 'స్త్రీ' తానెవరో, సంఘంలో తన ప్రతిపత్తి ఏమిటో తన శరీరం ఏమిటో - తనకీ పురుషునికీ వుండవలసిన సాంఘిక సంబంధాలు ఎలా వుండాలో తెలుసుకోవాలంటే 'సిమోన్ ది బోవా'ని అవశ్యం చదవాలి.

తర తరాలుగా సమాజంలో 'స్త్రీ'ని గురించి పాతుకుపోయిన అపోహలనీ, అపార్థాలనీ ఖండిస్తూ, స్త్రీ పురుషులమధ్య వుండవలసిన లైంగిక, సామాజిక సంబంధాలకు కొత్త రూపం కల్పిస్తూ, సంకోచరహితమైన తన బాణీలో ఆలోచనా ప్రేరితంగా వ్రాసిన పుస్తకం 'ద సెకండ్ సెక్స్'.

మానవజాతి జనాభాలో సగభాగం అయిన స్త్రీ ప్రతిపత్తిలో రెండవస్థానానికి నెట్టివేయబడడం, సమాజం పితృస్వామికంగా పరిణామం చెందిన తరువాతనేకదా! ప్రకృతి సహజంగా ఆమె పురుషునికన్నా తక్కువకాదు - కొన్ని పరిస్థితుల ప్రభావంతో, సంప్రదాయం పేరుతో, పురుషులు స్వార్థంతో ఆమెని రెండవస్థానానికి నెట్టివేశారు - ఈ స్థానభ్రంశం ఆమె జీవితంపై చావు దెబ్బతీసింది. ఆమె స్వతంత్ర ప్రతిపత్తికి రక్షణ లేకుండా చేసింది. ఆమె నివాసం అతని నీడలోనే సాగేలా నిర్ణయించింది. సమాన మేధాస్థాయి వున్నా, వృత్తి ఉద్యోగాలు చేస్తున్నా కూడా - అతని సరిసమానంగా నిలబడలేని స్థితి తెచ్చింది. ఆమె శక్తి యుక్తులను కుదించి వేసింది. అనేక సాంఘిక దురాచారాలకు పునాది వేసింది. స్త్రీ పురుషుల మధ్య వుండవలసిన సత్సంబంధాలను బలహీన పరిచింది. భరించేవాడు భర్త, భరింపబడేది భార్య అన్న సంప్రదాయం వేళ్ళూనింది. స్త్రీ అంటే సంతానోత్పత్తి యంత్రం అనీ, ఇల్లు చూసుకోవడం ఒక్కటే ఆమె కర్తవ్యం అనే సంప్రదాయం స్థిరపడింది. స్త్రీ జీవితంలో వచ్చిన ఈ పరిణామక్రమాన్ని సహేతుకంగా వివరిస్తూ, ఈ అపోహలన్నింటినీ ఖండిస్తూ, స్త్రీ శారీరక, మానసిక స్థితులనూ జీవిత దశలనూ, అనేక కోణాల లోనుంచీ విస్తృతంగా చర్చిస్తూ, ఆసక్తితో చదివించే ఈ పుస్తకంలోని ప్రధాన అంశాలన్నీ ఆహ్వానం పాఠకులకు అందిస్తాం.




ఈలోగా రచయిత్రి గురించి కూడా రెండుమాటలు....

సంప్రదాయ కుటుంబంలో, పారిస్‌లో 1908లో సిమోన్ జన్మించారు. తత్వశాస్త్రంలో పట్టా తీసుకుని కొంతకాలం అధ్యాపకురాలిగా పనిచేశారు. రెండవ ప్రపంచ యుద్ధానంతరం ప్రాచుర్యంలోకి వచ్చిన అస్థిత్వవాద ఉద్యమంలో సార్త్రెకి చేదోడుగా పనిచేశారు. గొప్పతత్వవేత్త అయిన జాపాల్ సార్త్రెకి అంతరంగ మిత్రురాలు, సహాధ్యాయి అయిన సిమోన్, పుస్తకంలో అస్థిత్వవాద ఛాయలు, పారిభాషిక పదాలు ఎక్కువగా కనిపిస్తాయి. 'ద సెకండ్ సెక్స్' అనే పుస్తకం 1949లో ప్రచురింపబడింది. ఇదికాక నవలలూ నాటకాలు కూడా సిమోన్ కలంనుంచి వచ్చాయి. యూరోపియన్ సాహిత్యానికి ఆమెచేసిన సేవలకు ప్రతిఫలంగా ఆమెకు 1978లో ఆస్ట్రియన్ స్టేట్ బహుమతి వచ్చింది. మదామ్ ది బోవా 1986లో మరణించారు. 1949కు ముందే రాయబడిన ఈ పుస్తకం ఇప్పుడు చదువుతున్నా ప్రతీస్త్రీకీ తన అనుభవాలే ఇందులోకి వెళ్ళినట్లు అనిపించడం ఈ పుస్తకం కాలాలకీ దేశాలకీ కూడా అతీతం అని తెలుసుకోవడానికే.

పి. సత్యవతి

# ఎవరెస్ట్ నెక్కిన

# సంతోష్ యాదవ్



హర్యానాలోని ఓపల్లెటూళ్లో మామూలు మధ్య తరగతి కుటుంబం నుంచి వచ్చిన సంతోష్ యాదవ్‌కి సాహసభరిత జీవితమంటే ఇష్టం.

ఆడవాళ్ళకి చదువు చెప్పించటానికి కూడ వెనుకాడే కుటుంబ సాంప్రదాయాన్ని ఛేదించి ఆర్థిక శాస్త్రంలో గ్రాడ్యుయేట్ అయిన సంతోష్‌కి చిత్రలేఖనం అంటే మంచి అభిరుచి వుంది.

ఒకసారి ఆరావళి కొండల్లో చిత్రాలు గీయడానికి వెళ్ళినప్పుడు అక్కడ పర్వతారోహణలో శిక్షణ పొందుతున్న వాళ్ళను చూచి తను కూడ మౌంటినీరింగ్ నేర్చుకొని శిఖరాల నధిరోహించాలనే బలమైన ఆకాంక్ష రేకెత్తింది.

"అపుడు ప్రకృతి నన్నావహించినట్లు అనిపించింది". అంటుంది సంతోష్.

వెంటనే తన తల్లితండ్రులను ఒప్పించి ఉత్తర కాశీలోని నెహ్రూ మౌంటినీరింగ్ సంస్థలో చేరింది.

అప్పటికి సంతోష్‌వయస్సు 18సంవత్సరాలే. విజయవంతంగా పర్వతారోహణలో ప్రాథమిక ఉన్నతకోర్సులను పూర్తి చేసిన సంతోష్ ఉత్సాహానికి పట్టుదలకు ఫలితంగా మొదటిసారిగా ఓ అంతర్జాతీయ బృందంతో కలసి 'కున్ కుణ్' పర్వతారోహణ చేసే అవకాశం వచ్చింది.

1990 లో 8448 మీటర్ల ఎత్తైన హిమాలయాల్లోని నసేర్ కాంగ్రి అనే పర్వతాన్ని విజయవంతంగా అధిరోహించి రికార్డ్ సృష్టించింది సంతోష్. ఆ శిఖరాన్నెక్కిన ప్రథమ మహిళ సంతోష్. ఆ సంఘటన ఆమె జీవితాన్నో మలుపు తిప్పింది.

ఆమె ప్రతిభకు సర్వత్రా ప్రశంసలూ, గుర్తింపు లభించాయి.

సరిహద్దు భద్రతా దళంలో ఆమెకు ఉన్నతోద్యోగం లభించింది.

చివరకు 1992 లో పర్వతారోహకు లందరూ కలలు కనే ఎవరెస్ట్ శిఖరాన్నధిరోహించి, అతి చిన్న వయసులో (24 సంవత్సరాలు) ఆ మహోన్నత శిఖరాన్నధిరోహించిన మహిళగా రికార్డు సృష్టించింది సంతోష్.

తను చేస్తున్న 'లా' డిగ్రీ పూర్తి చేయాలనీ IPS అధికారి కావాలనీ ఆమె ఆకాంక్ష.

అందరూ స్త్రీలు మాత్రమే పాల్గొంటున్న ఈ బృందంతో మళ్ళీ ఎవరెస్టును అధిరోహించాలని కూడా ఆమె అనుకొంటుంది.

---

ఒక సర్దార్‌జీ - ఒక తెలుగు వ్యక్తి కలసి రైల్లో ప్రయాణం చేస్తున్నారు.

ఆంధ్రా అతను తన చేతివాచీ తీయ డానికి ప్రయత్నించాడు. కాని ఎంతకూ రాలేదు.

సర్దార్‌జీ బలంగా నొక్కి లాగాడు. వాచీ బెల్ట్ వచ్చింది.

"మీ ఆంధ్రా వాళ్ళు గోధుమలు బాగా తినాలి. కాస్త బలం వస్తుంది." అన్నాడు ఎగతాళిగా

ఆంధ్రా వ్యక్తి చిన్నబుచ్చుకుని వూరు కున్నాడు.

కాసేపయాక ఆంధ్రా వ్యక్తి అలారం చైను లాగబోయాడు.

సర్దార్‌జీ చటుక్కున లేచి "మీ ఆంధ్రా వాళ్ళు బాగా గోధుమ రొట్టెలు తినాలి బలం రావాలంటే" అని నవ్వుతూ చైన్ బలంగా లాగాడు. రైలు ఆగిపోయింది. రైల్వేగార్డు టి.టి.ఇ వచ్చి ఊరికే చైను లాగి రైలు ఆపినందుకు 50రూపాయలు జరిమానా వేశారు. వాళ్ళు వెళ్ళిపోయాక ఆంధ్రా వ్యక్తి

"మీ సర్దార్‌జీలు కాస్త అన్నం తినాలి. మెదడుకు బలం చేకూరుతుంది." అన్నాడు.


---


ఒక కుర్రాడు రైల్లో కూర్చుని ప్రయాణం చేస్తున్నాడు. అతనికి ఎదురుగా ఒక ముసలామె కూర్చుని ఉంది.

అతను చాలాసేపు చూయింగ్‌గమ్ నములుతూనే ఉన్నాడు.

ముసలామె కాస్త ముందుకువంగి బిగ్గ రగా ఇలా అంది.

"పాపం ఇందాకటి నుంచీనువ్వేదో చెబుతూనే ఉన్నావు కాని నాకేం వినబ డడం లేదు నాయనా. నాకు చచ్చేంత చెవుడు."


A DOCTOR'S PRODUCT
ఎంతో రుచికరమైనది
మరెంతో ఆరోగ్యకరమైనది
MEDICATED
SAKTHI
NUT POWDER
శక్తి
వక్కపొడి
BEST FOR DIGESTION
50 ps.
MEDICATED
SAKTHI
NUT POWDER
* BACHI
శక్తి
వక్కపొడి
ఎల్లప్పుడు వాడండి
తయారుచేయువారు: డా.డి.యన్.రావు D.H.M. శక్తి ఇండస్ట్రీస్, విజయవాడ-1. ఎ.పి.




# చుక్కల ఆకాశం

—గౌరీవల్లభ్

> బాల్యంలో ఉన్నంత స్వచ్ఛమైన సంతోషమూ తాత్కాలికమైన విచారమూ మరెక్కడైనా ఉంటాయా?
>
> —ముల్క్‌రాజ్ ఆనంద్

నేస్తాలూ!

నా పేరు డుంబు. చుమ్కీ అంటే ఏమిటి? నానీ అంటే ఏమిటి? పింకీ అంటే ఏమిటి? బుడిగి అంటే ఏమిటి? అలాంటి పేరే డుంబు. అది నా ముద్దు పేరన్నమాట.

ముద్దు పేర్లకు కూడ మళ్ళీ ముద్దు పేర్లుంటాయి తెలుసా! చుమ్కీ నాకు బావ. అప్పుడప్పుడూ బడాయి కబుర్లు బాగా చెప్తాడు. అందుకని ముద్దుగా బడాయి బావ' అంటాను.

బుడిగి నన్ను 'ఒరేయ్ డుంబూ!' అని పిలుస్తుంది. బుడుగును ఆడపేరుగా మార్చి బుడిగి అన్నానని దానికి భలేకోపం. నన్ను 'ఒరేయ్' అనొచ్చా అంటే 'ఒభేషుగ్గా' అంటూ మూతి మూడు వొంకర్లు తిప్పుతుంది. 'మనిద్దరం ఒకే టైమ్‌కి పుట్టాం. నువ్వు పెద్దకాదుగా. అందుకని అనొచ్చు' అంటూ లాజిక్ మాష్టారిఫోజు పెడుతుంది.

నా వయస్సెంతంటారా? మూడో పదమూడో వుండొచ్చు. ముప్పయిమూడయినా తప్పలేదు. పక్కింటి ఆంటీకి నలభై ఏళ్ళంట. చాలామంది ఆంటీని 'బేబీ' అనే పిలుస్తారు. ముప్పయిమూడయినా నన్ను 'డుంబూ' అనే పిలవొచ్చుగా!

మేమందరం ఓ సాయంత్రం డాబా మీదికే చేరాం. చాపలమీద అటూ యిటూ దొర్లుతూ కబుర్లు చెప్పుకుంటున్నాం. ఇంతలో రాత్రయ్యింది.

ఉన్నట్టుండి - 'ఒరేయ్ డుంబూ! ఆ మెరిసే చుక్కల్ని లెక్కెట్టగలవా' అంది బుడిగి ఆకాశంకేసి చూస్తూ.


నాకు భలే కోపం వచ్చింది. కోపం 'ఒరేయ్' అన్నందుకో చుక్కల్ని లెక్కపెట్టలేనందుకో వాళ్ళకు తెలియలా! అలా తెలియకపోవటమే మంచిదిలే.

ఇంతలో మామయ్య డాబామీదికి వచ్చాడు. మామయ్య అంటే బుడిగి వాళ్ళ నాన్న. స్కూల్లో లెక్కల మాష్టారు.

'మీ నాన్న నడుగు. బళ్ళో లెక్కల మాష్టారుగా' అన్నాడు బడాయిబావ బుడిగికేసి చూస్తూ.

'ఏమిట్రా హడావిడి' అన్నాడు మామయ్య ప్రక్కనే కూర్చొని నాతల






నిమురుతూ. 'నీ ముద్దుల కూతురికే చుక్కలెన్నో లెక్కకావాలిట!' అన్నాడు చుమ్కీ. 'అదా సంగతి' అంటూ అంకెల కథ మొదలెట్టాడు మామయ్య.

అస్సలు మొదట ఉంటే ఉన్నట్లు లెక్క. లేకపోతే లేనట్లు లెక్క. తరువాత తరువాత కొంత కాలానికేమో రాతియుగంలో గులకరాళ్ళతో లెక్కలు కట్టటం మొదలయ్యిందన్నమాట. అప్పట్లోనేమో సంపద ఎక్కువ వుండేది కాదు. అందుకని అంకెలు కూడ ఎక్కువ వుండేవి కావు.

'మరి చుక్కలు వుండేవిగా' అంది పింకీ. పింకీ మాలో కొంచెం పెంకెఘటం. అందుకని దాన్ని అప్పుడప్పుడు నేను 'పెంకీ' అని పిలుస్తూ ఉడికిస్తూంటా. పెంకీని 'అది' అని నేను అనొచ్చులే. అది నాకంటే బోల్డెంత చిన్నది.

పింకీ ప్రశ్నకి మామయ్య ఇబ్బంది పడిపోయాడని నాకు తెల్సిపోయింది. అందుకని ఏదయినా గమ్మత్తుగా అనాలి.

'ఆరోజుల్లో బుడిగి లేదుగా చుక్కల్ని లెక్కెంటుమంటానికి' అని గమ్మత్తుగా అనేశా! అవును, అప్పుడప్పుడూ అలా గమ్మత్తుగా అంటానని మామయ్యకు నేనంటే భలే యిష్టం.

అప్పుడు మామయ్య చెప్పాడు - ఒకటికి ఒకటి కలుపుకుంటూ పోయి పదులు, వందలు, వేలు, లక్షలు, కోట్లు...... అలా అనంతం అంటూ లెక్కలు వెయ్యటం తెలియటానికి కొన్ని యుగాలు మారిపోయాయని. యుగాలంటే బోల్డన్ని సంవత్సరాలని మా బడాయి బావ యిదివరకే చెప్పాడులే.

అస్సలు మొదట్లో మందలో వున్న సొమ్ములెన్నని లెక్క పెట్టటం కోసం అంకెలు కావల్సివచ్చాయట. అప్పుడు సొమ్ములంటే ఆవులే!

వరసగా పేర్చిన గులకరాళ్ళతో కూడుతూ, తీసేస్తూ అంకగణితం కనుక్కున్నారు. క్రతువులకు హాజరయినవారిని లెక్కపెట్టేందుకు మునులకు అంకెలు కావల్సివచ్చాయి.

జకోస్లవేకియా అనే దేశంలో తోడేలు తొడ ఎముక చాలా పాతది ఒకటి దొరికిందట. దాని మీద ఐదు గీతలు, ఐదు గీతలు చొప్పున మొదటి వరసలో ఇరవై అయిదు రెండో వరసలో ముప్పయి వున్నాయట.

"అయితే అప్పటికే మనం యిప్పుడు నేర్చుకుంటున్న కూడికల పద్ధతి వున్నదన్న మాట" అంటూ ఆశ్చర్యం వెలిబుచ్చాడు చుమ్కీ.

మామయ్య మెల్లగా నవ్వి మళ్ళీ చెప్పుకుపోసాగాడు.

క్రీస్తుకు మూడువేల సంవత్సరాలకు పూర్వమే ఈజిప్టులో అంకెలను, సంఖ్యలను వాటి గుణకాలను కనుగొనేందుకు వీలుగా చేపలు, పక్షులు, పువ్వుల వంటి బొమ్మలు వాడేవాళ్ళు. అదే తర్వాత రిండ్ సంఖ్యల పద్ధతి కనుగొనేందుకు ఉపయోగపడింది. పిరమిడ్ కట్టేందుకు కూడ పనికి వచ్చింది.

క్రీస్తుకు పూర్వం ఆరవశతాబ్దంలోనే థేల్సు అనే మేధావి అర్ధవృత్తంలో గీసిన కోణం లంబకోణమని చెప్పేశాడు. గణిత శాస్త్రాన్ని మన జీవితానికి బాగా ఉపయోగపడేట్లు చేసిన ఆర్కిమెడీసుకు ఆయన గురువు.

చైనాలో పూర్వం లెక్కలు చకచకా చేసేందుకు 'ఎబకస్' అనే ఇసుక పళ్ళెం వాడేవారట.

ఇదంతా బుడిగి బుర్రలోకి పోతు

గాలి ఊయలల ఊగి
నీలి జలదముల తూగి
చుక్కలతో చంద్రునితో
చక్కనాడు కుంటుంటే
ఈ కులాలు, ఈ మతాలు
ఈ వాదాలు, భేదాలు
ఈ తగవులు, దారుణాలు
ఎందుకు, మాకెందుకు?

—బాలబంధు బి.వి.నరసింహారావు

న్నట్లు లేదు. చూపు యింకా చుక్కలపైపే వుంది.

'మామయ్యా! సున్నాని కనుక్కొన్నది మన భారతీయులేనటగా' అని అడిగాడు చుమ్కీ.

'అవును బాబూ! అంతేకాదు, అరబిక్ అంకెల్ని రూపొందించింది కూడ భారతీయులేనట! అక్షరాలలో వుండే లెక్కల్ని బీజగణితం అంటాంకదా. దాన్నే ఇంగ్లీషులో అల్‌జీబ్రా అంటాం. అది అల్‌జబార్ పేరు మీదుగా వచ్చింది.'

"ఐరోపా ఖండంలో, పైజా ప్రాంతంలో లియొనార్డో అనే మేధావి వుండేవాడు. ఆయనొక ప్రశ్న వేసాడు. జాగ్రత్తగా వినాలి" అని మామయ్య అనగానే అందరూ సర్దుకుకూర్చున్నారు.

కుందేలుజంట ఒకటి వుంది. అది నెలకు ఒక జత పిల్లల్ని కంటూ పోయింది. ఆ జత మళ్ళీ నెలకో జతపిల్లల్ని కంటూ పోతే సంవత్సరం పూర్తయ్యే సరికి ఎన్ని కుందేళ్లు అవుతాయి.

"8192 కుందేళ్లు." ఠక్కున చెప్పాడు చుమ్కీ. 'కరెక్ట్' అన్నాడు మామయ్య.అందరూ చప్పట్లు కొట్టారు. మామయ్య చుమ్కీ భుజం తట్టి మళ్ళీ చెప్పకుపోసాగాడు.

"యాంత్రిక గణనానికి శ్రీకారం చుట్టినవాడు జాన్ నేపియార్ క్రీస్తు శకం 1614వ సంవత్సరంలో అతడే లాగరిథమ్స్ మొదటి సారిగా ప్రచురించాడు."

ఇప్పుడు కళాశాలల్లో నేర్పే రకరకాల లెక్కలకు మూలపురుషుడెవరో తెలుసా - స్విస్ దేశీయుడు లియొనార్డ్ యూలర్ ఆ మహానుభావుడు మానవజాతికి లెక్కల ద్వారా జ్ఞానం అందించే ప్రయత్నంలో చేసిన అధిక కృషికి ఆయన గ్రుడ్డివాడయ్యాడు.

ట్రాన్సిస్టర్లు లెక్కల విషయంలో గొప్పమార్పులు తెచ్చాయి. కాలిక్యులేటర్లు, కంప్యూటర్లు వాడుకలోకి వచ్చాయి. ఒక్క సెకండుకు ముప్పై ఒక్క సంవత్సరాలకు మధ్య వున్న కాలం తేడాను 'నేనో' సెకండు అంటారు. కంప్యూటర్లు పని చేసే వేగాన్ని 'నేనో' సెకండ్లలో లెక్కలు కడతారు.

ఇంతలో అమ్మ పిలుపు - భోజనానికి రమ్మని. అందరం డాబా దిగుతున్నాం. బుడిగి ఒకటి, రెండు, మూడు అంటూ దిగే మెట్లు లెక్కపెట్టసాగింది. ●

*With Best Compliments From*

MARADANI MOHAN KUMAR (BABU)


**MAHESWARI**

**ENGINEERING SYSTEMS**

Contracts with
BHEL Power Sector
Southern Region
VTPS/APSEB
Telecomunications

Electrical, Mechanical, Civil Supplies, Service & Transport Contractors

# మాటల ఆట




## అడ్డము

1. పసిపిల్లను యిలా అంటారు (2)
3. అమ్మనాన్నని, నాన్ననాన్నని కూడ యిలాగే పిలుస్తాం (2)
5. మునుపటి గ్రామాధికారి (4)
8. గాంధీ తాతకే కాదు అరటికీ వుంది (3)
9. సరి సంఖ్య కాదు (3)
10. ఇదంటే ఆటగా వుందా? (2)
11. ఇది లేకపోతే నడవలేం (2)
12. ముక్కుమూసుకుంటే నేనా ఋషి అయ్యేది? (2)
15. స్కూల్లో ఇది కావాలంటే డొనేషను కట్టాలి (2)
16. 'మనీ' వుంటే మనీషికాజాలడు. అతని వెనుక ఎవరో కావాలి(1)
17. ఇది కొందరు గొప్పకు చేస్తే కొందరు గుప్తంగా చేస్తారు (2)
19. ఇది వేసుకుంటే నోరు పండుతుంది (2)
20. కవిత్వం చెప్తాడు (2)
22. 18 నిలువులో '0'తీసేస్తే ప్రవహిస్తుంది (2)
23. ఇది ప్రధానమని రహదారి స్లోగన్ (1)
24. రాజుకు యిది వుండి తీరాలటగా! (4)
27. వాసనవచ్చే ఒక పువ్వు (2)
29. ఇది వృధా చేయరాదు (4)
30. కాకి పిల్ల కాకికి ఏమిటట? (2)
31. దీపావళికి యిది కూడ కాలుస్తారు (2)
32. మా,ము,ము అంటే మాటయి పోతుందా? (3)
33. ఇది ఎవరయినా వేస్తే భరించలేం (2)
34. జడ అంత విసురుగా విసరకూడదు-వెనుకాముందూ పడుతుంది (2)
35. భయం కలుగకుండా యిచ్చేది (4)
36. పాత కవిత్వంలో ప్రాసతో పాటు యిదీ ముఖ్యమే (2)
37. నేరము చేసినట్లు భావించబడిన వాడు (3)
38. చదువురాని వాని వేలిగుర్తు తిరగబడింది (2)

నిర్వహణ 'రావెల'

## నిలువు

1. పాపం చేసినవాడు (2)
2. కలపతిరగబడితే మనం దాని మీద రాయొచ్చు (3)
4. పందెంలో గెలిచింది కుందేలుకాదు (3)
5. ప్రధాన మంత్రీ, ముఖ్యమంత్రీ వేరయినా ప్రధానమన్నా యిదన్నా ఒకటే! (3)
6. ఎల్లప్పుడూ (2)
7. బుడుగుకు స్త్రీవాచకము (3)
11. ఆడపిల్లలు కళ్ళకు పెట్టుకుంటారు (3)
13. దేనికయినా యిదే ప్రధానము (4)
14. అరిస్తే చుట్టాలు వస్తారా? (2)
18. కొండలే శివుని వాహనమా? (2)
21. స్కూల్లో ఉదయం, సాయంత్రం పీరియడ్లకి మధ్య వుండే సమయము (4)
25. గెలవట మంటే ఇది లభించటమే (3)
26. తప్పుచేస్తే వీపున పడేది (2)
27. 27 అడ్డం కాయ అయితే కిల్లీలోని పనికి వస్తుంది (4)
28. 31 అడ్డమే (2)
29. మనందరం కలిసివుండేది (4)
30. ముత్యాన్ని యిలా కూడ అంటారు (4)
33. అర్జునుని భార్య (3)



# అమేయ ప్రజ్ఞాశాలి-ఆల్బర్ట్ ఐన్‌స్టైన్

డా॥ మొర్జని
వెంకటేశ్వరరావు

ఎవరైనా అసాధారణ ప్రతిభా వంతుణ్ణి గురించి చెప్పేటప్పుడు ఆ వ్యక్తి పసివాడుగా ఉన్నప్పుడే జరిగిన కొన్ని అద్భుత సంఘటనలను, సన్నివేశాలను వివరించి, 'పువ్వు పుట్టగానే పరిమళిస్తుంది' అన్నట్లు అవన్నీ అతని ఉజ్జ్వల భవిష్యత్తుకి సూచనలని అనటం సర్వసాధారణంగా జరుగుతూంటుంది.

అయితే ఐన్‌స్టైన్ జీవితంలో అలాంటి సూచనలేవీ లేవనే చెప్పవచ్చు. అంతేకాదు, అతడు పుట్టినది జర్మనీలోని మ్యూనిక్ నగర సమీప గ్రామమైన ఉల్మ్‌కు చెందిన ఒక సామాన్య యూదు కుటుంబంలో, ఆ గ్రామానికిగాని, అతడు పుట్టిన 1879 మార్చి 14వ తేదీకిగాని ఏ విధమైన చారిత్రక ప్రాశస్త్యం లేదు. పైగా, పుట్టిన మూడేళ్ల వరకు మాటలు కూడా.రాకపోవడంతో అతని తలిదండ్రులు తమబిడ్డ మందబుద్ధి, అమాయికుడు కావడంచేత బ్రతకడం చేతగాని వాజమ్మయి పోతాడేమోనని చాలా ఆందోళన చెందేవారు.

అలాంటి ఐన్‌స్టైన్ కాలక్రమాన మాటలు నేర్చి, చదువుకోవడం మొదలు పెట్టాడు.

స్వభావరీత్యా అతనికి అలవిమాలిన సిగ్గూ బిడియం. తోటి పిల్లలతో కలిసి మెలిసి కాలక్షేపం చెయ్యడం సరదాగా తిరగడం ఆటపాటలలో పాల్గొనడంలాంటివేవీ చేసేవాడుకాడు. వారికానంద ప్రథమైన విషయాలు అతనిలో జుగుప్సను జనింపజేసేవి. ఉదాహరణకు-ఒకనాడు కవాతు చేస్తూ వీధివెంట వెళ్లే సైనికులను పిల్లలంతా మంత్ర ముగ్ధులై చూస్తూంటే, అల్‌బర్ట్ భయవిహ్వలుడై గజగజ వణికిపోయాడు. పెద్దవాడయ్యాక ఇలాంటి పోరాట రక్కసులలో తానుకూడా ఒకడు కానవసరంలేని ఏదైనా ఇంకొక చోటుకు తీసుకుపోవలసిందని మారాం చేశాడు తల్లితో దృక్పథంలోని ఈ అంతరంవల్ల ఇతర పిల్లలతో స్నేహంగా ఉండగలిగేవాడుకాడు. ఇతడెక్కువ సమయం ఒంటరిగాగడువుతూ, తనకైతాను సృష్టించుకున్న స్వప్న జగత్తులో విహరిస్తూ ఉండేవాడు.


అతని సహపాఠులు అతన్ని 'ఫాదర్ బోర్' అనే మారుపేరుతో పిలిచి అవహేళన చేస్తూ వుండేవారు. అతన్ని గురించి ఉపాధ్యాయులు వెలిబుచ్చే అభిప్రాయాలు అతని తలిదండ్రులను ఎంతో మనస్తాపానికి గురి చేసేవి.

దానితో అతని సహపాఠులు అతన్ని 'ఫాదర్ బోర్' అనే మారుపేరుతో పిలిచి అవహేళన చేస్తూ వుండేవారు.

అతన్ని గురించి ఉపాధ్యాయులు వెలిబుచ్చే అభిప్రాయాలు అతని తలిదండ్రులను ఎంతో మనస్తాపానికి గురిచేసేవి. కాని, ఐన్‌స్టైన్ అవేవీ పట్టించుకొనేవాడు కాదు. ఎప్పుడూ పాటలు వ్రాయడం, వాటిని ఎలుగెత్తి పాడుకుంటూ వీధులవెంట హాయిగా తిరగడం అతనికి చాలా సరదాగా ఉండేది.

పుట్టిన మూడేళ్ల వరకు మాటలు కూడా రాకపోవడంతో అతని తల్లిదండ్రులు తమ బిడ్డ మందబుద్ధి అమాయకుడు కావడం చేత బ్రతకడం చేతగాని వాజమ్మయి పోతాడేమోనని చాలా ఆందోళన చెందేవారు.

చిన్నప్పటినుండీ సంగీతమంటే చెవులు కోసుకునే వాడు ఐన్‌స్టైన్. గ్రంథపఠనం అతని కత్యంత ప్రాణప్రదమైన వ్యాపకం. అదే అతని ప్రపంచం-వాస్తవ ప్రపంచం కంటే ఎన్నో రెట్లెక్కువ యథార్థమైనది. అందుకే అతడు కాల సింధువుకు వారధి కట్టి శతాబ్దుల వెనక్కి వెళ్ళి యూక్లిడ్, న్యూటన్‌లాంటి సుప్రసిద్ధశాస్త్రవేత్తలు, స్పినోజా,డెకార్ట్ వంటి గొప్ప తత్త్వజ్ఞులు, షిల్లర్, గోటెలాంటి ప్రసిద్ధకవులు, బేతొవెన్, మోజార్ట్‌వంటి అసమాన సంగీత పారంగతుల జగత్తులో విహరిస్తూ, వారి స్నేహ మాధుర్యాన్ని ఆస్వాదిస్తూ తన పరిసరాలను మరచి పరవశించిపోయేవాడు.



పదిహేనేళ్ల చిరుప్రాయంలోనే ఐన్‌స్టైన్ గణిత తత్త్వ విజ్ఞాన శాస్త్రాల్లో మంచి జ్ఞానాన్ని సంపాదించుకున్నాడు. సంగీతంలోని అనుస్వరత, విజ్ఞాన శాస్త్రావిష్కృతమైన ప్రాకృతిక నియమానుశీలత, గణితములోని తర్క బద్ధతలను తలపోస్తూ మంత్రముగ్ధుడై పోయేవాడు. దీనితో మిగతా సబ్జెక్టులను–ముఖ్యంగా గ్రీక్, లాటిన్ భాషలను దాదాపు పూర్తిగా ఉపేక్షించడం జరిగేవి. పర్యవసానంగా ఒకనాడు "ఐన్‌స్టైన్ నీవెన్నటికీ ఎందుకూ కొరగావు" అని అతనిక్లాస్ టీచర్ అనడం, దానితో అతడు స్కూలు మానివేయడం జరిగాయి.

లౌకిక దృష్ట్యా విపరీతంగా కనబడే అతని ఈ ప్రవర్తనా సరళి అందరితోపాటు తండ్రికి కూడా వికృతంగా కనిపించింది. పైగా అదే సమయంలో తండ్రి వ్యాపారం కూడా దెబ్బతిని కుటుంబం చాలా ఇబ్బందులకు గురైంది. విసిగివేసారిన తండ్రి "ఊహామయ ప్రపంచం నుండి ఇకనైనా బైటపడి అక్కరకొచ్చే ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లాంటి ఏదైనా వృత్తి విద్యమీద మననును లగ్నంచేయవలసింది" అని మందలించాడు. ఆల్‌బర్ట్ హతాశుడయ్యాడు. ఎందుకంటే, తానొక వ్యాపారిగా బ్రతకడం అతని శరీరంలోని అణువణువుకూడా గర్హించే విషయంగనక. అలా అని తనకళ్లముందున్న యధార్థాన్ని కాదనడం ఎలా?

ఏమి చేయడానికీ పాలుపోక మథన పడుతున్న ఆకాలంలో ఒకనాడు ఎమర్సన్ వ్రాసిన వ్యాసంలోని 'ఏ మనిషైనా తన సహజ జ్ఞానంలో అజేయంగా నిలిచినప్పుడు ప్రపంచమే అతని దగ్గఱ కొస్తుంది' అనే వాక్యం చదివినప్పుడు, అతని సమస్యకొక చక్కని పరిష్కారం లభించినట్లయింది.

ఒకనాడు ఎమర్సన్ వ్రాసిన వ్యాసంలోని "ఏ మనిషైనా తన సహజ జ్ఞానంలో అజేయంగా నిలిచినప్పుడు ప్రపంచమే అతని దగ్గఱ కొస్తుంది" – అనే వాక్యం చదివినపుడు అతని సమస్యకొక చక్కని పరిష్కారం లభించినట్లయింది. ఆల్‌బర్ట్ పట్టుదల రెట్టింపు అయింది.

ఆల్‌బర్ట్ పట్టుదల రెట్టింపు అయింది.

గణిత, భౌతిక శాస్త్రాలు ప్రత్యేక విషయాలుగా స్విట్జర్లాండ్‌లోని జూరిక్ పాలిటెక్నిక్ అకాడమిలో టీచర్స్ సర్టిఫికెట్ కోర్సు చదవడానికి అతని తండ్రి అంగీకరించాడు. ఆ అకాడమి నిర్వహించిన ప్రవేశ పరీక్ష వ్రాశాడు ఐన్‌స్టైన్, కాని గ్రీక్‌లాటిన్ పేపర్లలో తగిన మార్కులు రానందున ప్రవేశం నిరాకరించబడింది. రెండవసారి మళ్లీ వ్రాసి అకాడమీలో సీటు సంపాదించాడు. అయితే అక్కడ కొనసాగుతున్న విద్యావ్యాసంగం అతని ప్రవృత్తికి సుతరామూ సరిపడక, అదొక చేదు అనుభవంగానే ఉండి పోయింది. క్లాసులకు గైరుహాజరై స్వంతంగా తన కత్యంత అభిమాన పాత్రమైన సైద్ధాంతిక భౌతిక శాస్త్రాధ్యయనంపై దృష్టిని కేంద్రీకరించేవాడు. కాలమంతా దానికోసం ఖర్చు చేనస్తూ ఇతర సబ్జెక్టులను పట్టించుకొనేవాడు కాదు.


చివరికి ఒక మిత్రుని లెక్చర్ నోట్సు తీసుకొని కంఠస్థం చేసి ఎలాగైతేనేమి పరీక్ష ప్యాసయ్యాననిపించుకున్నాడు.

తరువాత ఉపాధ్యాయుడుగా స్థిరపడదలచి ఉద్యోగాన్వేషణ ప్రారంభించాడు. కాని ఫలితంలేక పోయింది. స్విట్జర్లాండు పౌరుడు కాకపోవడం ఆ వైఫల్యానికి ఒక కారణమైతే, అతడు యూదు జాతీయుడవ్వడం మరొక కారణం.

చివరికి అంతకు పూర్వం తనకు నోట్సు ఇచ్చి ఆదుకొన్న స్నేహితుని తండ్రి సిఫార్సు పుణ్యమాయని 1901వ సంవత్సరంలో బెర్న్‌లోని పేటెంటాఫీసులో అతనికి గుమాస్తా ఉద్యోగం లభించడం, తాను అదే సంవత్సరం స్విస్ పౌరుడు కావడం–రెండూ జరిగాయి.

తాను ఇచ్ఛికంగా అధ్యయనం చేసిన సైద్ధాంతిక భౌతికశాస్త్రంతోగాని, అవసరార్థం చదివిన టీచర్స్ సర్టిఫికెట్ కోర్సుతోగాని, ఈ ఉద్యోగ బాధ్యత నిర్వహణకు ఎలాంటి సంబంధం లేదు. అయినప్పటికీ ఆ ఉద్యోగం జీవిక కోసం వెతుక్కోవలసిన అవసరాన్ని తీర్చడమేగాక, తీరిక సమయంలో–ఉద్యోగ నిర్వహణ,గంట కంటే ఎక్కువ పట్టేదికాదు–తనకు ప్రీతిపాత్రమైన శాస్త్ర పరిశోధనలను కొనసాగించడానికి దోహదకారి అయింది. పెన్సిల్, పేపర్, మేధ తప్ప మరే ఇతర పరికరాల అవసరం లేకపోవడంతో అతని పరిశోధనా వ్యాసంగం దాదాపు నిరాఘాటంగా జరిగిపోయింది.

భౌతిక శాస్త్ర ప్రపంచాన్ని ఒక కుదుపు కుదిపిన ఐన్‌స్టైన్ పరిశోధనల వివరాలు వచ్చేనెల తెలుసుకొందాం.


6
నెలలు
గ్యారంటీ
డిస్ట్రిబ్యూటర్స్:
ప్రాఫిట్ షూ కంపెని
హనుమాన్‌పేట విజయవాడ-520003

# అమృత్యువు వయసు 5200 ఏళ్ళు....

**అన్వేషి**

క్రీస్తు శకం 1991 వసంతకాలం. ఆస్ట్రియా దేశం. ఆల్ప్స్ మంచు పర్వతాలు, విహారం చేస్తున్న కొందరు ఔత్సాహికులకి ఓ మృతదేహం కనబడింది.

అది ఒక పురుషుడి శరీరం. మంచులో గడ్డకట్టుకుపోయి ఉంది. ఎక్కడా చెక్కు చెదరలేదు. చుట్టూ శిలలా పేరుకుపోయిన మంచును తవ్వి దేహాన్ని వెలికి తీయడానికి చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి.

అది ఒక పురుషుడి శరీరం. మంచులో గడ్డకట్టుకుపోయి ఉంది. ఎక్కడా చెక్కు చెదరలేదు. చుట్టూ శిలలా పేరుకుపోయిన మంచును ఊడబెరికి దేహాన్ని వెలికి తీయడానికి చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి.

ఆ వ్యక్తి లెదర్ బూట్లు, బట్టలు వేసుకున్నాడు. ఆ మంచు కొండల్లో ఒక అంతర్భాగంగా ఇమిడిపోయిన అతని శరీరాన్ని బయటకు తీయడానికి బోర్లు వేసే డ్రిల్లింగ్ యంత్రం ఉపయోగించాల్సి వచ్చింది. దాంతో మృతదేహం కొద్దిగా పాడయింది.



ఆమంచు కొండల్లోని వాతావరణాన్ని లాబరేటరీలో కృత్రిమంగా సృష్టించి, 6°C ఉష్ణోగ్రతగల ఛాంబరులో ఆ పురుషుడి శరీరాన్ని భద్రపరిచారు.

ఎవరా మనిషి?

ఎప్పుడు చనిపోయాడు?

ఎందుకు చనిపోయాడు?

ఎవరైనా చంపారా? ప్రమాదవశాత్తు చనిపోయాడా? లేక ఆత్మహత్య చేసుకొన్నాడా?

ఈ మిస్టరీని ఛేదించాలి

డిటెక్టివ్ కథలో చిన్న పెద్ద ఆధారాలెన్నింటితోనో జరిగిపోయిన సంఘటనని తెలివిగా ఊహించి అపరాధ పరిశోధకులు హత్య కేసుల్ని పరిష్కరిస్తారు.

అదే విధంగా ఎక్కడెక్కడినుంచో ఆస్ట్రియా చేరిన ప్రసిద్ధ పరిశోధకులు ఆ మృతదేహాన్ని గురించిన వివరాలు శోధించడం ఆరంభించారు.

పురాతత్వ శాస్త్రజ్ఞులు రేడియో కార్బన్ పద్ధతి ద్వారా ఆ పురుషుడు 5200 ఏళ్ల క్రితం చనిపోయాడని నిర్ధారించారు.

"మైగుడ్ నెస్!'

నమ్మటం కష్టంకదూ. ఎంత అద్భుతం! 5200 సంవత్సరాల కిందటమరణించిన ఆదిమ మానవుడి శరీరాన్ని ఏ మాత్రం చెక్కు చెదరకుండా తమ చలచల్లని పొరల్లో భద్రంగా పదిలపర్చాయి ఆమంచు శిఖరాలు.

ఆ మృతదేహం అంతపురాతనమైనదనే వార్తప్రపంచ వ్యాప్తంగా విపరీతమయిన ఆసక్తిని

రేకెత్తించింది.

వివిధ రంగాలలో నిపుణులు ఆ ఆదిమ హిమ మానవుడి పుట్టు పూర్వోత్తరాలను శోధించి వెల్లడిస్తున్నారు.

అతని శరీరఛాయ ఎరుపు

సన్నగా ఉన్నాడు

పొట్టివాడు, అయిదడుగుల రెండంగుళాల ఎత్తు

ఇంకా ఆ మృతదేహం పక్కన లభ్యమైన పనిముట్ల ఆధారంగా ఆల్ప్స్ పర్వతశ్రేణి దక్షిణ భాగాన గల ఇప్పటి ఇటలీదేశ ప్రాంతం అతని స్వస్థలమని నిర్ధారించారు. (సోనియాగాంధీకి ఈ పరిశోధనపట్ల మనకంటే ఎక్కువ ఆసక్తి కలిగి ఉండాలి)

పలువరసనీ, తలలోని ఎముకల్నీ పరీక్షించడం ద్వారా ఆ పురుషుడి వయసు 25-40 సంవత్సరాల మధ్య ఉంటుందనే నిర్ణయానికొచ్చారు.

అతని మెదడుకీ ఇప్పటి మనమెదడుకీ పెద్దగా తేడా ఏమీ లేకపోవడం వల్ల మనకుండే సాధారణ తెలివితేటలన్నీ అతనికి కూడా ఉండే ఉంటాయి.

ఇకపోతే, అతనెలా చనిపోయాడు?

ఆల్ప్స్ పర్వతాలమీద కాలి నడకన 3000 మీటర్ల పైకెక్కి చచ్చిపోయినట్లు చెప్పారు.

అయితే అలసిపోయి చనిపోయాడా? తనే ఆత్మహత్యచేసుకొన్నాడా? లేక ఎవరైనా చంపారా?

ఎవరైనా చంపారనుకోవడానికి భౌతికమైన గాయాలేమీ లేవు. ఒక్కడే ఉండి ఉండాలి.

తనొక్కడే ఆ గడ్డకట్టే చలిలో ఆ మంచు కొండల్లో అంత పైపైకి ఎందుకెక్కి ఉంటాడు?

ఆపర్వత శిఖరాల నధిరోహించాలనే తృష్ణ ప్రేరేపించి ఉండవచ్చు. శిఖరాగ్రానికెక్కి అక్కడేముందో తెలుసుకోవాలనీ, అంత ఎత్తునించి కింద నేలమీదకు చూడాలనే

**తనొక్కడే ఆగడ్డకట్టే చలిలో ఆ మంచు కొండల్లో అంత పైపైకి ఎందుకెక్కి ఉంటాడు?**

ఉత్సాహం వల్ల ఎక్కి ఉండవచ్చు. అంతటి ఆసక్తి, జిజ్ఞాసే కదా ఎందరో శాస్త్రజ్ఞుల మహత్తర ఆవిష్కరణలకూ, ఎన్నో భూభాగాలు ప్రదేశాలలోకి చొచ్చుకపోడానికీ, చివరికి ఆ చంద్రుడి మీద మానవుడు అడుగు పెట్టడానికి ప్రధానమైన ప్రేరణ.

సాధారణంగా మంచుకొండల్లో చనిపోయిన వ్యక్తుల శరీరం తెల్లగా అయిపోతుంది. కాని మన మంచు మనిషి శరీరం అలా అవకపోవటం వల్ల, టిష్యూలు యధాతథంగా ఉండటంవల్ల మంచులో ఘనీభవించకముందే అతను డీ హైడ్రేషన్‌కు లోనయి ఉండాలని ఊహిస్తున్నారు.

పైగా అతని ఎడమచెవి ముడతబడి ఉంది. కానీ ఎక్కడా ఒత్తిడికి గురికాలేదు. ఏదైనా గట్టి వస్తువును తలకింద దిండులాగా ఉపయోగించి విశ్రాంతి తీసుకోడానికి పపడుకొన్నప్పుడు అలా మడతబడటానికి అవకాశాలెక్కువ. ముఖంలోని ఎడమభాగం పరిశీలన వల్ల కూడ ఎడమ పక్కకు తిరిగి

> "చూడమ్మా! అబ్బాయీ, ఎటువంటి వస్తువు మీదను కాంతికిరణం పడితే పరావర్తన చెందుతుంది? అంటే అది వెనక్కి తిరుగుతుంది' అన్నారు. నాకింకా పరధ్యానం పోలేదు. ఇందాక చెప్పటం మర్చిపోయాను. వారిది బట్టతల, నున్నగా మెరిసిపోతోంది. ఆ క్షణంలో మా క్లాసు పాక కప్పులో నుంచి సూర్యకిరణం వారి నెత్తిన పడి పరావర్తనమైంది కాబోలు. ఇనస్పెక్టరుగారు వారి ప్రశ్న మళ్ళీ చెప్పగా నేనేమీ ఆలోచించకుండా 'బట్టతలండి' అన్నాను. క్లాసు గొల్లుమన్నారు.
>
> బారిష్టర్ పార్వతీశం

పడుకుని ఉండగా మరణించాడని తెలుస్తుంది.

వాతావరణం బాగులేకపోవటం వల్లనో మరెందుచేతనో అలసిపోయి కాసేపు విశ్రాంతి తీసుకోటానికి పడుకొని ఉండాలి. అలాగే నిద్రలోకి జారుకొని ఉండాలి. అలసట మూలంగా విపరీతమయిన చలిమూలంగా స్పృహ కోల్పోయి అలాగే ఆ మంచులో గడ్డకట్టుకుపోయి మరణించి ఉండాలని కొందరు శాస్త్రజ్ఞుల ఊహ.

అయితే ఆ మంచు మనిషి దుస్తులలో ఫంగస్ రూపంలో ఉన్న కొన్ని మూలికల అవశేషాలను పరిశీలించినప్పుడు ఆసక్తి కరమైన ఓ విషయం తెలిసింది. ఆ మూలికల్ని మనం ఇప్పుడు మత్తు కలిగించే మందుల తయారీలో వాడుతున్నాం. అందువల్ల ఆ పురుషుడు నిషా కలిగించే పదార్థాన్ని ఎకువ్కగా సేవించడం వల్ల స్పృహ కోల్పోయి చనిపోవటానికి కూడ అవకాశాలెక్కువగానే ఉన్నాయి.


ఆమృతదేహం మీద ఇంకా బయో కెమికల్ (జీవరసాయన శాస్త్ర) పరీక్షలు జరపలేదు. అప్పుడు కాని అసలెందుకు చనిపోయాడో స్పష్టంగా నిర్ధారణకాదు.


ప్రస్తుతం పాబో అనే పరిశోధకుడు ఆ పురుషుడి DNA నిర్మాణాన్ని పరిశీలించే ప్రయత్నంలో ఉన్నాడు. అతనిలో ఉన్న వైరస్‌ల జాడను పరీక్షించడంవలన ఆనాటి వైరస్‌ల గురించి విలువైన సమాచారం తెలిసే అవకాశం ఉంది.

చివరగా, ఆ మనిషి తన కుడిచెవికి ఒక లోహపు రింగును ధరించాడనటానికి ఆధారాలున్నాయి. మైకేల్ జాక్సన్, మరెందరో యువకులూ, అప్పుడప్పుడూ ఇక్కడ ఎన్టీఆర్ ఒక్క చెవికిమాత్రమే రింగు పెట్టుకోడం 'లేటెస్ట్‌ఫాషన్' కాదన్నమాట. ఆదిమ మానవుడికి కూడ, కనీసం మనకు తగిలిన మంచుమానవుడికి, ఒక చెవికి రింగు ధరించడం ఫాషనే.

# మువ్వల సడి

నాటక, నాట్య రంగాలలో ఆసక్తి కలిగించే వ్యాసాలను యీ రంగాలలో ప్రముఖులు అందిస్తారు.





జొన్నలగడ్డ హసీనా

ఒకసారి దేవతలందరికి వారి జీవితాల మీద తీరని అసంతృప్తిలాంటిదేదో బలంగా కలిగింది. ఇంద్రుణ్ణే వెంటబెట్టుకుని బ్రహ్మ దగ్గరకు వెళ్ళి, "అయ్యా! వినడానికి చూడడానికి చాలా యింపుగా ఉండే వినోద వస్తువునేదైనా ప్రసాదించండి" అని కోరారు.

బ్రహ్మ ఆలోచించాడు. ఋగ్వేదం నుంచి మాటనీ, సామవేదం నుంచి రాగాన్నీ, యజుర్వేదం నుంచి అభినయాన్ని, అథర్వవేదం నుంచి రసాన్ని తీసుకుని నాట్యం అని ఒ అయిదవ వేదాన్ని సృష్టించి వారికిచ్చాడు. అంటే నాట్యవేదం నాలుగు వేదాల్లోని నాలుగు ప్రాణాలను కలిపి రూపొందించిన అయిదవ వేదం అన్నమాట.

నాట్య శాస్త్రాన్ని రాసిన భరత మహర్షి నాట్యవేదం పుట్టుకను గురించి చెప్పిన కథ యిది. నాట్యశాస్త్రం క్రీస్తుకు పూర్వం రెండో శతాబ్దంలోనో మూడో శతాబ్దంలోనో పుట్టిందని పండితులంటారు. నాట్యంలో ప్రదర్శించడానికి వీలులేని శిల్పంగాని, యోగంగాని జ్ఞానంగాని కళగాని ఇలాంటి వాటి సమహార రూపమైన జీవితంగాని లోకంలో కనబడవని భరతుడన్నాడు. అంతేకాదు కష్టసుఖాలతో కూడిన జనజీవనాన్ని కళ్ళకు కట్టినట్లు చూపగలది హృదయపు లోలోతులను తాకగల ప్రక్రియ ఈ నాట్యమే అని కూడ అతడన్నాడు.

భరతుని నాట్యశాస్త్రం చాల గొప్పది. భారతీయ ఆలంకారిక గ్రంధాలన్నిటిలో అదే మొదటిది. అన్నిటికీ అదే ఆధారమైంది.

నాట్యశాస్త్రంలో నృత్యం అనే పదం లేనే లేదు. నాట్యం, నృత్తం అనే పదాలు మాత్రమే కనబడతాయి. నాట్యం అంటే నాటకం. అభినయ ప్రధానమైనది. నృత్తం అంటే మాటల ప్రసక్తి లేకుండా కరచరణ విన్యాసాలతో కూడింది. భరతుడి తరవాత అభినయ దర్పణం రాసిన నందికేశ్వరుడు మొదలైనవారు నృత్తాన్ని, నాట్యాన్ని కలబోసి, దానికి 'నృత్యం' అనే కొత్తపేరు పెట్టారు. భరత నాట్యం అని ఈనాడు మనం అనుకుంటున్న సంప్రదాయాన్ని నిజానికి భరత నృత్యం అనడమే సమంజసం.

నృత్తం, నృత్యం, నాట్యం అనే ఈ మూడు ప్రక్రియల్లో తాండవం లాస్యం అనే భేధాలున్నట్టుగా ప్రాచీనులు చెప్పారు. తాండవం ఉద్ధతంగా వుంటుందని అందువల్ల పురుషులే ప్రయోగించాలని లాస్యం సుకుమారంగా ఉంటుందని అందువల్ల స్త్రీలే ప్రయోగించాలని. వారన్నారు.

కాని ఏప్రక్రియనైనా సుకుమారంగా ప్రదర్శించగల పురుషులు, ఉద్ధతంగా ప్రయోగించే స్త్రీలు ఉండడం మూలాన ఈ విభేధం అర్ధవంతం కాదేమోననిపిస్తుంది.

భారతదేశంలోని అన్ని నాట్యశైలులకు మూలం జానపద కళలే. ఏభాషారాని, అందువల్ల ఏ శాస్త్రమూ చదవని జానపదుల మనసు పొంగులోంచి పుట్టినవే అన్ని శాస్త్రీయ కళలూ. అందువల్ల యీనాటి భరతనాట్యం, కూచిపూడి, కధక్, మణిపురి, ఒడిస్సీలాంటి శాస్త్రీయ నాట్యశైలులన్నింటికీ ఆధారం, ప్రాణం, జానపదకళా స్వరూపాలే అని గ్రహించాలి.

నిజానికి భాష పుట్టడానికి ముందరే నృత్తం పుట్టింది. అభినయం పుట్టింది. ఈ రెండూ కలిసిన నృత్యమూ పుట్టింది. ఆకాశంలో అందంగా ఆకారాలు మార్చుకుంటూ కదిలిపోయే మబ్బులను చూసో ఋతువు ఋతువునా కొత్త సొగసులను దిద్దుకునే ప్రకృతిని చూసో, కొండరాళ్ల సందుల వురవడిగా ప్రవహిస్తూ జలపాతాలు సృష్టించే సెలయేళ్ళను చూసో, పిడుగులు కురిసే భయంకరమైన ఆకాశాన్ని చూసో, అనాగరకమైన మనిషి స్పందించి ఎగసిపడే మనసుతో వేసిన చిందులే నృత్తానికి ఆధారం. ఆయా సన్నివేశాల్లో అప్రయత్నంగా అతిసహజంగా అతడి ముఖంలో కదలాడిన భావాలే అభినయానికి ఊపిరి. అందువల్ల శాస్త్రీయ కళల్ని అభిమానించి ఆరాధించే శాస్త్రీయ వాదులెవ్వరూ జానపద కళా ప్రయోగాల్ని అనాదరించనక్కర లేదు. తిరస్కరించనూ కూడదు. ●



# భారత శాస్త్రీయ సంగీతం

## మన అపురూప సంపద దాన్ని కాపాడుకుందాం

మాధురి

**ప్రాచ్య, పాశ్చాత్య సంగీత రీతుల్ని, భారతీయ జానపద సంగీతశైలిని పరిచయం చేసే శీర్షిక**

"సంగీతంలా ఆపాత మధురంగా ఉండాలని అన్ని కళలకూ ఒకే తపన."

-షోపన్ హవర్

అనగనగా ఒకరాజు. ఆరాజు శిల్పాలు చెక్కడం నేర్చుకోవాలనే కోరికతో సర్వజ్ఞుడైన ఓ రుషి దగ్గరికెళ్ళి శిల్ప శాస్త్రాన్ని నేర్పమని అడిగాడు. ముందు బొమ్మలు గీయటం వస్తే కాని శిల్పాలు చెక్కటం రాదన్నాడు రుషి.

"అయితే నాకు బొమ్మలు గీయటం నేర్పండి మహాత్మా" అన్నాడు రాజు.

"నాట్యం చేయటం వస్తే కాని బొమ్మలు గీయటం రాదుకదా?" అన్నాడు రుషి.

"ఓ మహారుషీ! అలాగయితే నాకు నాట్యంలో శిక్షణ ఇవ్వండ"న్నాడు రాజు.

"వాద్య సంగీతం వచ్చిన వాళ్ళే నృత్యం చేయగలర"న్నాడు రుషి.

"అయితే నాకు వాద్య సంగీతం నేర్పండి స్వామీ!" అన్నాడు రాజు.

"ఓ రాజా! నీకు పాడటం వస్తేకానీ వాద్య సంగీతం రాదు" చెప్పాడు రుషి.

"గాత్ర సంగీతమే కళలన్నింటికీ తలమానికమైనట్లయితే నాకు గాత్రకళా రహస్యాలన్నీ తెలియచేయండి మహర్షీ!" అనడిగాడు రాజు.

మన సాంప్రదాయిక కళలలో సంగీతానికి అందులోనూ గాత్ర సంగీతానికి ఎలాంటి సమున్నత స్థానమున్నదో ఈ కథ చెప్తుంది.

భారతీయ సంగీతం 'మెలడి (melody) ప్రధానమైన సంగీతం. ఒక ధ్వని తరువాత మరో ధ్వని శ్రావ్యంగా రంజకంగా సాగిపోతూ భావోద్వేగాన్ని కలిగిస్తాయి.

ఇందుకు భిన్నంగా విదేశీ సంగీతంలో అనేక ధ్వనులు ఒకేసారి సమాంతరంగా సంశ్లిష్టంగా ఏకమై పోయి సామరస్యాన్ని కలిగించటానికి ప్రయతిస్తాయి. ఈ విధమైన సామరస్యం (harmony) పాశ్చాత్య సంగీతానికి మూలాధారం.

మన వేదమంత్రాల నుంచి, 'న్నగా నాగా నాగారే...' అనే నాగాల పాట, చివరకు కుప్పలు నూర్చేటప్పుడు పాడుకొనే జానపదాల వరకు ఒకే ధ్వని ఆరోహణ అవరోహణలతో భావోద్వేగాలను రేకెత్తిస్తూ సుశ్రావ్యంగా (melodious) చలిస్తుంది. దీనినే రాగయుక్త గీతం అనుకోవచ్చు.

ధ్వని ఆరోహణ అవరోహణలలో వివిధ మార్పులు తేవటం ద్వారా అనేకానేక రాగాలను సృజించే మధురమైన 'మెలడీ'యే మన భారతీయ సంగీతం. సంస్కృత భాషలో 'రంజ్' అనే ధాతువునుండి రాగం అనే పదం పుట్టింది. రాగమంటే రంజింపచేసేది అని అర్థం. రంజింప చేయడానికి వీలైన ధ్వని సమాహారమే మన సంగీత సంప్రదాయం.

మన భాషకు వ్యాకరణమున్నట్లే మన సంగీతానికి కూడ వ్యాకరణముంది. ధ్వని

**భారతీయ సంగీతం మెలడి (melody) ప్రధానమైన సంగీతం. ఒక ధ్వని తరువాత మరో ధ్వని శ్రావ్యంగా రంజకంగా సాగిపోతూ భావోద్వేగాన్ని కలిగిస్తాయి.**

ఉచ్ఛ స్థాయినెలా అందుకుంటుంది? అధఃస్థాయి కెలా దిగుతుంది? అలాగే యీ ఆరోహణ అవరోహణలలో నాదం రేఖాకృతంగా సాగిపోతోందా లేక వక్రతమంగా మెలికలు తిరుగుతోందా? ఏ విధమైన ధ్వని ఎలాంటి ఆరోహణా వరోహణలతో అందమైన రాగాలనెలా రూపొందిస్తుంది? ఇవన్నీ కూలంకషంగా అధ్యయనం చేసిన మన ప్రాచీనులు శ్రవ్యమైన రంజింపచేసే అనేక రాగాలను సూత్రీకరించారు.

రాగంలో అంతర్లీనంగా లయ (rhythm) ఉంది. రాగయుక్తమైన గానానికి మనకు తెలీకుండానే చెయ్యో కాలో ఆడిస్తూ ఉంటాం. ఇదే క్రమంగా కాల విభజనతో తాళం వేసే పద్ధతికి దారి తీసింది. ధ్వని గమనంలో కాల విభాగాలూ విరామాలను ఎన్నో రీతులలో అధ్యయనం చేసి, రాగాన్నదుపు చేసే లయను 108 తాళాలుగా శాస్త్రీకరించారు మన పూర్వీకులు.

వేనవేల వత్సరాల భారతీయ పరంపరలో భాగమైన మన శాస్త్రీయ సంగీతాన్ని మనం అర్థం చేసుకోటానికి యీ రాగతాళాల భావన మొదటి మెట్టు.

ఎన్నో జాతులూ సంస్కృతులూ సమ్మిళితమై పరస్పరం ప్రభావితం చేసుకొన్న మన మాతృభూమిపై సంగీతంలో కూడ వివిధ ప్రాంతాల శైలులు కలసిపోయి మనకాలంలో హిందూస్తానీ, కర్ణాటక సంగీత సంప్రదాయాలనే రెండు ప్రధాన ప్రధాన స్రవంతులుగా కాశ్మీరు నుంచి కన్యాకుమారి వరకూ రసికుల హృదయాలను రంజింప చేస్తున్నాయి.

# సంగీతంలో శ్రుతి

సంగీతంలో శ్రుతులూ స్వరాలూ అని వాడుతూ ఉంటాం. అయితే శ్రుతీ స్వరమూ ఒకటి కాదు. ఒక తీగను వేలితో మీటగానే టింగు టింగు మని పలికే ధ్వనిని కంపనం లేకుండా వినబడే ఒకే ఒక ధ్వనిని -శ్రుతి అంటాం. ఈ 'టింగు' అనే ధ్వని కంపనాలతో పలికించి కొంతసేపు వినబడేటట్లు చేస్తే అది స్వరం అనిపించుకోవచ్చు. అనిపించుకోవచ్చు అని ఎందుకన్నానంటే, ఆ పొడవైన ధ్వని, (స్వరం), దానికి పైనా కిందా పలికే పక్కస్వరాలతో అనుకూలమైన చుట్టరికం కలిగా రాగంగా పలికినపుడు, దానికి రంజకత్వం కలుగుతుంది. స్వతహా రంజకత్వం కలిగిన శ్రుతిని స్వరం అని శాస్త్రజ్ఞులు అన్నారు.

పిల్లలు సంగీతం నేర్చుకునేటప్పుడు వాడే హార్మోనియం తీసుకుందాం. దానిలో ఒకటో మెట్టు నొక్కి వదిలేస్తే శ్రుతి. దానిపై వేలుంచినొక్కి కాసేపు పలికిస్తే స్వరం. ఒకటో శ్రుతి షడ్జం అనుకుంటే దానికి ఎనిమిదో తెల్లమెట్టుపై షడ్జం వున్న తారాస్థాయి షడ్జం అవుతుంది. క్రింది షడ్జాన్ని మధ్యస్థాయి షడ్జం అంటారు.

ఇప్పుడు హార్మోనియం ఒకటి శ్రుతితో సమంగా పలికే ఒక తంతిని (తీగ) ఒక స్టూలు మీద ఓ పక్క మేకుతో బిగించి, రెండో పక్క బరువుతో వేళ్లాడదీస్తే, ఆ తంతి పొడవు x లేక 1 అనుకుంటే, దానిలో సగం పొడవు తంతి, హార్మోనియం లోని పై షడ్జానికి సమంగా పలుకుతుంది. ఈ రెండు షడ్జాం చుట్టరికం ఏమిటంటే క్రింద షడ్జం తీగ పొడవు 1 అయితే పై షడ్జం తీగ పొడవు 1/2. అంటే మొదటి దానిలో సగం అన్నమాట. మరి ఈ స్థాయి ప్రమాణంలో మొదటి షడ్జానికి రెండోది రెండు రెట్లు.

ఈ రెండు షడ్జాలకు నడుమ పన్నెండు స్వరస్థానాలున్నాయి. ఆ పన్నెండు స్వరస్థానాల్లోను ప్రత్యేకమైన చుట్టరికంగల స్వరాలు ఏడుమాత్రమే. అవి స రి గ మ ప ద ని అనేవి.

స - షడ్జం
రి - రిషబం
గ - గాంధారం
మ - మధ్యమం
ప - పంచమం
ద - దైవతం
ని - నిషాదం

తెల్లమెట్లన్నీ నొక్కితే పలికే రాగాన్ని 'శంకరాభరణం' అంటారు. పక్కనున్న నల్లమెట్లు, ఈ తెల్లమెట్లుకంటే, కోమలములు గాని, తీవ్రములు గాని, అయి ఉండడంచేత వాటిని వికృత స్వరాలు అంటారు.

మన పిల్లలు సంగీతం నేర్చుకునేటప్పుడు, వేరే స్వరాలతో పలికే "మాయామాళవ గౌళ" రాగం వినబడుతుంది. దానికి ఒకటో మెట్టు పక్కనున్న నల్లమెట్టు రిషబం అవుతుంది. మూడవ మెట్టు 'గ' అవుతుంది. నాలుగోమెట్టు 'మ' అయిదో మెట్టు 'ప'. అయిదున్నర నల్లమెట్టు దైవతం అవుతుంది. (నల్ల మెట్టుని అర మెట్టు అంటారు.) ఏడో తెల్లమెట్టుపై ఈ 'మాయా మాళవ గౌళ' రాగానికి నిషాదం (ని) అవుతుంది.

> "ఇతనెవరో తెలుసా? కొడవగంటి కుటుంబరావు."
>
> రుక్మిణీనాథ శాస్త్రి నాకేసి ఎగాదిగా చూసి శ్వాస ఎగపీల్చి "కాదు!" అన్నాడు.
>
> "అదేమిటి?" అన్నాడు నన్ను పరిచయం చేసిన వ్యక్తి, ఆశ్చర్యంతో.
>
> "కుటుంబరావైతే కోరలూ, రక్తనేత్రాలూ, చేతిలో బరిశెలూ అవీ ఏవీ?" అని అడిగాడు రుక్మిణీనాథశాస్త్రి.

క్రింది షడ్జానికి పై షడ్జానికి నడుమ నుండే శ్రుతులు అనేకంగా ఉండడానికి అవకాశం ఉన్నప్పటికీ, అవి ఇరవై రెండు, అని భరతముని మొదలైన శాస్త్రజ్ఞులు చెప్పారు. శ్రుతులు ఇరవై రెండు, స్వరాలు ఏడు.


కాలక్రమాన ఇరవై రెండు శ్రుతులు అనే లెక్క, లెక్కమాత్రంగానే మిగిలి పోయి, ఆయా ప్రాంతాలలోని వాద్యాల ఏర్పాట్ల పరిణామంలో సంగీత ప్రయోగంలో పన్నెండు స్వరస్థానాలు, సప్తస్వరాలూ, అనే వాడుకరూపు దాల్చింది.

ఈ స్వరాల్లో చుట్టరికానికి అనుకూలం కాని కొలతలవల్ల శ్రుతి అపశ్రుతి అవుతూంటుంది. అపశ్రుతి కాని ఏకశ్రుతి ఒకటి, స్థాయినంతటినీ సప్త స్వరాలనూ పరస్పరం అనుబంధింప జేసేది ఒకటి ఉందనీ, మతుంగడు చెప్పాడు.

పురుష ప్రయత్నం వల్ల ప్రేరేపించబడిన ధ్వని, గాలి కదలికలవల్ల నాభినుండి, దేహాకాశంలో పైపైకి పొగవలె మెల్లమెల్లగా ఆరోహణ క్రమంలో వ్యాపిస్తూ, పరస్పరం చుట్టరికంగల సప్తస్వరాల సమ్మేళనమైన, ఒకే నాదంగా వినిపించేది శ్రుతి. ఇది మానవ శరీరం పలికేటపుడు గాత్రవీణ అంటారు. షడ్జ పంచమ, పంచమ షడ్జాలతో తంబురాపై పలికించే తెంపులేని నాదాన్ని 'శ్రుతి' అంటారు. ఆలాపనలో, స్వీకరించిన రాగస్వరాలకు చుట్టరికం కలవని, శ్రుతులేవైనా పలికితే వాటిని అపశ్రుతులంటారు.

సంగీతంలో 'శ్రుతి' అంటే ఏమిటో, శ్రుతులంటే ఏమిటో, వాటి నుంచి స్వరాలు ఏర్పడేది ఎలాగో స్థూలంగా మాత్రం ఈసారికి పరిచయం చేయడమైంది. క్రమంగా సంగీతంలోని ఇంకా లోతైన విషయాలను చదువరులకు రంజకంగా ఉండేటట్లు అందజేయడానికి ఈ శీర్షికను వినియోగిస్తాం.

—బాలాంత్రపు రజనీకాంతారావు.


Best compliments from
AMULYA FILMS
GANDHINAGAR
VIJAYAWADA -3
ALANKAR FILMS
GANDHINAGAR
VIJAYAWADA -3
★ BACHI

# ఆకృతి-ప్రకృతి

డా॥ సంజీవ దేవ్

ప్రాచ్య, పాశ్చాత్య చిత్రలేఖనం గురించి, పరిణామాల గురించి ప్రసిద్ధ చిత్రకారులు కళావిమర్శకులు ఈ శీర్షిక ద్వారా వివరిస్తారు

ఎన్నో ఆకృతులు, మరెన్నో ఆకృతులు,. ఆకృతులు మూడు విధాలు - నిలువు ఆకృతి, అడ్డ ఆకృతి, చతుర ఆకృతి.

సాధారణంగా చెట్లు మానవులు నిలువు ఆకృతులను కలిగి ఉంటాయి; జంతువులు నదులు అడ్డ ఆకృతులను కలిగి వుంటాయి.

ఆకృతిని రూపం అని కూడ అంటారు. ప్రకృతిలో అనేక వస్తువులు - సచేతన వస్తువులు అచేతన వస్తువులు.

ప్రతి వస్తువుకీ ఒక స్వరూపం వుంటుంది. వస్తువును గుర్తిస్తాం రూపాన్ని బట్టి, స్పర్శను బట్టి, వాసనను బట్టి, శబ్దాన్ని బట్టి, రుచిని బట్టి.

రూపంతో కూడిన ప్రతి వస్తువుకీ రంగు కూడ వుంటుంది. రూపం ఇస్తుంది వస్తువుకు సంబంధించిన భోగట్టా.

రూప భేదం ద్వారా వస్తు భేదాన్ని గుర్తించవచ్చు. ఇంద్రియాల్లో కళ్లూ కన్ను ప్రధానమైనది. ప్రకృతంతా దృశ్య జగత్తు.

దృశ్యాన్ని గ్రహించటానికి కన్ను అవసరం. ఒక రూపానికీ మరోరూపానికీ వున్న భేదాన్ని కన్ను మాత్రమే చూడగలదు.

రూపం అనేది ఒక వస్తువు ఏ ఆకృతిలో వున్నదో తెలుపుతుంది. అంధులు కూడ స్పర్శద్వారా వస్తు భేదాన్ని గ్రహించగలరు.

వస్తు లక్షణాన్ని సమగ్రంగా తెలుసుకోటానికి రూపం మాత్రమే చాలదు, రంగు కూడా ప్రధానం.

వస్తువుల భేదాన్ని రూపం తెలిపినట్లే రూపాల భేదాన్ని తెలుపుతుంది







రంగు.

కనుక ప్రకృతిలో వస్తు భేదం, రూప భేదం, వర్ణభేదం ఈ మూడూ ప్రధానమైనవి.

వస్తువు గద్యం లాంటిది; రూపం పద్యం లాంటిది. రంగు రాగం లాంటిది.

గద్యం విషయాన్ని విశదీకరిస్తుంది. పద్యం విషయాన్ని అందంగా విశదీకరిస్తుంది, రాగం విశదీకరణను దాటి ఒక అనుభూతిని ప్రసాదిస్తుంది.

అయితే, రంగులేని రూపం వుండదు. ప్రతిరూపం ఏదో ఒక రంగును కలిగి వుంటుంది.

అదేమాదిరి రూపంలేని రంగు కూడ ఉండదు. ప్రతి రంగూ కూడ ఏదో ఒక రూపాన్ని కలిగే వుంటుంది.

సాహిత్యం శబ్దాత్మకమైనట్లే, సంగీతం నాదాత్మకమైనట్లే చిత్రరచన రూపాత్మకం. ఇది దృశ్యకళ. రంగునూ రూపాన్నీ కలిపి రూపం అంటే సరిపోతుంది.

చిత్రం అనేది రూపకళ.

అందుకే చిత్రకారునికి శిల్పకారునికీ రూపప్రధానమైన వస్తు జగత్తు సృజనాత్మక ప్రేరణనిస్తుంది.

బాహ్యజగత్తునుంచి చిత్రకారుడు ప్రధానప్రేరణను పొందుతాడు.

అటువంటి ప్రేరణ మానవుని ఆకృతినుంచి రావచ్చు, జంతు ఆకృతినుంచి, పక్షి ఆకృతినుంచి, కొండల ఆకృతినుంచి, లోయల ఆకృతినుంచి ఇంకా వేటి ఆకృతి నుంచి అయినా రావచ్చు.

ఇటువంటిదాన్ని సంవేదన (Sensation) అంటారు.

దృశ్య జగత్తులో దర్శించిన రూపాలకు ప్రతి రూపాన్ని సృష్టిస్తాడు కనుక,

చిత్రకారుడు, చిత్రరచన అనేది ఎక్కువగా అనుకరణ కళ అన్నారు.

నిత్యజీవితంలో ఎదురైన ఎన్నో రూపాల్ని చిత్రిస్తాడు చిత్రకారుడు, కనుక చిత్రకారుడు కూడ రూపకారుడు.

కనుక ప్రతి రూపకారునీ కూడ వాస్తవవాది అనవచ్చు.

బాహ్యరూపానికి చిత్రంలోని రూపం ఎంత సమీప సారూప్యాన్ని కలిగివుంటే అది అంత నిపుణ చిత్రంగా ఎంచబడుతూ వచ్చింది.

భూలోకంలోని ప్రతిజీవిని, నిర్జీవిని కూడ వున్నది వున్నట్లు చిత్రంలో ప్రతిబింబించ కలిగితే ఆ చిత్రకారుడు గొప్ప చిత్రకారుడు అనిపించుకొనేవాడు.

చిత్రం చిత్రంగా కాక వాస్తవ జగత్తులోని వస్తువుగా గోచరించటమే ఉత్తమ చిత్రం అనిపించుకొనేది.

మన్నులోని, మిన్నులోని వైచిత్రి అంతా కూడ రంగులోను, రూపంలోను, చిత్రంలో ప్రత్యక్షం కావటమే చిత్రరచనలోని ప్రధాన లక్షణం లక్ష్యం కూడ అని.


కాని సృష్టిలోని ప్రధాన లక్షణం మార్పు. మానవుని ఆకృతి, ప్రకృతి, ఆలోచనలు, ఆశయాలు, అభిరుచులు, అనుభూతులు, వేదనలు, సంవేదనలు కాలాన్నిబట్టీ స్థలాన్నిబట్టీ మారుతూనే వుంటాయి నిరంతరం.

మానవజీవితం మారుతున్నపుడు జీవితంలోని ఒక భాగమైన కళ మారకుండా వుండదు.

మారకుండా వుంటే అది మానవ జీవితమే కాదు, రూపొందించబడింది కళయేకాదు.

మారుతుంటాడు కనుకనే మానవుడైనాడు, మారుతుంటుంది కనుకనే అది కళ అయింది.

ఇటువంటి మార్పులోని ప్రధాన లక్షణమే చిత్రకళలోని రూపాలు క్రమేణ వాస్తవరూపాలకు దూరమవుతూ కల్పనా రూపాలకు దగ్గరవుతూ రావటం.



బాహ్య జగత్తులో కనపడే వాస్తవ వస్తురూపాలే తిరిగి చిత్రంలో ప్రత్యక్షం కావటంలోని ఔచితి ఏమిటి? అభిన్నత్వం ఆశయంకాదు కళలో, కావాలి భిన్నత్వం కళలో.

కళంటే అనుకరణకాదు, మౌలిక సృజన.

ఈ ఆశయంతోనే ప్రారంభమైంది ఆధునిక చిత్రకళ.

సంవేదననుంచి కాక భావననుంచి కళ ప్రత్యక్షం కాజొచ్చింది. సంవేదన (Sensation) కాక భావన (Ideation) ప్రభవించింది.

ప్రకృతిలోని ఆకృతికి ప్రతికృతికాక వికృతిగా మారజొచ్చింది కళ.

సాంప్రదాయిక కళ వెనక్కు జరుగుతూ ఆధునిక కళ ముందుకు సాగడం ప్రారంభించింది.

ఇక్కడొక సార్థక్యాన్ని గుర్తించాలి.

ఈ సార్థక్యమే ఆధునిక కళా సార్థక్యం.

ఆధునిక చిత్రకళలో రెండు విధానాలు ప్రధానంగా వుంటాయి. ప్రకృతిలోని సహజ రూపాల్ని కొంత వికృతపరచి రచించటం.

చెట్టుని చిత్రించినపుడు చిత్రంలోని చెట్టు ప్రకృతిలోని చెట్టువలె కాక దానికంటే కొంత అసహజంగా వుంటుంది. ఈ భేదం రూపంలో రంగులోను కూడ కనిపిస్తుంది.

అటువంటి చిత్రంలోని చెట్టు మొదలుతో మొదలుపెట్టి కొమ్మలు ఆకుల వరకు కూడ కృత్రిమ రూపంలో వుంటాయి. ఆ వికృతపరచిన చెట్టు ప్రకృతిలోని సహజమైన చెట్టుకంటే ఎక్కువ సుందరంగా గోచరిస్తుంది.

కారణం ఏమంటే ప్రకృతిలోని చెట్టులోని రూపమాధురిలో ఏమి లోపించిందో దాన్ని చిత్రకారుడు తన చిత్రంలో పూరిస్తాడు.

దీన్ని ఆదర్శవాదం అంటారు.

ఇక రెండవ కృత్రిమ రూపం ఏమంటే అసలు చెట్టు రూపాన్నే చూపక కేవలం కొన్ని ప్రకృతిలో లేని ఆకృతులను నూతన రూపాల్లో నూతన రంగుల్లో చూపుతారు.

ఇందులో మనం ఎరిగిన వస్తువు రూపం ఏమీ వుండదు. అంటే మనకు పరిచితమైన రూపం ఏమీ వుండదు. ఒక

ర్థంలో ఇటువంటి చిత్రాలు రూపాల్లేని చిత్రాలన్నమాట. అందుకే ఈ విధానాన్ని రూపంలేని చిత్రకళగా నిర్వచించారు. నైరూప్య చిత్రకళ అని (Abstract Art) అన్నారు.

ప్రకృతిలోని ప్రతి ఆకృతీ కళా రూపం కాదు. వాటిలో కొన్ని కళా రూపాలై వుండవచ్చు. ప్రకృతిలోని ఆకృతులను తగిన రచనా చమత్కృతితో నిర్మిస్తేనే కాని అది కళారూపం కాదు.

ఒక విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఆధునిక చిత్రకళ అనబడేది అంతా నైరూప్య చిత్రకళకాదు. నైరూప్య చిత్రకళ అంతా ఆధునిక చిత్రకళేకాని ఆధునిక చిత్రకళంతా నైరూప్య చిత్రకళ కాదు.

ప్రకృతిలోని ఆకృతికి కళాకృతిని ఇవ్వటం రెండు విధాల మార్పులు కూడ రూపొందాలి. ఒకటి రూపానికి చెందింది, రెండవది రంగుకు చెందింది.

రూపాన్ని రూపాంతర పరచుట కొంత సులభమే కాని వర్ణాన్ని వర్ణాంతర పరచటం అంత సులభం కాదు.

రూపం స్థూలం, వర్ణం సూక్ష్మం. స్థూలం కష్టంలేకుండా మారుతుంది, సూక్ష్మం కొంత కష్టంతో కాని మారదు.

రూపం భౌతికం, వర్ణం అంతకంటె తక్కువ భౌతికం. తక్కువైనా, ఎక్కువైనా రెండూ భౌతికాలే. రూపం స్థానానికి చెందితే వర్ణం కాలానికి చెందుతుంది.

కాలం స్థలాన్ని మారుస్తుంది కాని స్థలం కాలాన్ని మార్చలేదు.

కనుకనే ప్రకృతి ఆకృతిలోని రూపాన్ని కళలో మార్చినంత నిపుణంగా రంగును మార్చటం కష్టం.

అయినా, ప్రతిభగల చిత్రకారుడు రంగును కూడ మార్చగలడు. ప్రకృతిలో కనిపించని భవ్యమైన రంగును సృష్టించగలడు.

చెట్టుకు తొర్రవుంటే అందం. ప్రకృతిలోని ఒక చెట్టును చిత్రిస్తున్నప్పుడు ఆ చెట్టుకు తొర్రలేకపోవచ్చు. అయినా తన చిత్రంలోని చెట్టుకు తొర్రను కల్పిస్తాడు చిత్రకారుడు సులభంగా.

ఆ చెట్టుకు ఆకుపచ్చని ఆకులు వుంటే తన చిత్రంలో ఊదారంగు ఆకుల్ని వేయాలని భావిస్తే ఊదారంగు ఆకుల్ని వేసి రక్తి కట్టించటం కష్టం.

ప్రకృతిలోని ఆకృతి అంతా శోభాయమయంగానే గోచరిస్తుంది. మామూలు మనిషికి కాని కళాభిజ్ఞునికి అవిధంగా గోచరించదు. ఆకృతి, ప్రకృతిలోదీ కళలోదీ ఒకటికాక కొంత భిన్నంగా వున్నప్పుడు కాని ప్రేక్షకుని మానసం రసకాసారంకాదు. ●

*With Best Compliments from*

Phone : 61634 (Resi)

**G.V. SATYANARAYANA**

**OTIS ELEVATORS & ESCALATORS**

**ARCHANAA ENTERPRISES**

26-12-4, Boddapati Vari Street, Gandhi Nagar,
Vijayawada - 520 003.




శ్రీ వెంకటేశ్వరస్వామి, ద్వారకాతిరుమల-పశ్చిమ గోదావరి జిల్లా, ఆ.ప్ర.

# మతం మానవసమైక్యం

జస్టిస్ ఆవుల సాంబశివరావు


మతం మానవుల్లో సమైక్యాన్ని పెంచుతుందా? తుంచుతుందా?

ఈ చర్చ చాలా శతాబ్దాలుగా జరుగుతూనే వుంది. 1947లో మన దేశం ముక్కలు, చెక్కలైనప్పుడు, మత పిచ్చితో ఆనాడు మరణహోమం జరిగినప్పుడూ ఈశంక మరీ ఉద్ధృతమైంది. 1992 డిసెంబరు ఆరున మసీదును కూల్చడం జాతిని యావత్తూ కుదిపివేసింది. తీవ్రభూకంపం వచ్చినట్లు, సమాజం కూకటి వేళ్ళ నుండీ కంపించింది. మారణకాండ మనుషుల్ని బుగ్గిపాలు చేసింది. మతకలహాలను ప్రభుత్వాలు తమబలగాలను ప్రయోగించి కూడా ఆపలేకపోయాయి. వేలమంది జనం ప్రాణాలు కోల్పోయారు. కొట్లకొలది ఆస్తులు బుగ్గిపాలయాయి.

కాస్తో కూస్తో చదువుకుని, పట్టణాలలో నివసిస్తూ ప్రపంచ జ్ఞానాన్ని సంపాదించుకున్న మనుషుల్లో ఈ మత క్రౌర్యం వుందన్నమాట! సంగతులు పెద్దగా తెలియని పామర జనంలో ఈ పిచ్చి ముదరలేదన్నమాట!

ఇందులో చిత్రం మరొకటుంది. మతపిచ్చి పట్టణాల్లోనే ఎక్కువగా పేట్రేగిపోయింది. గ్రామాల్లో అంతగా అఘాయిత్యాలు జరగలేదు. నగరాలు నాగరికులు నివాసం చేసే ప్రదేశాలు. పామర జనం ప్రధానంగా పల్లెల్లోనే జీవిస్తారు. నాగరికులు నివసించే నగరాలు మతపరమైన మత్తుతో ఒళ్ళు తెలియని ఆవేశంతో, మారణకాండకు ఆలవాలాలైనాయి. పామరజనం బ్రతికే పల్లెలు ఈ ప్రమాదంలోను పడలేదు. దాన్ని బట్టి నిస్సందేహంగా తేలుతున్న సంగతేమిటంటే - కాస్తోకూస్తో చదువుకునో, పట్టణాల్లో నివసిస్తూ ప్రపంచ జ్ఞానాన్ని సంపాదించుకున్న మనషుల్లో ఈ మతక్రౌర్యం వుందన్నమాట! సంగతులు పెద్దగా తెలియని పామరజనంలో ఈ పిచ్చి ముదరలేదన్నమాట! కనక చదువుకున్న వారికీ, నాగరికులకూ కలిగిన వికాసం మతమౌఢ్యం మాత్రమేనని నిర్ధారణ అవుతున్నది కదా!

వాస్తవాన్ని పరిశీలిస్తే, మామూలు జనానికి భక్తి వుంటుంది. అది పురాణ శ్రవణంతోనూ, పుక్కిటి పురాణాలతోనూ పుట్టుకువచ్చే మూఢభక్తి. చదువుకున్న వారి సంగతివేరు. మతాలలోని సారాన్ని,



అనుపానుల్నీ అవగతం చేసుకున్నామని, కరతలా మలకం చేసుకున్నామని వారి భావన. దైవచింతనతో ఆధ్యాత్మిక జీవితాలను గడుపుతున్నామని చెబుతూ తిరిగే సాధువులు మొన్నటి అయోధ్య తగువుల్లో ఎంతటి ఉద్వేగానికీ, తీవ్రతకులోనైనారో జ్ఞాపకం వుంది.

ఇది మానవసామరస్యమా? మానవవైషమ్యమా? సమరసభావమని ఎలా అనగలరు? ఎవరు అనగలరు? ఇది నిక్కచ్చిగా వైషమ్యం. మతం కల్పించిన వైషమ్యం.



సాధారణంగా మనకు వినవచ్చేమాట, మతం మనిషిని సాత్వికునిగా చేస్తుందని. మంచివాణ్ణిగా మలుస్తుందని. ధర్మపరుడు కావడానికి దారిచూపుతుందని. మతానికి ఆపాదించబడుతున్న ఈ ప్రభావాలు నిజమేనా? ఆ చర్చ ఈ వ్యాసానికి అవసరం లేదు అంతగా.

ఈ వ్యాసంలో చర్చిస్తున్నదల్లా మతం మనుష్యుల మధ్య సమైక్యాన్ని పెంచుతుందా? లేదా? అని. భిన్నమతాల మధ్యసుహృద్భావం పెంపొందడానికి అవకాశం వుందా లేదా అన్నదే ఇందులోని ప్రశ్న.

**మతం రేకెత్తించిన స్పర్థలకు చరిత్ర అద్దం పడుతున్నది. అసహనం మతావలంబకులకు కొట్టవచ్చినట్లు కనిపించే లక్షణం. అసహనం ప్రధాన గుణంగా తయారైనప్పుడు, మతాల మధ్య సుహృద్భావమెక్కడ? సంఘీభావమెక్కడ?**

మానవ చరిత్ర, మన అనుభవం పరిశీలిస్తే మతం మానవ సమైక్యతకు భంగకరమని తేలుతున్నది. అతి ప్రాచీనకాలం నుండి మతాలు పుట్టుకువచ్చాయి. భారతదేశం, గ్రీసు, ఈజిప్టు, చైనా అతిపురాతన నాగరికతలకు కేంద్రాలు. పరభావ అసహనాన్ని ఆచరిత్రలు చూచి చెబుతున్నాయి. సోక్రటీస్ మానవ వ్యక్తిత్వాన్ని వికసింపజేయడానికి భావప్రచారం చేస్తూ వుంటే, అధికారంలో వున్నవారు ఆయనకు విషమిచ్చి చంపారు. క్రైస్తవమతం పుట్టిన రోజుల్లో క్రైస్తవుల్ని రోమన్ చక్రవర్తులు సింహాలు, పులులు మొదలైన క్రూర జంతువులకు ఎరగా వేశారు. ఆ తరువాత క్రైస్తవ మతం పెరిగి, వ్యాపించినపుడు, మతాధినేత పోప్, చక్రవర్తి హోదానే అనుభవించాడు. చక్రవర్తులు చేసే దుండగాలను తానూ చేయడానికి వెరవలేదు. తన మతావలంబకులకు భావనా స్వేచ్ఛ లేకుండా చేశాడు. చివరకు మార్టిన్ లూథర్ పోప్ పెత్తనానికి ఎదురు తిరిగి ప్రొటెస్టాంటిజమ్ లేవనెత్తవలసి వచ్చింది.

క్రైస్తవంలో రోమన్ కాథలిక్కులకు, ప్రొటెస్టెంట్లకు కుదరదు. ఐర్లండులోని అరని రావణాసురకాష్టంగా సెగలు కక్కుతున్న యుద్ధపరిస్థితికి చాలావరకు ఆయిద్దరి మధ్యవున్న తగవులాటలే కారణం మళ్ళా క్రైస్తవంలో ఎన్ని భిన్నాభిప్రాయాలు! ఆంగ్లికన్ చర్చి, ప్రెసిబిటేరియన్ చర్చి, బాప్టిష్టు చర్చి మొదలైన వెన్నో విభిన్న వర్గాలున్నాయి. ఒకరిని ఒకరు పరిహాసం చేసుకుంటూనే వుంటారు. ఒకరి చర్చికి మరొకరు వెళ్ళరు.

మహమ్మదీయులలో సున్నీలు, షియాల మధ్య వున్న వైరం సుప్రసిద్ధమే. ఒకర్నొకరు హింసించుకున్న సందర్భాలు చరిత్రలో కోకొల్లలు. వీరు కాక అహ్మదీయులు, బోరాలు, ఖోజులు మొదలైన వర్గాలు ఎన్నో వున్నాయి. అందరూ ఎకమతస్తులైనా, వారి మధ్య సామరస్యం శూన్యం.

ఇక వైదిక మతం. ఆర్యులు భారతావనికి వలస వచ్చారనేది ఎక్కువ ప్రాబల్యంలో వున్న అభిప్రాయం. వారు వచ్చేప్పటికే ఈ దేశాలలో సింధు ప్రాంత నాగరికత, జీవన సరళి, దాక్షిణాత్య జీవిత విధానం పెద్ద స్థాయిలో వున్నట్లు చరిత్ర పరిశోధకులు చెబుతున్నారు. వైదిక మతస్థులైన ఆర్యులు తమ యుద్ధకౌశలాన్ని

ప్రయోగించి వాటిని అణచివేసినట్లుగా కూడ పరిశోధనలు చెబుతున్నాయి.

వైదిక మతం, చాతుర్వర్ణాలుగా మనుషుల్ని విభజించింది. ఒక వర్ణం వారికి కేవలం సేవాధర్మమే కాని మరో ధర్మం లేదు. విద్యా, విజ్ఞానం పై తరగతులకే పరిమితం చెయ్యబడ్డది. ధర్మశాస్త్రాలు ఆవర్ణ వివక్షను పదిలపరచడానికి రాయబడ్డాయి. ఒక్కొక్క వర్ణానికి ఒక్కొక్క నీతి, ఒక్కొక్క ధర్మం ఒకే నేరానికి ఉన్నత వర్గాల వారికి మందలింపులే చాలు. అదే అధమ వర్ణాల వారికే వాస్తు ఖండన, శిరచ్ఛేదన మొదలైన శిక్షలు నిర్ణయించబడ్డాయి స్మృతులలో ఇది మతధర్మం పేరుతో పుట్టిన వివక్ష.

వీటిని ఎదిరిస్తూ విప్లవోద్యమాలుగా వచ్చిన చార్వాక, భౌద్ధ, జైనమతాలను, వారి గ్రంథాలను, విహారాలను నాశనం చేయడం కూడా జరిగింది.

వైష్ణవ, శైవ చారుల మధ్యవైరాలు కొంత కాలం రక్తపుటేరులనే ప్రవహింపజేశాయి.

ఒక మతం వారు మరొక మతం వారు నివసిస్తున్న దేశాలపై దండయాత్రలు జరిపి, గెలిచిన పిమ్మట ఓడిన మరోమతస్తులను నానా యాతనలకు గురిచేశారు. తమ మతంలోకే మార్చుకోడానికి ప్రబల ప్రయత్నాలు చేశారు. భారతదేశచరిత్ర ఈ విషాద మతదౌర్జన్యాలకు ప్రబల నిదర్శనం.

బ్రిటిష్ వారు హిందూ, మహమ్మదీయ మత సమాజాల మధ్య వున్న తగవులను ఆసరాగా తీసుకుని వాటిని పెంచి పోషించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పుడు, వచ్చాక జరిగిన మతకలహాలు సన్నిహిత కాలంలో జరిగినవే.

ఇది చరిత్ర చూపుతున్న కఠోర సత్యం. మతం రేకెత్తించిన స్పర్థలకు చరిత్ర అద్దంపడుతున్నది. అసహనం మతావలంబకులకు కొట్టవచ్చినట్లు కనిపించే లక్షణం. అసహనం ప్రధాన గుణంగా తయారైనప్పుడు, మతాల మధ్య సృహృద్భావమెక్కడ? సంఘీభావమెక్కడ?

నిజమే. పెద్దలు ప్రవచిస్తున్నారు. అన్ని మతాలను సమాన గౌరవంతో ఆదరించాలని వారి బోధ. బోధనలు మాటలుగానే మిగులుతున్నాయి. మతవాదుల చేతలు మాత్రం అసహనాన్ని కార్యరూపంలో పెడుతున్నాయి.

అంతకూ కీలకం మతవాదంలో నిబిడీకృతంగా వున్న పరమత, పరభావ అసహనం.

అందుచేత మతం మానవ సమైక్యాన్ని పెంచదు సరికదా వైషమ్యానికి దారి తీస్తుంది.

కనక మత వ్యవస్థలోనే మౌలికమైన మార్పు రావలసినదే.

*With Best Compliments from*

Office Phone No. : 72027
Residence No. : 72434

**DATLA RAMA MURTHY RAJU**


**AUTOMOBILE FINANCE**

Mutyalampadu, Vijayawada

# అంజలి

## మానసిక వైకల్యం శాపం కాదు

వాళ్ళు కూడా తల్లి గర్భం నుండి ఈ ప్రపంచంలోకి అడుగు పెట్టిన వాళ్ళే. అందరిలాగే వీళ్ళకీ అన్ని అవయవాలూ ఉంటాయి. కాని వాటిలో కొన్ని పెరుగుదల శక్తిని కోల్పోయి జీవరహితంగా పడి ఉంటాయి. వీరికి ఆకలి తెలియదు, ఆవేదన తెలియదు, అవసరం తెలియదు అడగటం తెలియదు. తెలిసినవారు వీరి అవసరాలు గుర్తించి వాటిని అందిస్తేసరి. లేకుంటే నిస్సహాయంగా అలా ఉండిపోతారు. వీళ్ళ శరీరంలో జీవం ఉంటుంది. కాని జీవనోత్సాహం ఉండదు. వీళ్ళ కళ్ళు అందరిలాగే ఉత్సాహంతో కాంతులీనుతూ ఉండటానికి బదులు అంతు లేని చీకటితో నిండి ఉంటాయి. ఏ భావం వ్యక్తం కాని స్థితప్రజ్ఞుని వదనంలా, రాగద్వేషాలను జయించిన మహా ఋషిలా వారి వదనంలో తెలియని నిర్వేదం తొణికిసలాడుతుంటుంది. వీరి చూపులు మన గుండెల్ని చీల్చి నిద్రాణమై ఉన్న మానవతను మేలుకొల్పి తెలియని వ్యథకు గురి చేస్తాయి.



వీళ్ళు మనలాగే మనుష్యులే. మనలాగే ప్రపంచ పౌరులే. ఈ ఆధునిక విజ్ఞానంలో నాగరికతలో వీళ్ళకి కూడా భాగం ఉంది.

ఈ జీవ ప్రపంచంలో మనిషి పుట్టుక ఒక అద్భుతమైన విషయం. సహజ జననాల కంటే అసహజమైన జననాలే వైద్య ప్రపంచానికి ఒక ప్రశ్నార్థకంగా తయారై పరిశోధనలకు పురికొల్పాయి.

నేడు ప్రపంచ వ్యాప్తంగా ఈ అసహజ జననాలు abnormal births పెరిగిపోయాయి. దీనికి శాస్త్రజ్ఞులు చెప్పే కారణాలు కొన్నయితే ఇంకా తెలియని అనేక కారణాల వలన వీటి సంఖ్య నానాటికి పెరిగిపోతుంది. ఆధునిక పరికరాల సహాయంతో పిండ రూపంలోనే ఇటువంటివి డాక్టర్లు పసిగట్టి కొంతవరకు నిరోధించ గలిగినా బిడ్డ పుట్టిన తర్వాత కూడా ఒక్కోసారి ఇటువంటి స్థితికి లోను కావటం జరుగుతోంది. ఆధునిక వైద్యరంగం, శాస్త్రవేత్తలు వీళ్ళని మామూలు మనుష్యులుగా తీర్చిదిద్దటానికై అహర్నిశలూ కృషి చేస్తున్నారు. ఈ కృషిలో భాగంగానే వీరికి ఎన్నో ప్రభుత్వాలు ప్రత్యేక అవకాశాలు కల్పించాయి. యూనివర్శిటీలు వీరి శిక్షణకై నిధుల్ని కేటాయించాయి. వీరికై విద్యాలయాలని, శిక్షణాలయాలని నెలకొల్పాయి.

ఈనాడు వీళ్ళు ప్రపంచానికి బరువు కాదు. మానసిక వైకల్యం వీళ్ళకి శాపం కాదు. అది వీళ్ళ ఖర్మ కాదు. వాళ్ళ ప్రత్యేకతను గుర్తించి గౌరవించవలసిన బాధ్యత, వాళ్ళని సాటి మనుష్యులుగా చూచే మానవతా దృష్టి ఈనాటి ప్రపంచానికి ఉండి తీరాలి. వాళ్ళ జీవన పోరాటాన్ని, వాళ్ళలో క్రమ పరిణామాన్ని చూచి స్పందించలేకపోతే మనం సభ్య మానవులమే కాదన్నమాట. వాళ్ళ పట్ల మనం చూపాల్సింది జాలి కాదు. సాటి



వ్యక్తిగా మన బాధ్యత గుర్తెరిగి ప్రవర్తించడమే మనం వాళ్ళకి చేసే మేలు.

మానసిక వైకల్యం జన్యు సంబంధమైన లోపం. దానికి వాళ్ళు బాధ్యులు కారు. అన్ని బాగుండి స్వభావ వైకల్యంతో సాటి వారికి హాని తలపెట్టే వాళ్ళ కంటే మానసిక వికలాంగులు ఎంతో మేలు.

వారి లోపాల్ని ఎత్తి చూపకుండా జీవ ప్రపంచంలో అది ఒక సహజ విషయంగా మనం అవగాహన చేసుకోవాలి. వారిలోనూ అదే అభిప్రాయం పాదు కొనేటట్లు చెయ్యాలి. అనురాగంతో ఆర్ద్రతతో వారిని ముందుకి నడిపించాలి.


నార్వేలోని ఆస్లో విశ్వవిద్యాలయం అతి ప్రాచీనమైంది. అన్ని రకాల వికలాంగులైన పిల్లలను మామూలు పిల్లలుగా తీర్చిదిద్దే వేసవి శిక్షణా తరగతుల్ని ఇక్కడ ప్రతి ఏటా నిర్వహిస్తారు. ఇక్కడ అన్ని శాస్త్రాలలో బోధనతో పాటు పరిశోధనలు కూడ జరుగుతుంటాయి.

నార్వే ప్రభుత్వం ఎంతో శాస్త్రీయ దృక్పథంతో ఆస్లో విశ్వవిద్యాలయానికి మానసిక వికలాంగుల మీద పరిశోధనలు చేయటానికి పెద్ద మొత్తంలో నిధులు సమకూర్చటం వల్ల అది యూరప్ లోనే అగ్రశ్రేణి మానసిక వికలాంగుల సంస్థగా పేరు పొందినది.

గుంటూరు జిల్లా తెనాలి పట్టణం నుంచి బి. జయరాం కోటేశ్వరరావు గారు స్కాలర్‌షిప్‌తో ఈ విశ్వవిద్యాలయంలో సీటు సంపాదించి 1986లో నార్వే ప్రయాణమై వెళ్ళారు. మనదేశం మొత్తం మీద ఇరవై లక్షల మంది మానసిక వికలాంగులు ఉంటే మరొక డెభై లక్షల మంది మానసిక శారీరక రుగ్మతలని రెండింటిని కలిగి ఉన్నారనీ, అయినా గాని వీరికి మన దేశంలో అవకాశాలు చాలా తక్కువ కావటం, ముఖ్యంగా మన కోస్తా జిల్లాల్లో వీరి విషయంలో ఒక అవగాహన గాని, ప్రోత్సాహంగాని లేకపోవటం వలన తను వీరికై ఒక స్కూలు స్థాపించాలనే ఉద్దేశ్యంతో శిక్షణ కొరకు నార్వే వెళ్ళానని జయరాంగారు చెప్పారు.

అమెరికా మాజీ అధ్యక్షుడు జాన్ కెనడీ సోదరి 'యునిస్ కెనడీ ష్రైవర్' వికలాంగులకై చేస్తున్న కృషి తనకిచ్చిన స్ఫూర్తితో జయరాంగారు నార్వేలో శిక్షణ ముగించుకొని తిరిగి రాగానే ఆమె పేరుని కుదించి "యుకేష్" అనే పేరుతో తెనాలిలో మానసిక వికలాంగులకు ఒక స్కూలును స్థాపించారు.

ఒక సదాశయంతో ఈ స్కూలు స్థాపించినప్పటికీ పరిస్థితి అంత ప్రోత్సాహకరంగా లేదని జయరాం అంటారు.




దీనికి కారణం తల్లిదండ్రులకే ఇటువంటి పిల్లల పట్ల శ్రద్ధ లేక పోవటం, శాస్త్రీయ మైన అవగాహన లేకపోవటం, ప్రజాహిత సంస్థల, ప్రజల సహకారం లేక పోవటం, ప్రభుత్వ ఉదాసీనత ఆయన ఉత్సాహాన్ని కృంగదీసాయి.

మానసిక వికలాంగులకు సాంఘిక శిక్షణతో పాటు, వృత్తిపరమైన శిక్షణ, తమ పనులు తామే చేసుకోగలగటం, వ్యాయామం బాధ్యతలను చేపట్టడం సాధారణ విద్య పట్ల శ్రద్ధ కలిగించటం ద్వారా సంఘజీవనంతో పాటు వాళ్ళని సాటి పౌరులుగా తీర్చిదిద్దటమే ధ్యేయంగా ఈ స్కూలు స్థాపించడం జరిగింది.

ఇటువంటి పిల్లలు నాలుగు రకాలైన మానసిక రుగ్మతలని కలిగి ఉంటారని జయరాం చెప్పారు. (1) మైల్డ్ రిటార్డేషన్ (2) మోడరేట్ రిటార్డేషన్ (3) సివియర్ రిటార్డేషన్ (4) ప్రొఫౌండ్ రిటార్డేషన్ వీళ్ళ యొక్క I.Q స్థాయి మీద ఆధారపడి ఉంటుంది అంటారీయన.

మానసిక వికలాంగత ఏర్పడడానికి జన్యు సంబంధమైన లోపాలు, మేనరికాలు, గర్భిణి స్త్రీలు పొగ, మద్యం తాగటం, ఆహార సంబంధమైన లోపాలు, ప్రసవించే సమయాలలో అజాగ్రత్త ముఖ్య కారణాలు. ఇంకా తెలియని అనేక కారణాల వలన కూడ ఈ రుగ్మత ఏర్పడటానికి అవకాశముందని ఆయన అంటారు.




ఈ "యుకేష్" స్కూలులో టీచర్లు ఈ పిల్లలను తమ సొంత పిల్లల కంటే ఎక్కువగా చూచుకోవటం, వీరికి దూరమైన ఆదరాభిమానాలను అందించడం చూస్తుంటే ఎంతో ఆనందం కలుగుతుంది. అయితే ఈ పిల్లల తల్లిదండ్రులలో కొంత మంది ప్రవర్తన గురించి వారు చెప్పిన వివరాలు హృదయవిదారకంగా ఉన్నాయి. వీళ్ళపట్ల తల్లిదండ్రులకు సహజమైన మమకారం లేక పోగా వీళ్ళు తమకొక బరువుగా, వీరి పుట్టుక తమకొక తీరని మనస్తాపంగా, తమ కర్మ ఫలితంగా భావించటం వలన తల్లిదండ్రులే పిల్లలకు సరి అయిన న్యాయం చేయలేకపోతున్నారని, వారిని స్కూలుకి పంపి తగినంత విద్యాబుద్ధులు గరపడానికి గాని, వారిపై డబ్బు వెచ్చించటానికి గాని, వారికి మనస్కరించడం లేదని ఇటువంటి పిల్లల్లో ఎప్పటికి మార్పురాదనే భావం బలపడిపోవటమే దీనికి కారణమని వీరంటున్నారు.


ఈ విషయాలన్ని అక్కడ టీచర్లు చెపుతున్నప్పుడు ఆశ్చర్యంగా బాధగా అనిపించింది. తల్లిదండ్రుల సహకారం తమకు ఏమాత్రం లేదని వాళ్లు వాపోయ్యారు.

స్కూలు నడపటం చాలా కష్టమవుతుందని, ఈ స్కూలుకి ఇంతవరకు ప్రభుత్వ సహకారం గాని, ప్రజల సహకారం గాని అందక పోవటం వలన ఇంకా కష్టంగా ఉందని, దీనికై తమ సొంత ఆదాయాన్ని వెచ్చించవలసి వస్తుందని జయ రాంగారు చెప్పారు.

మానసిక వికలాంగులైన పిల్లలతో క్రొవ్వొత్తులు, రకరకాలైన బొమ్మలు, సిరా తయారు చేయిస్తున్నారు. వాళ్ళకి వ్యాయామం ద్వారా వారి అవయవాలలో కదలిక కలిగించడం, వారి మానసిక ఉల్లాసానికై విహార యాత్రలకు తీసుకొని వెళ్ళడం, సాధారణమైన చదువు చెప్పడం, వారి పనులు వారు చేసుకోవటానికై తగినంత శిక్షణ నివ్వడంలో 'యుకేష్' చేస్తున్న కృషి అభినందనీయం.

అడ్రస్:

మానసిక వికలాంగుల పాఠశాల
గంగానమ్మ పేట
(Near) మున్సిపల్ బిల్డింగ్
తెనాలి



# మీ ప్రవర్తన వెనుకగల రహస్యాలను తెలుసుకోండి

"ఎప్పటికైనా మన జీవితాల్ని మన చేతుల్లోకి తీసుకోవలసిన అవసరం ఉంది."
- ఆర్థర్ మిల్లర్.

మనిషి స్వభావంలో అనేక వైరుధ్యాలు వ్యక్తం అవుతుంటాయి. మనిషిని, అతని స్వభావాన్ని అంచనా వేయడం అంత తేలికైన పనికాదు. మానవ స్వభావంలోని వైరుధ్యాలకు మనో విశ్లేషకులు అనేక కారణాలు చెపుతారు. అయితే ఆధునిక మనోవైజ్ఞానిక శాస్త్రజ్ఞుడు 'ఎరిక్ బెర్న్' మానవ ప్రవర్తనను Transactional Analysis ద్వారా విశ్లేషించి మనల్ని ఆశ్చర్యంలో ముంచెత్తుతాడు.
'ఎరిక్ బెర్న్' వివరించిన వ్యావహారిక విశ్లేషణ (Transactional Analysis) ను 'ఆహ్వానం' పాఠకులకు నెలనెలా పరిచయం చేస్తున్నాం.

మనిషి ప్రవర్తనలో అంతు చిక్కని భిన్నత్వానికి గల కారణం ఏమిటి? తన ప్రవర్తనను తనకు నచ్చిన విధంగా, తనకు అవసరమైన విధంగా, తను కావాలనుకొనే విధంగా మనిషి మార్చుకోగలడా?

మనిషి ప్రవర్తనను గూర్చి తెలుసుకోవాలనే ఆసక్తి రోజురోజుకీ పెరుగుతోంది. ఉద్యోగులతో ఎలా ప్రవర్తిస్తే మంచి ఫలితాలొస్తాయో తెలుసుకోవాలని అధికారులూ - సంస్థలూ, విద్యార్థులతో ఎలా ప్రవర్తిస్తే బాగా నేర్చుకుంటారో పరిశీలించాలని ఉపాధ్యాయులూ-పాఠశాలలూ, పిల్లల్ని చక్కగా ఎలా పెంచాలో నేర్చుకొని చక్కనికుటుంబాన్ని ఏర్పరచుకోవాలని భార్యాభర్తలూ తహతహ లాడుతున్నారు.

టి.వి., ఫ్రిజ్, వాషింగ్ మెషిన్, సోఫాసెట్ వగైరా సమకూర్చుకోవాలనే కోరిక మాత్రమే కాక మారుతున్న ప్రపంచం గురించి, విజ్ఞాన-మానసిక శాస్త్రాలు ఆవిష్కరిస్తున్న కొత్త విషయాల గురించి తెలుసుకోవాలనే తపన కూడా అంతకంతకూ అధికమవుతోంది. సామాజిక, మానసిక చైతన్యం ద్వారా సమగ్రమైన వ్యక్తిత్వాన్ని పెంపొందించుకుంటూ, అంతర్గత ప్రశాంతత సాధిస్తూ, సమర్థులైన వ్యక్తులుగా తమను తాము మలచుకోవటానికి చాలా మంది ప్రయత్నిస్తున్నారు.

జీవితాన్ని మెరుగుపరచుకోవటానికి, మనలోని బలహీనతలను అధిగమించి శక్తిమంతమైన వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవటానికి ఒక పదునైన సాధనం వ్యావహారిక విశ్లేషణ. దీన్నే ఇంగ్లీషులో Transactional Analysis అంటారు. ఈ శతాబ్దపు సంచలన మానసిక శాస్త్రవేత్త, మానసిక వైద్యుడు ఎరిక్ బెర్న్ ఈ వ్యావహారిక విశ్లేషణకు రూప కల్పన చేసి తన గ్రంథాల ద్వారా ప్రచారం చేశాడు.
వ్యావహారిక విశ్లేషణను T.A.గా పేర్కొన వచ్చు.

T.A. మానసిక శాస్త్రంలో ఒక ఆధునిక విశ్లేషణా పద్ధతి. మానవ ప్రవర్తనను అర్థం చేసుకోవటానికీ, వివరించడానికీ T.A. కంటే మెరుగైన పద్ధతి మరొకటి లేదు. సామాన్య ప్రజల రోజువారీ సమస్యలను పరిష్కరించడంలో, బలహీనతలను అదుపు చేసుకోవడానికీ, మానసిక రుగ్మతలను నయం చేయడానికీ ఫ్రాయిడ్ సైకో ఎనాలిసిస్ విఫలమైన పరిస్థితులలో అప్పటి మానసిక శాస్త్రవేత్తల పాండిత్య ప్రకర్ష, భావ దారిద్ర్యం, ఉపయోగ శూన్యతలను అందరూ నిరసిస్తున్న సమయంలో T.A. ఆశాకిరణంగా నిలిచింది. మానసిక శాస్త్రాలలో నెలకొన్న స్తబ్దతను, నిస్పృహను ఛేదించింది. మన ప్రవర్తన వెనుక గల రహస్యాలను తెలుసుకొని మనల్ని మనం మార్చుకోవడానికి వీలు కలిగించే శక్తిమంతమైన విశ్లేషణా పద్ధతుల్ని T.A. మనకందించింది.

ఫ్రాయిడ్ సైకో ఎనాలిసిస్ కొన్ని ఊహాత్మకమయిన భావాల మీద, స్థూల పరిశీలనల మీద ఆధారపడింది. దానిలో వాడే 'ఇడ్' 'సూపర్ ఇగో' లాంటి పదాలకు అందరూ అంగీకరించే స్పష్టమైన నిర్వచనాలు లేవు.


మనిషి మెదడు మీద జరుగుతున్న అద్భుతమైన పరిశోధనలు T.A.కి శాస్త్రీయ పునాది ఉందని రుజువు చేస్తున్నాయి.

T.A. పరిభాష;

T,A.లో ప్రధానంగా పేరెంట్, అడల్ట్, చైల్డ్ అనే పదాలను వాడతాం. ఈ పేరెంట్ - అడల్ట్ - చైల్డ్‌లనూ, ఇంకా T.A లో తరచుగా వాడే O.K., O.K కాదు. స్ట్రోక్స్, గేమ్స్ అనే పదాలనూ మనం మామూలుగా రోజువాడే అర్థంలో కాక ఒక ప్రత్యేకమైన, నిర్దిష్టమైన అర్థంలో వాడతాం. ప్రతివ్యక్తిలో ప్రధానంగా మూడు భిన్న మానసికస్థితులుంటాయని తన పరిశీలనలలో గమనించిన ఎరిక్ బెర్న్ ఈ మూడు మానసిక స్థితులకు అందరికీ సులభంగా అర్థమయ్యే రీతిలో పేరెంట్ (Parent), అడల్ట్ (Adult), చైల్డ్ (Child) అని పేర్లు పెట్టాడు.

మూడుభిన్నమయిన మానసిక స్తితులు;

ప్రతివ్యక్తిలో పేరెంట్, అడల్ట్, చైల్డ్




అనే మూడు విభిన్న మానసిక స్థితులుంటాయనే అవగాహన T.A.కి, మూలాధారం.

పేరంట్ అంటే తల్లి లేదా తండ్రి, అడల్ట్ అంటే ఎదిగిన వ్యక్తి, ఛైల్డ్ అంటే శిశువు అని సాధారణంగా మనం రోజూ వాడే అర్థంలో కాక, మానవుని మెదడులో పసితనంలోనే నిక్షిప్తమయిన మూడు వేర్వేరు మానసిక స్థితుల్ని వివరించటానికి ఈ పదాలను వాడటం జరిగింది.

చిన్నతనంలోనే (మొదటి ఐదు సంవత్సరాల కాలంలో) మెదడులో నిక్షిప్తమైన తల్లిదండ్రుల, ఇంకా ఇంటిలోని ఇతర పెద్దవాళ్ల ప్రభావాల సముదాయమే పేరంట్ మానసిక స్థితి. ఈ స్థితిలో వ్యక్తి చిన్న తనంలో తన తల్లిదండ్రులు ఎలా ప్రవర్తించారో, ఎలా మాట్లాడారో, ఏ విధమైన హావభావాలు ప్రదర్శించారో అదే విధంగా తనూ ప్రవర్తిస్తాడు. తల్లిదండ్రులు మాత్రమే గాక తాతలు, మామలు లేదా అత్తలు మొదలైన వారి ప్రభావం చిన్నతనంలో ఎక్కువగా ఉంటే, వారి ప్రవర్తనను కూడ పెరిగిన తరువాత పేరెంట్ మానసిక స్థితిలో అనుకరించటం జరుగుతుంది. ఈ స్థితిలో సాధారణంగా ఇతరులపై అధికారం చెలాయించటం, అజమాయిషీ చేయటం, విమర్శించటం హేతుబద్ధంగా కాకుండా పక్షపాతంతో గుడ్డి నమ్మకాలతో ఆలోచించటం జరుగుతుంది. అంతేగాక పిల్లల్ని లాలించటం, బుజ్జగించటం, వారిపట్ల శ్రద్ధ చూపటం, వాళ్లక్షేమం పట్ల జాగ్రత్త వహించటం ఇవన్నీ పేరంట్ మానసిక స్థితి వలన కలిగేవే.


బాహ్య పరిస్థితులను వాస్తవ దృష్టితో పరిశీలించి సాధ్యాసాధ్యాలను, సంభావ్యతలను గత అనుభవాల ఆధారంగా అంచనా వేయ గల్గిన హేతుపూర్వకమైన ఆలోచనా విధానమే అడల్ట్ మానసికస్థితి. ఈ స్థితిలో నిష్పాక్షికంగా, మూఢవిశ్వాసాలకు తావివ్వకుండా వాస్తవిక సమాచారాన్ని సేకరించి ఒక క్రమ పద్ధతిలో, శాస్త్రీయంగా విశ్లేషించుకోవటం జరుగుతుంది.

ఒక వ్యక్తి బాల్యంలో తను ఎలా ప్రవర్తించాడో ఆ విధంగా మళ్లా ప్రవర్తించేటట్లు చేసేది ఛైల్డ్ మానసిక స్థితి. ఈ స్థితిలో చిన్నప్పటి అనుభూతులు, ప్రతిస్పందనలు, తొలి అనుభవాలు, తనపట్ల, ఇతరులపట్ల ఆ పసి ప్రాయంలో ఏర్పరుచుకొన్న అభిప్రాయాలు ఇవన్నీ రికార్డు చేయబడి ఉంటాయి. ఈ స్థితి ప్రభావం వలన పెద్దవారు కూడ అప్పుడప్పుడు చిన్న పిల్లల్లా ప్రవర్తిస్తుంటారు. సాధారణంగా రెండు నుండి ఐదు సంవత్సరాల వయస్సులో కలిగే అనుభవాలు, అనుభూతులు, అభిప్రాయాలు ఛైల్డ్ మానసిక స్థితిలో నిక్షిప్తమై వుండి వ్యక్తి జీవితకాలమంతా తమ ప్రభావాన్ని చూపిస్తూనే ఉంటాయి.

ఒక వ్యక్తి వాస్తవ పరిస్థితులను పట్టించుకోకుండా చిన్నప్పుడు తన తల్లిదండ్రులు ఇతర పెద్దవాళ్ళు ఎలా ప్రవర్తించేవారో వారిలాగే తనూ ఇప్పుడు ప్రవర్తిస్తుంటే ఆ వ్యక్తి పేరెంట్ మానసిక స్థితిలో ఉన్నాడని అంటాం.

వర్తమానంలోని వాస్తవ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని నిష్పాక్షికంగా సమాచారాన్ని గ్రహిస్తూ సాధ్యాసాధ్యాలను హేతుబద్ధంగా అంచనా వేసే వ్యక్తిని అడల్ట్ మానసిక స్థితిలో ఉన్నాడని అంటాం.

చిన్నతనంలో తాను ఎలా ప్రవర్తించాడో ఇప్పుడూ అటువంటి అనుభూతికి లోనై అదే విధంగా ప్రవర్తిస్తున్న వ్యక్తిని ఛైల్డ్ మానసిక స్థితిలో ఉన్నాడని అంటాం





పటం. 1. మనిషి వ్యక్తిత్వంలోని మూడు మానసిక స్థితులు.

అయితే ఏ వ్యక్తి కూడ ఎల్లవేళలా ఒకే విధమైన మానసిక స్థితిలో ఉండలేడు. సందర్భాల ప్రేరణను బట్టి మనందరం ఒక్కొక్కప్పుడు ఒక్కో మానసికస్థితి ప్రభావంలో ఉంటాం.


(ఈ మానసిక స్థితుల వివరణ వచ్చే నెల తెలుసుకొందాం,).


●

'విజేతలు - పరాజితులు' నుండి



# సినిమా





## తెలుగు సినిమాలలో

## కొత్త ఒరవడి అంకురం

ఎవరో ఒకరు ఎపుడో అపుడు నడవరా ముందుకు..........

అంటూ ముందడుగు వేసి తెలుగు వాడి గౌరవం కాపాడిన ఉత్తమ దర్శకుడు ఉమామహేశ్వరరావు.


తెలుగు సినిమా కమర్షియల్ వరవడిలో కొట్టుకుపోతున్న తరుణంలో మనల్ని ఒకసారి ఆపి ఆలోచింపజేసే చిత్రం అంకురం. పౌరహక్కులపై, మానవతా విలువలపై ప్రేక్షకులకు కొంత అవగాహన కలిగించి వాటి గురించి ఆలోచించమంటుంది ఈ చిత్రం. ఇందులో బాలయ్య (హీరోయిన్ తండ్రి) పాత్ర మానవతకు, ఆధునికతకు ప్రతీక. ఇటువంటి కథను సినిమా తీయడానికి చాలా సాహసం కావాలి.

ఈ సాహసానికి పూనుకొని విజయం సాధించిన ఆ కథారచయిత, దర్శకుడు శ్రీ సి. ఉమామహేశ్వరరావుగారిని 'ఆహ్వానం' కలవటం జరిగింది.

అంకురం కథ ఎన్నుకోడానికి ప్రేరణ ఏమిటి?

జ స్టేట్‌లో ఉన్న సాంఘిక రాజకీయ మార్పుల పట్ల మొదటి నుంచి అవగాహన ఉంది. అంతేకాదు మొదటి నుంచి సోషల్ యాక్టివిస్ట్ (social






activist) ని కూడ. ప్రజాస్వామిక విలువల గురించి, మానవతా విలువలను గురించి నాకు స్పష్టమైన అవగాహన ఉంది. ఇవి రెండూ ప్రత్యక్షంగా డిస్టార్టు (distort) అవడానికి స్పందించి ఈ సినిమాకు కథను రూపొందించడం జరిగింది.

ఈ సినిమా ద్వారా మీరు ఏం చెప్పాలనుకున్నారు?

జ: పౌర హక్కుల గురించి చెప్పాలనే, పౌరహక్కులు, స్టేట్ మిషనరీ (state mecienary) వాటిని ఏ విధంగా డిస్టార్టు (distort) చేయడానికి అవకాశం ఉన్నదో, దీనివలన సామాన్యులు ముఖ్యంగా బడుగువర్గాల ప్రజలు ఏరకమైన ఇబ్బందులకు గురియౌతున్నారో చూపడానికి, తెలియజేయడానికీ ప్రయత్నించాను. అంతే కాకుండా మనిషిని మనిషి పట్టించుకోవాలన్న ప్రాథమిక విషయం కూడ గుర్తుంచుకోవాలి. ఆ విధమైన అవగాహన కలగజేయడమే నా లక్ష్యం.

అసలు మన రాజ్యాంగం చాలా గొప్పది. కులమత వర్ణవిచక్షణలేకుండా అందరికీ న్యాయం చేయాలనే సమానరాజ్యాంగం మనది.

ఈ విధంగా ఉన్న ప్రజల హక్కును ప్రభుత్వ సంస్థలు ఓవర్ రైట్ చేసే ప్రమాదం ఉంది. వీటిని గురించి చెప్పి ప్రజలను జాగృతం



చేయడమే ఈ సినిమాలో జరిగింది.

మీరు చిత్రంలోని మూడు ముఖ్యపాత్రలకు మూడు భాషలకు చెందిన నటులను బుక్ చేశారు. అలా కావాలని చేశారా?

జ: అదేంలేదు. రేవతి మంచి నటి. ఏ ఆడంబరాలు లేకుండా సాదాసీదా గృహిణిగా ఫీలింగ్ అత్యంత సహజంగా చూపగలదని అనిపించింది. ఇక మూడేళ్ళ క్రిందటోసారి గోవింద నిహలానీ ఈ కథ విన్నాడు. నిహలానీ నాకు మంచి ఫ్రెండ్. కథ విని ఆ పాత్రకు ఓంపురిని సజెస్ట్ (suggest) చేశాడు. శరత్ బాబుని కూడా ఆ పాత్రకు నప్పుతాడనే బుక్ చేయడం జరిగింది. అంతకు మించి ప్రత్యేకమైన కారణాలు ఏమీ లేవు.

మీరు కమర్షియల్ చిత్రాలు తీస్తారా లేక ఆర్టు పిక్చర్సేనా?

జ: అసలు కళాత్మక చిత్రాలు, వ్యాపార చిత్రాలు అని వేరు చేయడాన్ని నేను ఒప్పుకోను. కళాత్మకమైనది వ్యాపారానికి పనికిరాదని, వ్యాపారాత్మకమైన చిత్రాలలో కళాత్మక విలువలుండవని కాని చెప్పలేం. ఉదాహరణకు చార్లీ చాప్లిన్ చిత్రాలు చూడండి. కళాపరంగా ఎంత గొప్పవో వ్యాపారాత్మకంగా కూడా అంత గొప్ప విజయాన్ని సాధించాయి. ప్రపంచ ప్రసిద్ధిచెందిన పికాసో చిత్రాలు కళాత్మకం వ్యాపారాత్మకం కూడా.

అవి సామాన్యులకు అర్థం కావుగదా?

జ: అర్థం కానివీ ఉన్నాయి. పిల్లలక్కూడా అర్థం అయ్యేవీ ఉన్నాయి. పికాసోలో చాలా ఫేజెస్ ఉన్నాయి. పికాసో దగ్గరకు ఒకామె వెళ్ళి మీరు కమర్షియల్ ఆర్టిస్టా అనడిగిందట. అప్పుడు పికాసో అవును అన్నాడట. వాళ్ళు ఏది అమ్ముడుపోతుందో అది గీస్తున్నారు. నేను ఏది గీస్తే అది అమ్ముడు పోతుంది. మరి నేనూ కమర్షియల్ ఆర్టిస్టునేగా అన్నాడట.

ఈమధ్య సినిమాల్లో అన్నీ మాస్ కథలే వస్తున్నాయి కారణం?

జ: అవును ఇప్పుడు జీవన విధానంలో చెప్పుకోదగ్గ వైవిధ్యం లేదు. ఇప్పుడున్నది సోషియో ఎకనామికల్ కండిషన్‌లో వచ్చిన మార్పులు మాత్రమే. రెండు ప్రపంచ యుద్ధాల మధ్యకాలంలో గొప్ప కథలు వచ్చాయి. అప్పుడొచ్చిన కుదుపు అటువంటిది. ఏ కాలంలో అయినా మానవతా విలువల వైపు ప్రజల్ని నడిపించే కథకుల అవసరం, కళాకారుల అవసరం, ప్రవక్తల అవసరం ఎప్పుడూ ఉంటూనే ఉంటుంది.

మీ అభిమాన రచయితలెవరు?

జ: గేబ్రియల్ గార్షియా మార్క్వెస్.

తెలుగు వాళ్ళలో చెప్పండి?

జ: కాళీపట్నం రామారావు, రావిశాస్త్రి గారి రచనలు నాకు చాలా ఇష్టం.

సినీ దర్శకులు?

జ: కె.వి రెడ్డి, ఆదుర్తి, విక్టోరియా డిసికా, చార్లీచాప్లిన్, ఫ్రాన్సిస్ పోర్డు కొప్పుల్లా, గోవింద నిహలానీ.

సత్యజిత్‌రే గురించి మీ అభిప్రాయం?

జ: భారతీయ సినిమాను నియోరియలిజమ్ కాన్సెప్ట్ (Neo-realism Concept)తో, ప్రపంచ సినిమా సరసన నిలబెట్టిన గొప్పవ్యక్తి. ఆయన చనిపోతూ వెండితెర మీద చూపించిన చివరి మెరుపు 'ఆగంతక్'



## శ్రీదేవికి ఫైన్-

లక్షలాది ప్రజలను ఫైన్ ట్యూనింగ్ చేసి ఆనందడోలికల్లో ముంచేయగల సూపర్‌స్టార్ శ్రీదేవికి ఫైన్ వేసిన ఘనత బొంబాయి R.T.O. ఆఫీసువాళ్ళకి దక్కింది. ప్రయాణీకుల వ్యాన్‌ కొని దాన్ని తన ప్రయివేట్ మేకప్ వ్యాన్ కిందకి మార్చేసింది శ్రీదేవి. ఔట్ డోర్ షూటింగ్‌కెక్కడికెళ్ళినా ఈ వాన్ కూడా ఉండాల్సిందే. ఈ వ్యాన్‌కి సరైన రిజిస్ట్రేషన్ పత్రాలు లేకపోవటం వలన ట్రాన్స్‌పోర్టు అధికారులు పట్టుకొని శ్రీదేవికి రెండువేల రూపాయిల ఫైన్ వేశారు.

సినిమాగాని, ఇతర కళలుగాని ప్రజల ఆలోచనా విధానంలో మార్పు తీసుకొస్తాయా?

జ: ప్రజల్లో మార్పు తీసుకురావడానికి సినిమాగాని ఇతర కళలు గాని ఉపయోగపడతాయని నేననుకోవడంలేదు. వాళ్ళలో ఉన్న భావాలను మరింత బలీయం చేస్తాయి. కళలు అనే వాటికి తక్కువ పరిధి ఉంది. కళారూపాలు ఏ భావాన్ని పట్టించవు. ఉన్న భావాలను ప్రోది చేసుకోడానికి పనికొస్తాయి. మార్పుతెస్తే మనుషులు, ఉద్యమాలు, సైంటిస్టులు, సామూహిక చర్యలు తీసుకురావాలి.

ఇంతకూ ఇకమీదట ఎటువంటి చిత్రాలు ఒప్పుకుంటారు?

జ: జనాకర్షణ కలిగి ఉన్న చిత్రాలనే ఒప్పుకుంటాను. జీవితంపట్ల ప్రేమ ఉండాలి. నిరాశా నిస్పృహలు రేకెత్తించే కథలు నేనిష్టపడను.

స్త్రీ సమస్యల మీద మీ అభిప్రాయం?

నేను బేసికల్‌గా స్త్రీవాదిని. అంకురంలో కూడ మానవతా విలువలు పౌరహక్కులు చెబుతూ, ఒక స్త్రీ కళ్ళ ముందు ఆ విలువలన్నీ ఆవిష్కరించబడతాయి. స్త్రీ సమస్యనే ప్రధాన సూత్రంగా తీసుకున్నాను.

ప్రస్తుతం మీరు చేస్తున్న సినిమా?

జ: అది కూడా స్త్రీపై జరిగే హింసపైనే. ఉషాకిరణ్ మూవీస్ వారిది. స్త్రీ పురుషుడితో పాటు సమాజ నిర్మాణాత్మక కార్యక్రమంలో భాగస్వామిని కావాలనేదే నేను కోరుకునేది.

అంకురం చిత్రం మీకు సంతృప్తిగానే తయారయిందా?

జ: లేదు. కొంత కాంప్రమైజ్ అయ్యాను. పతాక సన్నివేశం ఇంకాస్త వివరణాత్మకంగా ఉంటే బాగుండుననిపించింది అన్నారాయన కొంచెం నిరుత్సాహంగా.

ఆ పలికిన తీరు ఆయన వినయాన్ని, నిజాయితీని తెలియజేసింది. అవున్నిజమే నిజమైన ఆర్టిస్ట్‌కి సంతృప్తి ఉండదు.

# ఆనంద భైరవి

వి.ఎ.కె. రంగారావు

తీయని జ్ఞాపకాలు గుర్తుపెట్టుకోవాలనీ, చేదువిమరచిపోవాలనీ కోరు కోవడం సహజమే. కాని ఒకోమారు చేదు వదలదు. పదే పదే పొడుస్తూ ఏడిపిస్తూ వుంటుంది. తీపి గుప్పిట్లో సాంబ్రాణి పొగ లాగా ఉన్నట్లే ఉండి మాయమవుతుంది. ఎంత గాఢంగా కోరుకొన్నా అనుకొన్నంత గట్టిగా స్ఫుటంగా జ్ఞాపకాలురావు, ఉండవు. ఏం చేస్తాం!

మనుషుల మధ్య అనుబంధాలకు, అనురాగాలకు, ఆత్మీయతలకు అద్భుతంగా అద్దం పట్టిన ఆనాటి తెలుగు సినిమాలు ప్రేక్షకుల హృదయాలపై చెరగని ముద్రలు వేసాయి. పాత సినిమాలు పాత సినిమా పాటలు నేటికీ ప్రేక్షకులకు ఆహ్లాదాన్ని, ఆనందాన్ని ఇస్తూనే ఉన్నాయి. అందుకే పాత సినిమాల సినిమాపాటల గొప్పతనాన్ని ఈ తరం వారికి ఈ శీర్షిక ద్వారా అందిస్తున్నాం.

ఇదంతా జీవితంలో జరిగే సంఘటనల విషయంలో. కాని చదివిన పుస్తకాలూ, విన్న పాటలూ, చూసిన సినిమాలూ అలా కాదు. అవి ప్రత్యేక సదుపాయాల ద్వారా మళ్ళీ మళ్ళీ అనుభవానికి తెచ్చుకోవచ్చు. వయసు మళ్ళినా పదహారేళ్ళ పడుచులా పులకరించవచ్చు. జీవితంతో విసిగి వేసారి మనసు మోడువారినా ఆ కొద్దికాలం పాటు తిరిగి పూల కారును నెమరువేసుకుంటూ ముగ్ధత్వం పొందవచ్చు. తొలి ఆమని చవిచూడవచ్చు.

మనిషిని పెంచేదీ తుంచేదీ జీవితం. నిజమే. ఏడుపులూ, వేడికోడాలూ, నవ్వులూ, నిషాలూ, విషాదాలూ, కోరికలూ షడ్రుచులు కాగలవు. తీరని ఆకలి సృష్టించగలవు. కాని .........

ఆలోచించండి. పుస్తకాలూ, ఆటలూ, సినిమాలూ లేకపోతే జీవితమెంత చిన్నబోతుందో! ప్రపంచం పరిధి ఎంత కుంచించుకుపోతుందో! ఆలోచనల ఊట ఎంతగా కృశిస్తుందో! మానవత్వమే ఎంతటి యిరుకుదారిని పడుతుందో!


ధనికొండ హనుమంతరావు 'ప్రియురాలు' కథ చదివి వయసు రాకముందే వయసుగురించీ వలపు తలపు గురించీ తెలుసుకొన్నాను. ఆ కథకు ముడి పదార్థం ప్రేయసీ, ప్రియుల కోరికా, వర్షం కురిసిన రాత్రీ. వయసు వచ్చినా బుద్ధి వికసించని సమయంలో శ్రీ మల్లాది రామకృష్ణ శాస్త్రి గారి కథలు 'ఏలేలో' 'రాగమాలిక!' చదివి 'ఈ ప్రేమ! ఏలకలిగెను నాలో?' అని ప్రశ్నించుకొనేటంత ఎదిగాను.

ఇంకా చిన్నతనంలో ఒక సాని ----- ఆమె పేరు సీతారాం. బొబ్బిలి దొరలను ఓ కంట కనిపెట్టే నాథుడు శ్రీ వేణుగోపాలస్వామిని దాసిగా ఆరాధించింది. ఆ ఊరి ప్రభువును దర్బారు నర్తకిగా అలరించింది — ఆటవిటల ద్వారా ఆ తెలియనితనంలోనే ఆ వేణుగోపాలుడంటే నాట్యమంటే నాట్యగీతాలంటే అనురక్తికీ, రాగానికీ బీజం నాటింది. ఆ దోహదక్రియే యీ తాటని గురువై వటవృక్షమై బలశాలిని చేసింది. ఆమె యిప్పుడు లేదు. ఒక్కమారైనా బహిరంగంగా పాదాభివందనం చేసి 'అమ్మానీకెంతో ఋణపడి వున్నాను' అని చెప్పుకొని కన్నీళ్లతో అంజలి ఘటించి కొంత బరువైనా దించుకొనక ముందే ఆ మరులముచ్చు ఎదటబడి 'ఇచ్చిన మంచిదే, ఇయకున్న మంచిదే' ఆడటానికి ఆ లోకానికి తరలివెళ్లింది. ఆమె పాట యిప్పుడు వినలేకపోయినా ఆ పాట ఎప్పుడూ వినగలను.

ఏనాడో చూసిన "భక్తపోతన" (1942) లో సామ్రాజ్యం చేసిన నాట్యం, ఆమెకు బెజవాడ రాజరత్నం పాడిన మొదటి సినిమా జావళి 'ఇది మంచి సమయము రారా!', "యోగివేమన" (1947)లో నాగయ్య పాటకు ఎం.వి. రాజమ్మ ఆడిన 'వదల జాలరా!', "స్వర్గసీమ" (1945)లో వేదాంతం రాఘవయ్య కూచిపూడి భారతం నేర్పరితనంతో భానుమతి నాట్యగత్తెగా రాణించి పాడి అభినయించిన 'మంచి దినము నేడే!', యివన్నీ నాకు చదువులు. ఎందులోనూ ఉత్తీర్ణత పొందని నాకు ఆ నాట్యాలు 'ఇదిగో పరిపూర్ణతకిదే దారి. పద పద. ముందుకు పో' మ్మని అదలించే చణుకులు.

ఆ కథలు దివ్య పారిజాతాల సాహిత్య సుమవనాల దరికి దారిచూపే నెయ్యపు దీపాలు. ఆ సినిమాలు, ఆ పాటలు నన్ను నిత్యయవ్వనుడిని చేసే వసంత కుసుమాకరాలు. అవి ఎడారిలోనే యిన్ని పూలు పూయిస్తే మరి సస్యశ్యామల క్షేత్రాల మాటో!

కథలు ఆ మాటకువస్తే కావ్యాలు, ప్రబంధాలూ, పురాణాలు తిరిగి చదువుకో




వడానికి పుస్తకాలు ఎప్పటి నుంచో వున్నవి. పాటలు మరిగి తిరిగి తిరిగి వినడానికి మొదట్లో రికార్డులు యిప్పట్లో కేసెట్లూ వచ్చాయి. ఆ సినిమాలు కోరినపుడు తిరిగి చూపగలిగే వీడియోలు సరికొత్త సాంకేతిక సాధనాలు. నేటి సామాన్యునికీ అందుబాటులో వుండి కమ్మతెమ్మెరలందించి సేదదీర్చే మలయ మారుతాలు.

ఆ కథలు దివ్యపారిజాతాల సాహిత్య సుమవనాల దరికి దారిచూపే నెయ్యపు దీపాలు. ఆ సినిమాలు, ఆ పాటలు మన్ను నిత్యయవ్వనుడిని చేసే వసంతకుసుమాకరాలు. అవి ఎడారిలోనే ఇన్ని పూలు పూయిస్తే మరి సస్యశ్యామల క్షేత్రాల మాటో!

హంసధ్వనులు, సరాగమాలలు.

గత శతాబ్దంలో అంకురించి ఈ శతాబ్దంలో అంతటా వ్యాపించి టెలివిషన్‌గా రూపాంతరంచెంది మహత్తర శక్తితో అద్వితీయంగా మారుమూలలకూ ప్రాకిన కళారూపం సినిమా. ఈ సినిమా కళకు సమాజం సాహిత్యం అభినయ నాట్యక ళలూ చేవనివ్వడమెంత నిజమో పునః ప్రభావితమై తలఒగ్గడమూ అంతే నిజం.

ఆ సినిమాలలో కొన్నిటిని ------- పాతవీ, ఎన్నో విధాలుగా మెచ్చదగ్గవీ ------ శ్రీ మల్లాది రామకృష్ణ శాస్త్రి గారి కథా మకుటాన్ని భక్తితో స్వీకరించిన యీ 'ఆనంద భైరవి!' లో నెలనెలా చర్చించి పాతకాపుల జ్ఞాపకాలు పునరుజ్జీవింపజేసి కొత్తవారికి కొత్త తరం వారికీ తరితీపుల తీరు తెన్ను లెరింగించి మాన సోల్లాసం కలగజేయాలనే కోరికతో యీ నాందీవాక్యాలు .............

ఎన్నో తెలిసిన వాళ్ళున్నారుగాని అన్నీ తెలిసిన వారులేరు. కాబట్టి యీ శీర్షికపై సజ్జనుల ఆశీస్సులూ, రసికుల అభిప్రాయాలు, పండితుల విమర్శలూ చదువుకొన్న వారి సూచనలూ శిరోధార్యాలు, వనమాలలు, ముళ్ళ కిరీటాలు, అవశ్యం పఠనీయాలూ ........

## భొజ్జలు తగ్గించి కోట్లు ఆర్జిస్తున్న ఆర్నాల్డ్ ష్వార్జ్‌నెగ్గర్


ఆసియా సూపర్‌స్టార్ జాకీచాన్ తనపై ఉన్న క్రేజ్‌ని షాపులు పెట్టి డబ్బు చేసుకొంటుంటే హాలీవుడ్‌లో ప్రిడేటర్, టెర్మినేటర్‌ఫేమ్ కండల సూపర్‌స్టార్ ఆర్నాల్డ్ ష్వార్జ్‌నెగ్గర్ వరల్డ్‌జిమ్ అనే అత్యాధునిక వ్యాయామశాలను పెట్టి కోట్లు గడిస్తున్నాడు. ఈ జిమ్ కొచ్చే వాళ్ళల్లో అడ్డంగా పెరిగిన భొజ్జలు తగ్గించుకోవాలని వచ్చేకోటీశ్వరులే ఎక్కువ. వయసు మళ్ళిన మాజీస్టార్‌లు కూడా ఉన్నారు.

120 కిలోల బరువున్న మార్లన్ బ్రాండో 50 కిలోల బరువు తగ్గించుకొని ట్రిమ్‌గా తయారవ్వాలనే లక్ష్యంతో వారానికి 5 రోజులు ష్వార్జ్‌నెగ్గర్ శిక్షణలో కఠినమైన వ్యాయామం చేస్తున్నాడు. బ్రాండోకి హఠాత్తుగా తన శరీరం మీద శ్రద్ధ ఏర్పడటానికి కారణం ఏమిటా అని ఆశ్చర్యపడకండి ! ఒకటి - తన డాక్టర్ తాను బరువు తగ్గకపోతే గుండెపోటు రావచ్చని హెచ్చరించడం. రెండవది - లాస్ట్ ఎంపరర్ ఫేమ్ దర్శక నిర్మాత తను ఇప్పుడు తీస్తున్న 'లిటిల్ బుద్ధ' భారీ చిత్రం పూర్తవగానే తీయాలనుకుంటున్న భారీ చారిత్రక చిత్రం 'ఫాల్ ఆఫ్‌ది పీకాక్ డైనాస్టీ' - ఇరాన్‌షా మీద తీస్తున్న ఈచిత్రంలో షా హీరో పాత్ర బ్రాండోకివ్వటానికి కనీసం 50 కిలోల బరువు తగ్గాలని షరతు పెట్టడం.
తన ఆరోగ్యాన్ని కాపాడుకోవటమేగాక ఇరాన్‌షా పాత్రను పొందాలనే ఆశతోనే లోభియైన బ్రాండో అంత పెద్ద మొత్తం ఫీజు చెల్లించి ష్వార్జ్‌నెగ్గర్ జిమ్‌లో చేరాడన్నమాట.

"ఆహ్వానం" మాసపత్రిక ప్రారంభ
శుభ సందర్భముగా
మా అభినందనలు

మహిళాలోకానికి మంగళప్రదం!
స్వర్ణ వ్యాపార రంగానికి కీర్తికిరీటం!!
విజయవాడ నగరానికి మరో
విశిష్ట అలంకారం !!!

మా ఖాతాదారులకు
శ్రేయోభిలాషులకు
శుభాకాంక్షలు



నాణ్యమైన 22 క్యారెట్ల
బంగారు, వెండి ఆభరణాలు
రెడీమేడ్ గాను మరియు మీరుకోరిన
మోడల్స్ ఆర్డర్లపై సకాలంలో
యివ్వబడును.

శ్రీదేవి జ్యూయలర్స్ ఏసి

SRIDEVI JEWELLERS A.C

ప్రొప్రయిటర్:
Ch. జగన్మోహనరావు

షాపునెం:3, A.M.C. కాంప్లెక్స్, జైహిందు టాకీస్ వద్ద
గవర్నర్‌పేట, విజయవాడ-2
ఫోన్స్: షాపు: 61835, రెసిడెన్స్: 61820
ఫోన్: 77349, విజయవాడ-1.

JUPITER ADS • Bomma

*With Best Compliments from*

**MEGA MAX**

**A House of Video Games**

Peddibotlavari Street
Vijayawada

*With Best Compliments from*

**Ch. Krishna Rao**

**KANAKA DURGA WINES**

Maruthi Nagar
Vijayawada

# సమీక్ష

### మధుసేవ

రచన : - కాళ్ళకూరి నారాయణరావు
వెల - 10 రూ.
**జయంతీ పబ్లికేషన్స్**
విజయవాడ - 500 002

'పేరులోనే వుంది' అన్నట్టు - 'మధుసేవ' (త్రాగుబోతులూ జిందాబాద్) అన్న రచన పేరే చెబుతుంది కథా వస్తువు గురించి.

ఆనాడు ఇంగ్లీషు వాళ్ళ ఆక్రమణ భారతదేశంలో ఆర్థిక, సాంఘిక పరిస్థితులనీ రాజకీయాలని సైతం ఎంతగా ప్రభావితం చేసిందో అందులో ముఖ్యంగా 'మద్యపానం' గూర్చి - ఎంతో గొప్పగా, వ్యంగ్యంగా తనదైన గ్రాంధిక, ఇంగ్లీషు భాషల మదింపులతో పద్యగద్యాల శైలిలో నాటకీకరణ చేయడం ఈ రచనలో ప్రత్యేకత.

త్రాగుడికి బానిసైన వ్యక్తి తన వ్యసనం వలన తాను బలి అవుతూ తన కుటుంబాన్ని ఆకలి మంటలకి గురిచేసి, నైతిక విలువల్ని కోల్పోయి, చివరకు పరివర్తనం చెందడమే కథా విషయం.

పాత్ర కనుగుణమైన పేర్లు, బాగా త్రాగిన వాడు ఎలా మాట్లాడతాడో స్పృహ లేకుండా రంగడి పాత్రచే, శర్మ పాత్రచే త్రాగుబోతులందరికీ లోకం అంతా త్రాగుబోతులుగా కనిపిస్తుందని చెప్పించడం. ఎంతటి త్రాగుబోతు అయినా ఏదో ఒక దశలో తన తప్పు తెలుసుకోవకపోడు అని రఘునాధరావు పాత్ర ద్వారా తెలపడం రచనలో గొప్పదనం.

సారా వ్యతిరేక ఉద్యమాన్ని దృష్టిలో వుంచుకొని 1926 తర్వాత మళ్ళీ తిరిగి ఈ పుస్తకం ప్రచురించారు.

-గౌతమ్.

* సమీక్షార్థం రెండుకాపీలు పంపవలేను.

## చందా దారులకు విజ్ఞప్తి

చందాదారులకు "ఆహ్వానం" కాపీలు వెంటనే పంపడానికి వీలైన అన్ని చర్యలనూ తీసుకొంటున్నాము. ఏ కారణం చేతనైనా మార్కెట్ లోకి వచ్చిన వారంలోగా "ఆహ్వానం" మీకు చేరకపోతే దయచేసి మీ సరియైన అడ్రస్‌తో మాకు తెలియచేయండి.

విదేశీ చందాదారులకు మాత్రం ఇది వర్తించదు.

సర్క్యులేషన్ మేనేజర్,
ఆహ్వానం,
గాంధీనగర్, విజయవాడ.

## మంచి నవలలు కావాలి

స్పష్టమైన శైలిలో, సమకాలీన తెలుగు జీవితానికి అద్దం పట్టే నవలలు "ఆహ్వానం అనుబంధ నవల"గా ప్రచురణ నిమిత్తం పంపవలసిందిగా రచయితలకు విజ్ఞప్తి చేస్తున్నాం. నవల దాదాపు 100 పేజీలుండాలి. తగిన పారితోషకం ఉంటుంది.

తెలుగు పాఠకులలో మంచి ఆసక్తి రేకెత్తించగల అనువాద నవలలను కూడ పంపవచ్చు.

ఎడిటర్,
ఆహ్వానం,
గాంధీనగర్, విజయవాడ.

## ప్రతి స్పందన

'ఆహ్వానంలోని' వివిధ శీర్షికలపై మీ అభిప్రాయాలను తెలుసుకొని, అత్యధిక పాఠకుల అవసరాల కనుగుణంగా 'ఆహ్వానాన్ని' తీర్చి దిద్దాలని మా ప్రయత్నం.

అందులో భాగంగానే యీ "ప్రతిస్పందన" ద్వారా మీకు నచ్చిన శీర్షికలను, వ్యాసాలను, నచ్చిన అంశాలను, అలాగే మీకు నచ్చని వ్యాసాలను అంశాలను, పత్రిక ద్వారా మీరు కావాలనుకుంటున్న శీర్షికలను నిర్మొహమాటంగా మాకు తెలియచేయవలసిందిగా కోరుతున్నాం.

ఉత్తమమైన అభిప్రాయాలకు, ఆచరణసాధ్యమైన సలహాలకు పారితోషకం కూడా ఉంది.

దయచేసి మీ ప్రతిస్పందన మాకు తెలియచేయండి.

ఆహ్వానం మనది.
మనందరందీన్ని తెలుగువారు గర్వించే విధంగా తీర్చిదిద్దుకుందాం.

మీ ప్రతిస్పందనతో యీ కూపన్ కూడా జతచేయండి.

పేరు :..............................................
వయసు :..................................
అడ్రసు :...........................................
..........................................................
..........................................................
......................... Pin

# SRI DHANALAKSHMI SLABS COMPANY

SLABS MERCHANTS

CUDDAPH, SHABAD & MARBLE GRANITE DEALERS


Stockists : RAASI & ANDHRA CEMENT

Proprietor : **ARZA KUTUMBA RAO**

Behind Railway Hospital, Poornanandampet (P.O.),

VIJAYAWADA - 520 016.

PHONE : Offi : 75231, Resi : 77065


## Sri Dhanalakshmi Stone Company


SLABS MERCHANTS

TANDURU, PANYAM, YERRAGUNTLA, BATHAMCHERLA, MACHERLA, WADI, SHABAD GRINDING STONE KOTAH STONE & MARBLE STONE DEALERS

Proprietor **A. KUTUMBARAO**

Railway Hospital Back Gandhinagaram P.O. VIJAYAWADA -3.


* BACHI


Thanks and sincere greetings to our esteemed Customers
on the Eve of Celebrating 3rd Anniversary
SURYA
FINANCE & INVESTMENTS
Surya
RECORDING COMPANY
VIJAYAWADA. Ph:67108
HYDERABAD. Ph:666479
MADRAS. Ph:883555